

'పేదలందరూ పక్కా ఇళ్లలో ఉండాలన్నదే నా అభిమతం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 349

ఆదివారం   10-3-2024



SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


అద్దంకి
సిద్ధం!
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
YSR CONGRESS PARTY
వేదిక:
మేదరమెట్ల హైవే, అద్దంకి
తేదీ:
10.03.2024 ఆదివారం
సమయం:
మధ్యాహ్నం 3 గంటలకు
నాకు ఒక కల ఉంది...
పిల్లల కల నా కల
రైతుల కల నా కల
అక్కచెల్లెమ్మల కల నా కల
అవ్వాతాతల కల నా కల
కార్మికుల కల నా కల
యువత కల నా కల
ప్రజల కలల సాకారానికి మీరే సాక్ష్యం...
భీమిలి
దెందులూరు
రాప్తాడు
చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, M.S.,
చంద్రగిరి నియోజకవర్గం



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 349

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



13 తర్వాత ఎన్నికల షెడ్యూల్!

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 13వ తేదీ తర్వాత ఏ క్షణమైనా విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం.

వివరాలు 6లో ▸



ఈసీ గోయల్ రాజీనామా

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేశారు.

వివరాలు 6లో ▸

కాళ్లబేరం ఓకే

ఎట్టకేలకు బీజేపీతో కుదిరిన చంద్రబాబు పొత్తు

- అన్ని విధాలా సహకరిస్తామని అమిత్‌షాకు బాబు వేడుకోలు
- రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని పైకి మాత్రం కవరింగ్
- లోపల మాత్రం కేసుల నుంచి బయట పడాలనే వ్యూహం
- మరోమారు అమిత్ షా, నడ్డాలతో బాబు ద్వయం భేటీ
- బీజేపీ, జనసేనకు కలిపి 8 లోక్‌సభ, 30 అసెంబ్లీ స్థానాల ప్రతిపాదన
- సంయుక్త ప్రకటన విడుదల చేసిన బీజేపీ, జనసేన, టీడీపీ.. ఒకటి, రెండు రోజుల్లో సీట్ల పంపకాలపై చర్చ
- టీడీపీ, జనసేన ఎన్డీఏలో చేరాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్న జేపీ నడ్డా
- సీట్ల సర్దుబాటుపై మాత్రం నోరు మెదపని ఆ పార్టీ అగ్ర నేతలు
- 6 ఎంపీ, 6 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినట్లు ఎల్లో మీడియాకు బాబు లీకులు



- ➤ అధికారికంగా బీజేపీ, జనసేనతో పొత్తు.. తెరవెనుక కాంగ్రెస్‌తో లాలూచీ
- ➤ జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేకే అపవిత్ర బంధాలు.. తన స్వార్థం కోసం ఎంతకైనా దిగజారతారని మళ్లీ నిరూపణ
- ➤ బీజేపీ రాష్ట్రానికి ద్రోహం చేసిందంటూ 2019లో అడ్డగోలుగా విమర్శలు
- ➤ మోదీ, అమిత్‌షాను ఇష్టానుసారం తిట్టిపోసి ఎన్డీఏ నుంచి నిష్క్రమణ
- ➤ తిరుపతికి వచ్చిన అమిత్‌షాపై రాళ్లు వేయించిన చరిత్ర.. ఎన్డీఏ ప్రభుత్వంపై ఏకంగా అవిశ్వాస తీర్మానం
- ➤ ఎన్నికల్లో ఓడిపోగానే మళ్లీ వెంటనే బీజేపీ ప్రాపకం కోసం పాట్లు
- ➤ గతం మరచి నిస్సిగ్గుగా మళ్లీ బీజేపీ చెంతకు చేరిన వైనం
- ➤ చంద్రబాబు తీరుతో నివ్వెరపోతున్న రాష్ట్ర ప్రజలు

7లో



బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని 'సిద్ధం' సభా ప్రాంగణం

జైత్రయాత్రకు సిద్ధం

నేడు బాపట్ల జిల్లా మేదరమెట్ల వేదికగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల సన్నాహక సభ

- ఆఖరి సిద్ధం సభకు ముస్తాబైన పి.గుడిపాడు
- వందలాది ఎకరాల సువిశాల మైదానంలో భారీ ఏర్పాట్లు
- గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో 44 నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో తరలిరానున్న పార్టీ శ్రేణులు
- ఇప్పటికే భీమిలి, దెందులూరు, రాప్తాడు సభలు ఒకదానికి మించి మరొకటి సూపర్ హిట్
- తెలుగు రాష్ట్రాల చరిత్రలో అతిపెద్ద ప్రజాసభగా నిలిచిన రాప్తాడు సభ
- ఈ 3 సభలు గ్రాండ్ సక్సెస్ కావడంతో ఉరిమే ఉత్సాహంతో మేదరమెట్ల దిశగా కదం తొక్కుతున్న శ్రేణులు

2లో

ప్రచార భేరి

విస్తృతంగా ఎన్నికల ప్రచారానికి సీఎం వైఎస్ జగన్ ప్రణాళిక

- మేనిఫెస్టో రూపకల్పన ప్రక్రియ దాదాపు కొలిక్కి.. మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళిక
- రోజుకు 2 లేదా 3 సభలు, రోడ్ షోలు

- వివరాలు 2లో

ఫ్యాక్ట్‌చెక్

బాబు ధ్యానంలో పడి 'అధ్వాన' రాతలు

- పెరుగుతున్న ఉద్యానాన్ని గుర్తించలేని గురివింద
- పంటల మార్పిడి ద్వారా అధికమైన దిగుబడులు
- ఎగుమతులకోసం ఏపీ నుంచి ప్రత్యేకంగా కిసాన్ రైళ్లు
- 2018–19లో దిగుబడి 305.20 లక్షల టన్నులు
- 2023–24లో 368.83 లక్షల టన్నులకు పెరుగుదల
- ఎప్పటి పంటకు అప్పుడే రైతులకు బిల్లులు చెల్లింపు

3లో

ఈశాన్యంలో అభివృద్ధి వేగవంతం: ప్రధాని మోదీ



అస్సాంలోని కజిరంగా నేషనల్ పార్క్‌లో ఏనుగుపై సఫారీ చేస్తున్న ప్రధాని మోదీ

6లో



డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ మార్పు

- ఈనెల 30 నుంచి ఏప్రిల్ 30 వరకూ టీచర్ నియామక పరీక్షలు
- హైకోర్టు ఉత్తర్వుల మేరకు షెడ్యూలు మార్పు
- పాఠశాల విద్య కమిషనర్ వెల్లడి

12లో

ఆదిత్య బిర్లా గార్మెంట్ యూనిట్స్ ప్రారంభానికి రెడీ

- పులివెందులలో రూ.170 కోట్లతో ఏర్పాటు
- సోమవారం లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం జగన్

11లో

ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

ఎంబ్రాయిడరీ మెషీన్‌తో స్వయం ఉపాధి



మా ఆయన సెక్యూరిటీ ఏజెన్సీలో పని చేస్తున్నారు. మేము గతంలో విశాఖ నగరంలోని పూర్ణా మార్కెట్ ప్రాంతంలో ఉండేవారం. పదేళ్ల క్రితం బతుకు తెరువు కోసం 92వ వార్డులోని పద్మనాభనగర్ వచ్చేశాం. ఆయనకొచ్చే అరకొర జీతంతో బతుకు దుర్భరంగా ఉండేది. తప్పనిసరి పరిస్థితుల్లో నేను ఇంట్లోనే టైలరింగ్ చేసేదాన్ని. పెద్దగా ఆదాయం ఉండేదికాదు. జగనన్న ప్రభుత్వం వచ్చాక నవరత్నాల పథకాల ద్వారా మా బతుకుల్లో చాలా మార్పు వచ్చింది. వైఎస్సార్ చేయూత ద్వారా ఏడాదికి రూ.18,750 వంతున వచ్చింది. ఆ మొత్తంతోపాటు జగనన్న తోడు ద్వారా రూ.10 వేలు వచ్చాయి. దానికి మరికొంత కలిపి ఎంబ్రాయిడరీ మెషీన్ కొనుక్కున్నాం. దీంతో నా వ్యాపారం అభివృద్ధి చెందింది. నా అవసరాలతో పాటు స్థానికంగా ఉన్న టైలర్లకు కావలసిన మెటీరియల్ తీసుకు వచ్చి అందిస్తున్నా. అంతేకాకుండా మాకు టిడ్కో ఇల్లు మంజూరైంది. నాకు ఇద్దరు కొడుకులు. భువన తేజ 9వ తరగతి, చిన్నబాబు ధావన్ 5వ తరగతి చదువుతున్నాడు. అమ్మ ఒడి పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు వంతున వస్తోంది. ప్రభుత్వ పథకాలు మా కుటుంబ ఆదాయానికి ఎంతో దోహదపడ్డాయి. ఇప్పుడు ఇల్లు బాగానే గడుస్తోంది. చాలా సంతోషంగా ఉన్నాము. ఈ ప్రభుత్వం చేసిన మేలు ఎప్పటికీ మరువలేము.

– సిలుకోటి మాధురి, పద్మనాభనగర్, విశాఖపట్నం

(చింతాడ వెంకటరమణ, విలేకరి, గోపాలపట్నం)

ఒక ఇంటివారమయ్యాం



వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్‌ను. బతుకు తెరువుకోసం విజయనగరం జిల్లా తెర్లాం మండలం ఎం.బి.వలస నుంచి రాజాం వచ్చి అక్కడి వస్త్రపురికాలనీలో కాపురం ఉండేవాళ్లం. అద్దె ఇంట్లో ఉంటూ ప్రతి నెల రూ.2 వేలు చెల్లించేవాళ్లం. రాజాంలో కనీసం రూ.8 లక్షలు ఇంటి స్థలానికే వెచ్చించాలి. గత ప్రభుత్వ హయాంలో మాలాంటి వారికి ఎలాంటి సహకారం అందలేదు. జగన్ మోహన్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టి, సచివాలయ వ్యవస్థ వచ్చిన వెంటనే మాకు సకాలంలో రేషన్ కార్డు వచ్చింది. పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా కంచరాం జగనన్న కాలనీ వద్ద స్థలం ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఆర్థిక సహాయం అందింది. ఆ మొత్తంతో ఇల్లు కట్టుకున్నాం. ఇటీవలే గృహ ప్రవేశం చేసి, ఓ ఇంటివారమయ్యాం. మాకు ఇద్దరు పిల్లలున్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు వంతున వస్తోంది. ఇప్పుడు వారి చదువుల బెంగలేదు. మేము ఈ రోజు ఈ స్థితిలో ఉండటానికి కారణమైన జగనన్న మేలు మరచిపోలేం.

– చింతా సత్యన్నారాయణ, రాజాం

(దుర్గారావు, విలేకరి, రాజాం)

పైసా ఖర్చు లేకుండా ఇద్దరికి శస్త్రచికిత్స



మాది నిరుపేద కుటుంబం. నా భర్త మూడెడ్ల రామకృష్ణ పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నాలుగు చక్రాల తోపుడు బండి మీద ఫ్యాన్సీ వస్తువులు అమ్మేవారు. నేను ఇంటి వద్ద పాలు, పెరుగు, కూల్‌డ్రింక్స్ అమ్మి అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నాం. మా అబ్బాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కుమార్తెకు వివాహం కావడంతో ఆమె తన భర్తతో వేరేగా ఉంటోంది. నా భర్తకు బొడ్డు పెరిగింది. పొట్టమీద కుడి, ఎడమ వైపు ఎత్తుగా రావడంతో కంగారు పడ్డాం. ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపులో ప్రభుత్వ వైద్యులకు చూపిస్తే శస్త్రచికిత్స చేయాలన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని మాకు శస్త్ర చికిత్స అంటే భయపడ్డాం. ఆరోగ్యశ్రీలో ఉచితంగా ఆపరేషన్ చేస్తామంటే విజయవాడలోని రామవరప్పాడులో గల ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లాం. అక్కడ గత ఫిబ్రవరిలో శస్త్ర చికిత్స చేశారు. బొడ్డు చుట్టూ మెస్ వేశారు. ఆ మెస్ రెండు సంవత్సరాలపాటు కడుపులోనే ఉంటుందన్నారు. ఆరోగ్యం బాగా కుదుట పడింది. ఇప్పుడిప్పుడే లేచి అటూ ఇటూ తిరగగలుగుతున్నారు. నాకు గర్భసంచిలో కణితి ఉండింది. తొమ్మిది నెలల క్రితం విజయవాడలోని అదే ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్స చేయించుకున్నా. నా భర్తను, నన్ను ఆరోగ్యశ్రీ బతికించింది. నా భర్త రామకృష్ణకు వృద్ధాప్య పింఛన్ వస్తోంది. పేదలందరికీ ఇళ్ల పథకంలో మాకు ఇంటి స్థలం ఇచ్చారు. ఇల్లు నిర్మించాల్సి ఉంది. మళ్లీ సీఎంగా జగనే రావాలని దేవుడిని కోరుకుంటున్నాం.

– మూడెడ్ల కుమారి, పాలకొల్లు

(కె శాంతారావు, విలేకరి. పాలకొల్లు అర్బన్)

జైత్రయాత్రకు 'సిద్ధం'

నేడు బాపట్ల జిల్లా మేదరమెట్ల వేదికగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల సన్నాహక సభ



బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద జరగనున్న వైఎస్సార్‌సీపీ సిద్ధం మహాసభ ప్రాంగణంలో వైనాట్ 175 అంటూ ఏర్పాటు చేసిన ర్యాంప్

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, గుంటూరు: రాష్ట్రంలో 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడానికి బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడు వద్ద ఆదివారం జరగనున్న 'సిద్ధం' ఆఖరి సభకు సర్వం సిద్ధమైంది. చరిత్రలో నిలిచిపోయేలా పార్టీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగసభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అద్దంకి నియోజకవర్గంలో మేదరమెట్ల వద్ద కోల్‌కత-చెన్నై జాతీయ రహదారి పక్కనే వందలాది ఎకరాల సువిశాల మైదానంలో ఈ సభను నిర్వహించడానికి భారీ ఏర్పాట్లుచేశారు. దక్షిణ కోస్తాలోని గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని 44 నియోజకవర్గాల నుంచి పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో కదలిరానున్నారు. వీరిని ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి సీఎం జగన్ ఇప్పటికే భీమిలి, దెందులూరు, రాప్తాడులలో నిర్వహించిన సిద్ధం సభలు ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ అయిన విషయం తెలిసిందే. రాప్తాడు సభ ఉమ్మడి రాష్ట్రం, తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే అతిపెద్ద ప్రజాసభగా నిలిచిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషించారు. మూడు సిద్ధం సభలు గ్రాండ్ సక్సెస్ కావడం.. టైమ్స్‌నౌ–ఈటీజీ, జీన్యూస్ మ్యాట్రిజ్ వంటి ప్రముఖ జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన సర్వేల్లో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సునామీ సృష్టించడం ఖాయమని తేలడంతో చివరి 'సిద్ధం' సభకు కూడా ఉరిమే ఉత్సాహంతో కార్యకర్తలు, నేతలు, అభిమానులు భారీ ఎత్తున తరలివెళ్లడానికి సంసిద్ధమయ్యారు.

ప్రజాక్షేత్రంలో వైఎస్సార్‌సీపీ దూకుడు

ఎన్నికల కురుక్షేత్ర యుద్ధానికి జనవరి 27న భీమిలి వేదికగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, సీఎం జగన్ సమరశంఖం పూరించారు. ఓ వైపు జనబలమే గీటురాయిగా, సామాజిక న్యాయమే పరమావధిగా శాసనసభ, లోక్‌సభ స్థానాలకు సమన్వయకర్తల నియామకంపై కసరత్తు చేస్తూనే.. మరోవైపు 'సిద్ధం' సభలు నిర్వహిస్తూ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర, ఉత్తర కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఈ సభలు పూర్తవడం.. అవి గ్రాండ్‌సక్సెస్ కావడంతో పార్టీ శ్రేణులు ప్రజాక్షేత్రంలో దూసుకెళ్తున్నాయి. గత 58 నెలలుగా సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా సీఎం జగన్ తెచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రతి ఇంటా గుర్తుచేస్తూ.. ప్రభుత్వంవల్ల మంచి జరిగి ఉంటే.. మరింతగా మంచి చేయడానికి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించి, ఓటు వేయాలని శ్రేణులు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. వీరికి ప్రజలు నీరాజనాలు పలుకుతుండటంతో మరింత నూతనోత్సాహంతో వారు ప్రచారంలో పాల్గొంటున్నారు.

పొత్తుల లెక్కతేలినా నైరాశ్యం..

ఇక టీడీపీ–జనసేన పొత్తుల లెక్క తేలాక రెండు పార్టీలు మొదటిసారిగా ఉమ్మడిగా తాడేపల్లిగూడెంలో నిర్వహించిన 'జెండా' సభకు జనం మొహం చాటేశారు. 'రా కదలిరా' పేరుతో చంద్రబాబు నిర్వహిస్తున్న సభలకు ప్రజలు తరలిరావడంలేదు. టీడీపీ–జనసేన పొత్తును ఆదిలోనే జనం ఛీకొట్టడం.. వైఎస్సార్‌సీపీ సిద్ధం సభలు గ్రాండ్ సక్సెస్ కావడంతో ఆ రెండు పార్టీల శ్రేణులు నైతిక స్థైర్యాన్ని కోల్పోయాయి. అలాగే, టీడీపీ–జనసేన పొత్తు కుదిరాక టైమ్స్‌నౌ–ఈటీజీ సంస్థ నిర్వహించిన సర్వేలోనూ 49 శాతం ఓట్లతో వైఎస్సార్‌సీపీ 21–22 లోక్‌సభ స్థానాల్లో ఘనవిజయం సాధిస్తుందని.. టీడీపీ–జనసేన కూటమి 45 శాతం ఓట్లతో 3–4 లోక్‌సభ స్థానాలకే పరిమితమవుతుందని తేల్చిచెప్పింది. ఇది ఆ రెండు పార్టీ శ్రేణులను తీవ్ర షాక్‌కు గురిచేసింది. దీంతో ఎన్నికలకు ముందే శ్రేణులు కకావికలమవుతుండటంతో ఉనికి చాటుకునేందుకు చంద్రబాబు నాయుడు ఢిల్లీలో బీజేపీ పెద్దల కాళ్లావేళ్లాపడి.. ఆ పార్టీతోనూ పొత్తు ఖరారు చేయించుకున్నారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ నేతృత్వంలో సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం ఎస్పీ 'సాక్షి'తో మాట్లాడుతూ.. సిద్ధం సభకు భారీ సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా మొత్తం సుమారు 4,200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు. నలుగురు ఎస్పీలు, 14 మంది అడిషనల్ ఎస్పీలు, 21 మంది డీఎస్పీలు, 92 మంది సీఐలు, 292 మంది ఎస్‌ఐలతోపాటు ఏఆర్ నుంచి 400 మంది, స్పెషల్ ఫోర్స్ సుమారు 160 మంది బందోబస్తులో ఉన్నారన్నారు. పదివేలకు పైగా బస్సులు, ఇతర వాహనాలు వచ్చే అవకాశమున్నందున దానికి అనుగుణంగా 338 ఎకరాల్లో 28 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటుచేశామని ఎస్పీ చెప్పారు.

పటిష్ట ఏర్పాట్లు

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లుచేస్తోంది. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి అక్కడే మకాంవేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్లు సమీక్షిస్తున్నారు. ఆదివారం సా.3 గంటల నుంచి 5 గంటల వరకూ ఈ సభ జరుగుతుంది. రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి విడదల రజిని, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, అద్దంకి సమన్వయకర్త పాణెం చిన హనిమిరెడ్డి తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.

ట్రాఫిక్ మళ్లింపు ఇలా..

- ఆదివారం ఉ.10 గంటల నుంచి వాహనాల దారి మళ్లింపు చేపడుతున్నట్లు ఎస్పీ జిందాల్ చెప్పారు. నెల్లూరు వైపు నుంచి ఒంగోలు మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే భారీ వాహనాలను ఒంగోలు సౌత్ బైపాస్ నుంచి సంఘమిత్ర హాస్పిటల్, కర్నూల్ రోడ్డు, చీమకుర్తి, పొదిలి దొనకొండ అడ్డ రోడ్డు మీదుగా హైదరాబాద్‌కు దారి మళ్లిస్తామన్నారు.
- హైదరాబాద్ వైపు నుంచి ఒంగోలు వైపునకు వచ్చే భారీ వాహనాలను సంతమాగులూరు అడ్డరోడ్డు, వినుకొండ, మార్కాపురం, పొదిలి, చీమకుర్తి మీదుగా..
- నెల్లూరు వైపు నుంచి ఒంగోలు మీదుగా హైదరాబాదు వైపు వెళ్లే సాధారణ వాహనాలను మేదరమెట్ల వద్ద నుంచి నామ్ హైవేపై అద్దంకి, సంతమాగులూరు మీదుగా మళ్లిస్తున్నారు.
- ఒంగోలు వైపు నుంచి విశాఖ వైపు ఎన్‌హెచ్ 16పై వెళ్లే వాహనాలను త్రోవగుంట నుంచి ఎన్‌హెచ్ 216 పైకి మళ్లించి చీరాల, బాపట్ల, మచిలీపట్నం మీదుగా పంపుతున్నారు.
- ఒంగోలు వైపు నుంచి విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే వాహనాలను త్రోవగుంట, చీరాల, బాపట్ల, పొన్నూరు మీదుగా వాహనాలను మళ్లిస్తారు.
- ఒంగోలు వైపు నుంచి చిలకలూరిపేట వైపు వెళ్లే వాహనాలను త్రోవగుంట, చీరాల, పర్చూరు మీదుగా.. విశాఖపట్నం నుంచి ఒంగోలు, చెన్నై వైపు వెళ్లే వాటిని నర్సాపురం, మచిలీపట్నం, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా.. గుంటూరు నుంచి ఒంగోలు, చెన్నై వైపు వెళ్లే వాహనాలను బుడంపాడు అడ్డరోడ్డు నుంచి పొన్నూరు, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా మళ్లిస్తున్నారు.
- 16వ నంబర్ ఎన్‌హెచ్‌పై మేదరమెట్ల గ్రోత్ సెంటర్ నుంచి బొల్లాపల్లి టోల్ ప్లాజా వరకు ఎలాంటి వాహనాలను అనుమతించడంలేదని.. సిద్ధం సభ ప్రాంగణానికి వచ్చే వాహనాలనే అనుమతిస్తామని చెప్పారు. ఈ ఆంక్షలు ఆదివారం రాత్రి 8 వరకూ అమల్లో ఉంటాయన్నారు.

ఓటమి భయంతోనే పొత్తులు

- రంగులు మార్చడం చంద్రబాబు నైజం : మంత్రి విడదల రజిని
- ప్రజలంతా జగనన్న పాలనలోనే ఉండాలనుకుంటున్నారు : మోపిదేవి



మాట్లాడుతున్న రజిని, చిత్రంలో మోపిదేవి

అద్దంకి: ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షాలతో పొత్తులు పెట్టుకుంటోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఎద్దేవా చేశారు. బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలో ఏర్పాటుచేసిన సిద్ధం సభ ప్రాంగణాన్ని ఆమెతోపాటు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు శనివారం పరిశీలించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. గతంలో అమిత్ షా ఏపీకి వచ్చినప్పుడు ఆయనపై చంద్రబాబు రాళ్లు వేయించిన విషయం ప్రజలు మరిచిపోతారా అని ఆమె ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో ఒక రకంగా అధికారంలో లేని సమయంలో మరో రకంగా రంగులు మార్చడమే చంద్రబాబు నైజమని విమర్శించారు. ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా వైఎస్సార్‌సీపీని ఏమీచేయలేరన్నారు. ప్రజలంతా సంక్షేమ పాలన అందించిన జగనన్ననే మళ్లీ సీఎంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె ధీమా వ్యక్తంచేశారు. నాలుగున్నరేళ్ల పాలనలో సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లిన ఘనత జగనన్నదే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలు అందుకున్న 80–85శాతం మంది తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్నే తెచ్చుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు.

అపవిత్ర పొత్తుతో ప్రతిపక్షాలు..

ఇక సీఎం వైఎస్ జగన్‌ను ఎలాగైనా ముఖ్యమంత్రి పీఠం నుంచి దింపాలని ప్రతిపక్షాలన్నీ అపవిత్రమైన పొత్తు పెట్టుకుని అడ్డదారులు తొక్కుతూ, అమలుకు సాధ్యంకాని హామీలతో ప్రజల ముందుకొస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు విమర్శించారు. పేదలంతా వైఎస్సార్‌సీపీ పాలనతో ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నారని చెప్పారు. 2024లో జగనే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు మళ్లీ పెత్తందారి వ్యవస్థను తేవాలని చూస్తున్నాయన్నారు. గతంలో రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం అని చెప్పిన బాబు వాటిని నెరవేర్చలేదన్న విషయం ప్రజలందరికీ ఇంకా గుర్తుందన్నారు. సిద్ధం సభలు ఏపీ చరిత్రలో నిలిచిపోతాయని.. వాటి ద్వారా ప్రజాభిమానం వెల్లువెత్తుతోందన్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. పొత్తుల ముసుగులో వైఎస్సార్‌సీపీని ఓడించాలని చంద్రబాబు చూస్తున్నాడన్న సంగతి ప్రజలకు అర్థమవుతోందన్నారు. 175కు 175 సీట్ల గెలుపు ఈ సభ నుంచే ప్రారంభమవుతుందని చెప్పారు.

ఈ సమావేశంలో సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

రేపు వైఎస్సార్ జిల్లాలో సీఎం పర్యటన

పులివెందులలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

సాక్షి, అమరావతి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 11వ తేదీన వైఎస్సార్ జిల్లాలో పర్యటించనున్నారు. పులివెందులలో పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించనున్నారు. సీఎం జగన్ 11వ తేదీ ఉదయం 9 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. ముందుగా డాక్టర్ వైఎస్సార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత బనాన ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ప్రారంభిస్తారు. అక్కడి నుంచి బయలుదేరి డాక్టర్ వైఎస్సార్ మినీ సెక్రటేరియట్ కాంప్లెక్స్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అనంతరం డాక్టర్ వైఎస్సార్ జంక్షన్‌కు వెళ్లి ప్రారంభిస్తారు. అక్కడే సెంట్రల్ బౌల్ వార్డ్ ప్రారంభించిన తర్వాత వైఎస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడి నుంచి గాంధీ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభించిన అనంతరం డాక్టర్ వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ వద్దకు చేరుకుని ప్రారంభిస్తారు. ఆ తర్వాత ఆదిత్యా బిర్లా యూనిట్‌కు చేరుకుని ఫేజ్–1 ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అక్కడి నుంచి బయలుదేరి సంయూ గ్లాస్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపులపాయకు వెళ్లి వైఎస్సార్ మెమోరియల్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం వైఎస్సార్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లికి చేరుకుంటారు.

559 ఆయుష్ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తాం

ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు



ఆయుర్వేద ఆస్పత్రిని ప్రారంభిస్తున్న కృష్ణబాబు

హనుమాన్‌జంక్షన్ రూరల్: భారతీయ పురాతన వైద్య విధానాలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాయని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కానుమోలులో ఆధునీకీకరించిన ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రిని శనివారం ఆయన ప్రారంభించారు. నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా రాష్ట్రంలోని 559 ఆయుర్వేద, హోమియో, నేచురోపతి, యునాని ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు కృష్ణబాబు చెప్పారు. తొలిదశలో ఇప్పటికే 126 ఆయుష్ ఆస్పత్రుల్లో పనులు పూర్తి చేసినట్లుగా వివరించారు. ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రుల్లో పంచకర్మ చికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా నిపుణులను, అవసరమైన తైలాలు, పరికరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలో మరెక్కడ లేని విధంగా కానుమోలులోని ఆయుర్వేద ఆస్పత్రిలో దాతల సహకారంతో సోలార్ విద్యుత్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన యోగా సెంటర్‌ను ఆయుష్ కమిషనర్ ఎస్‌బీ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. డీఎంహెచ్‌వో జి.గీతాబాయి, ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కె.వాహిని తదితరులు పాల్గొన్నారు.

ప్రచార భేరి

సాక్షి, అమరావతి: ఎన్నికల కురుక్షేత్ర యుద్ధానికి జనవరి 27న భీమిలి వేదికగా సమర శంఖం పూరించిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా క్షేత్రంలో దూసుకెళ్తున్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి భీమిలి, దెందులూరు, రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభలకు కడలిలా జనం కదలి రావడంతో ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ఉమ్మడి రాష్ట్ర, తెలుగు రాష్ట్రాల చరిత్రలో రాప్తాడులో నిర్వహించిన సభ అతి పెద్ద ప్రజా సభగా నిలిచిందని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. రాబోయేది వైఎస్సార్‌సీపీ సునామీ నేనని ఎన్నికలకు ముందే రాప్తాడు సభ ద్వారా జనం చాటి చెప్పారని విశ్లేషిస్తున్నారు. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి ఆదివారం మేదరమెట్లలో నిర్వహించే సిద్ధం సభే చివరిది కానుండటంతో విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టేందుకు సీఎం జగన్ సిద్ధమయ్యారు. జన బలమే గీటు రాయిగా, సామాజిక న్యాయమే పరమావధిగా, గెలుపే లక్ష్యంగా శాసనసభ, లోక్‌సభ సమన్వయకర్తల నియామకం ప్రక్రియ దాదాపుగా కొలిక్కి వచ్చింది. ఎన్నికల మేనిఫెస్టోపై కసరత్తు తుది దశకు చేరుకుంది. తన ప్రచారంలో మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం జగన్ నిర్ణయించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన వెంటనే ప్రచార పర్వానికి తెర తీసి.. రోజుకు రెండు లేదా మూడు సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ప్రణాళిక రచించారు. రోజూ ఒకే ప్రాంతంలో కాకుండా వేర్వేరు ప్రాంతాల్లో సభలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

విప్లవాత్మక మార్పులు వివరిస్తూ..

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం సీఎం జగన్ అమలు చేశారు. సంక్షేమ పథకాల ద్వారా 58 నెలల్లోనే డీబీటీ రూపంలో రూ.2,58,855.97 కోట్లను పేదల ఖాతాల్లో జమ చేశారు. నాన్ డీబీటీ రూపంలో రూ.1,79,246.94 కోట్ల ప్రయోజనం చేకూర్చారు. డీబీటీ, నాన్ డీబీటీ కలిపి మొత్తం రూ.4,38,102.91 కోట్ల లబ్ధిని పేదలకు చేకూర్చారు. రాష్ట్రంలో సగటున 87 శాతం కుటుంబాల ప్రజలు సంక్షేమాభివృద్ధి పథకాల వల్ల లబ్ధి పొందారు. గ్రామ, వార్డు సచివాలయాలు–వలంటీర్ల వ్యవస్థ, జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ద్వారా పరిపాలనను వికేంద్రీకరించి.. ఇంటి గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్నారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. వాటి వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. ప్రతి జిల్లాలో.. ప్రతి నియోజకవర్గంలో.. ప్రతి గ్రామంలో.. ప్రతి ఇంటా వచ్చిన విప్లవాత్మక మార్పులను వివరిస్తూ.. ప్రభుత్వం వల్ల మంచి జరిగి ఉంటేనే అండగా నిలబడి, ఆశీర్వదించాలని కోరుతున్నారు. మరింతగా మంచి చేసే పాలన తెచ్చేందుకు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ప్రచారం చేయనున్నారు.

అవకాశవాద పొత్తులను ఎండగడుతూ

విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ–బీజేపీ–జనసేన కూటమిగా పోటీ చేస్తే.. వైఎస్సార్‌సీపీ ఒంటరిగా బరిలోకి దిగింది. ఆ ఎన్నికల్లో 650 హామీలతో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేస్తే.. వాటి అమలుకు నాది పూచీ అని పవన్ కళ్యాణ్ ప్రజలకు మాట ఇచ్చారు. కానీ.. అధికారంలోకి వచ్చాక ఆ హామీల్లో పది శాతం కూడా అమలు చేయని చంద్రబాబు.. ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనన్న భయంతో మేనిఫెస్టోను టీడీపీ వెబ్‌సైట్ నుంచే మాయం చేయించారు. వ్యవసాయ రుణాల మాఫీ చేయకుండా రైతులను, డ్వాక్రా రుణాలు మాఫీ చేయకుండా మహిళలను.. ఇంటికో ఉద్యోగం లేదా రూ.2 వేల చొప్పున నిరుద్యోగభృతి ఇవ్వకుండా యువతను ఇలా అన్ని వర్గాలను మోసం చేశారు. హామీల అమలుకు పూచీ పడ్డ పవన్ కళ్యాణ్ ఏనాడూ వాటిపై చంద్రబాబును ప్రశ్నించిన పాపాన పోలేదు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే ప్రత్యేక హోదాను కేంద్రానికి తాకట్టు పెట్టిన చంద్రబాబు.. కమీషన్ల కోసం పోలవరం నిర్మాణ బాధ్యతలను దక్కించుకున్నారు. చివరలో అంటే 2018లో బీజేపీతో విభేదించి ఎన్డీయే నుంచి వేరుపడి ప్రధాని నరేంద్ర మోదీపై వ్యక్తిగత దూషణలకు దిగారు. తిరుపతిలో రక్షణమంత్రి అమిత్‌షాపై టీడీపీ శ్రేణులతో దాడి చేయించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడం ద్వారా మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు 2019 ఎన్నికల్లో జనసేనతో వేరుగా పోటీ చేయించారు. ఇప్పుడు మళ్లీ ఓటమి భయంతో జనసేనతో జట్టు కట్టిన చంద్రబాబు.. అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో జత కలిశారు. వైఎస్సార్‌సీపీని ఒంటరిగా ఎదుర్కోవడం అసాధ్యమన్న భయంతో.. పచ్చి అవకాశ వాదంతో.. అనైతికంగా చంద్రబాబు పొత్తులు పెట్టుకొని, మళ్లీ మోసం చేసేందుకు వస్తుండటాన్ని సీఎం జగన్ తన ప్రచారపర్వంలో ఎండగట్టనున్నారు.

ప్రచార సన్నద్ధతపై వరుసగా సమీక్షలు

ఎన్నికల ప్రచారానికి సన్నద్ధతపై ఎమ్మెల్యేలు, ఎంపీలు, శాసనసభ, లోక్‌సభ స్థానాల సమన్వయకర్తలతో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో కలిసి సమీక్షిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపీలు, సమన్వయకర్తలతో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త అయోధ్య రామిరెడ్డితో కలిసి సజ్జల చర్చించారు. శనివారం ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు, ఎంపీలు, సమన్వయకర్తలతో ప్రచార సన్నద్ధతపై తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆ ప్రాంత పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డితో కలిసి సమీక్షించారు.

■ తెలంగాణ

'ఎన్‌ఎంసీ నిబంధనలపై దేశవ్యాప్త ఉద్యమం'

సాక్షి, హైదరాబాద్: జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తరచూ నియమాలు మార్చడం వల్ల వైద్య కళాశాలల మనుగడ కష్టంగా మారిందని, అందరితో కూలంకషంగా చర్చించి మాత్రమే నియమాలు మార్చాలని ప్రభుత్వ వైద్య కళాశాలల జాతీయ అనుసంధానకర్త డాక్టర్ కిరణ్‌మాదల డిమాండ్ చేశారు. లేకుంటే దేశవ్యాప్త ఉద్యమం చేస్తామని ఆయన శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎన్ఎంసీ తీసుకువచ్చిన ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానం ప్రభావం చూపడంలేదని ఆయన పేర్కొన్నారు.

ఇదండీ సంగతి



'ఇండియా కూటమి' కూడా ఓ స్టార్టప్ అనే అనుకొని పనిచేయాలి సార్!

బాబు ధ్యానంలో పడి 'అధ్వాన' రాతలు

పెరుగుతున్న ఉద్యానాన్ని గుర్తించలేని గురివింద

రాష్ట్రాన్ని ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. పంటల మార్పిడి ద్వారా పెద్ద ఎత్తున దిగుబడి సాధించాలన్నది లక్ష్యం. ఆ దిశగానే నాలుగేళ్లుగా సాగుతోంది ప్రగతి ప్రయాణం. ఇప్పటికే దిగుబడి సాధనలో... ఎగుమతుల్లో పురోగతి సాధిస్తూనే ఉన్నాం. సకాలంలో రైతులకు బిల్లులు చెల్లిస్తూ వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. అయినా నిరంతరం బాబు ధ్యానంలోనే గడుపుతున్న రామోజీకి గానీ... ఆయన పచ్చకళ్లకు గానీ అవేవీ కనిపించడం లేదు. ఇంకా ఆ మత్తులోనే జోగుతున్న ఈనాడు పత్రికలో నిత్యం అసత్యాలు వల్లెవేయడం అలవాటైంది. అర్థంలేని కథనాలు వండి వార్చడం నిత్యకృత్యమైంది. గత పాలనలో ఎంతగా వెనుకబడినా వారికి మాత్రం పచ్చగానే కనిపించింది. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని చూడలేక ఇంకా అధ్వానంగానే ఆలోచిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లుగా ఉద్యానాభివృద్ధికి అనేక సంస్కరణలు చేపట్టింది. ప్రభుత్వ చర్యల ఫలితంగా ఏటా విస్తీర్ణంతో పాటు దిగుబడులు, ఎగుమతులు పెరుగుతున్నాయి. కానీ ఇవేవీ పట్టించుకోని ఈనాడు పత్రికలో ఓ అబద్ధాన్ని అందంగా అచ్చేసింది. అందులో వాస్తవాలు ఒక్కసారి పరిశీలిద్దాం.

- సాక్షి, అమరావతి

ఆరోపణ: ప్రోత్సాహం కరువై...తగ్గిన తోటల విస్తీర్ణం

వాస్తవం: ఉద్యాన పంటలు 2018–19లో 42.5 లక్షల ఎకరాల్లో సాగవుతుండగా, సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ కృషి ఫలితంగా 2022–23 నాటికి ఏకంగా 45.61 లక్షల ఎకరాలకు పెరిగింది. ఈ ఐదేళ్లలో 7.49లక్షల ఎకరాల్లో కొత్తగా ఉద్యాన పంటలు సాగులోకి వచ్చాయి. వీటిలో 4.23లక్షల ఎకరాల్లో పాత తోటలను పునరుద్ధరించగా, 3.25లక్షల ఎకరాల్లో కొత్తగా సాగవుతోంది. ప్రధానంగా 1.69లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్, 1.26లక్షల ఎకరాల్లో మామిడి, 84వేల ఎకరాల్లో బత్తాయిపంటలు కొత్తగా సాగవుతున్నాయి. 2018–19 నాటికి 305 లక్షల టన్నులున్న దిగుబడులు 2022–23 నాటికి 368.89 లక్షల టన్నులకు చేరింది. 2018–19 నాటికి ఉద్యాన రంగానికి రూ.43,101 కోట్లు ఉన్న జీవీఏ 2022–23 నాటికి రూ.54,550కు పెరిగింది. సాగులో 15 శాతం, దిగుబడుల్లో 20.9 శాతం, జీవీఏలో 26 శాతం వృద్ధి రేటు సాధించింది.

ఆరోపణ: గణనీయంగా తగ్గిన ఎగుమతులు


వాస్తవం: టీడీపీ హయాంలోని ఐదేళ్లలో నాలుగైదు లక్షల టన్నులు కూడా ఎగుమతయ్యేవి కాదు. గడచిన ఐదేళ్లలో వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో 23.99 లక్షల టన్నులు ఎగుమతులు జరిగాయి. దేశంలోనే ప్రప్రథమంగా అరటి కోసం ప్రత్యేకంగా కిసాన్ రైళ్లను నడిపిన ఘనత ఈ ప్రభుత్వానిది. తాడిపత్రి నుంచి ముంబాయి ఓడరేవు ద్వారా ఏటా కిసాన్ రైళ్లు నడుపుతున్నారు. అక్కడి నుంచి విదేశాలకు అరటి ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. 2014–18 మధ్య కేవలం 24 వేల టన్నుల అరటి ఎగుమతులు చేరగా, కేవలం నాలుగేళ్లలోనే 1.62 లక్షల టన్నుల అరటి ఎగుమతయ్యింది. మన రాష్ట్రం నుంచి కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలకు టమాటా ఎగుమతి చేస్తూ ఆదర్శంగా నిలిచింది. ఇంకా వంగ, బీర, సొర, దొండ, బెండ వంటి కూరగాయలు సైతం దేశంలోని వివిధ నగరాలకు సరఫరా చేస్తున్నారు.

ఆరోపణ: మాటల్లో తీపి.. రాయితీలకు కత్తెర

వాస్తవం: 2019–20 నుంచి ఇప్పటి వరకు రక్షిత సేద్యం కింద ప్రభుత్వం 15,490.53 హెక్టార్లకు రూ.41.30 కోట్లు సాయం అందించింది. కొత్తగా 29.83 ఎకరాల్లో అధిక విలువ కలిగిన కూరగాయల సాగుకోసం రూ.75.70 లక్షలు, 172.65 ఎకరాల్లో అధిక విలువ కలిగిన పూల సాగు కోసం రూ.5.85 కోట్లు ఆర్థిక సాయం చేసింది. అలాగే 478 సేకరణ కేంద్రాలు, 91 శీతల గిడ్డంగుల నిర్మాణం ద్వారా 2.44 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం పెంచారు. వీటి ద్వారా 3 లక్షల మంది రైతులు లబ్ధి పొందగా, సబ్సిడీ రూపంలో రూ.138.56 కోట్లు వారి ఖాతాలకు జమ చేశారు. కొత్తగా 200 రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసింది.

ఆరోపణ: ఉద్యాన రైతుకు కానరాని సాయం

వాస్తవం: వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా 3 విడతల్లో రూ.13,500ల చొప్పున ఐదేళ్లలో 53.58లక్షల మందికి రూ.34,288 కోట్లు పెట్టుబడి సాయం అందించారు. దాంట్లో ఉద్యాన రైతులకు రూ.10వేల కోట్లకు పైగా అందించారు. పైసా భారం పడకుండా ఈ–క్రాప్ నమోదు ప్రామాణికంగా 2019 నుంచి ఇప్పటి వరకు



5,35,554 ఉద్యాన రైతులకు రూ.1,409.5 కోట్ల బీమా పరిహారాన్ని అందించారు. వైపరీత్యాల వేళ 2014–15 నుంచి 2018–19 మధ్య పంట నష్టపోయిన రైతులకు రూ.387 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లిస్తే ఈ ప్రభుత్వం గత ఐదేళ్లలో 4.92 లక్షల మందికి రూ.563.03 కోట్ల పెట్టుబడి రాయితీని జమ చేసింది.

ఆరోపణ: సూక్ష్మసేద్యం, ఆయిల్‌పామ్ రైతులకు మొండిచేయి

వాస్తవం: బిందు, తుంపర సేద్య పరికరాలకు సంబంధించి గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.969.40 కోట్ల బకాయిలను చెల్లించడమే గాకుండా ఈ ఐదేళ్లలో 7.22 లక్షల ఎకరాల్లో కొత్తగా సూక్ష్మ సేద్యం అమలు చేసి 3.55లక్షల మంది రైతులకు సబ్సిడీ రూ.2,050 కోట్లు జమ చేశారు. ఫలితంగా 2023–24లో ఏపీ దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచింది. జాతీయస్థాయిలో అత్యుత్తమ దిగుబడి సాధించిన 20 జిల్లాల్లో ఏపీకి చెందిన ప్రకాశం, అనంతపురం, వైఎస్సార్, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాలు ఉండటం విశేషం. గత ప్రభుత్వం రూ.162 కోట్లు ఖర్చు చేసి 83వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను ప్రోత్సహిస్తే ఈ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.171.87 కోట్లు ఖర్చు చేసి 1.02 లక్షల ఎకరాల్లో ప్రోత్సహించింది. ఓఈఆర్ కింద గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.80 కోట్లను జగన్ ప్రభుత్వం చెల్లించగా, 32వేల మంది రైతులు లబ్ధి పొందారు.

ఆరోపణ: ఉద్యాన రైతుకు చేయూత ఏదీ?

వాస్తవం: గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన ఆర్బీకేల ద్వారా ఉద్యాన రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. నాణ్యమైన దిగుబడులే లక్ష్యంగా ఐదేళ్లలో 8757 తోటబడుల ద్వారా 2.63లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చింది. గత ఐదేళ్లలో రూ.2 కోట్ల రాయితీతో ఫ్రూట్ కవర్లను పండ్ల రైతులకు పంపిణీ చేసింది. దేశంలోనే ప్రప్రథమంగా ఉద్యాన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపింది. క్వింటా అరటికి రూ.800, పసుపునకు రూ.6,850, ఉల్లికి రూ.770, బత్తాయికి రూ.1,400, మిర్చికి రూ. 7.000 చొప్పున కనీస మద్దతు ధరలు ప్రకటించింది.

ఆరోపణ: ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలెక్కడ?

వాస్తవం: టీడీపీ ఐదేళ్లలో 360 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పితే ఈ ఐదేళ్లలో రూ.460 కోట్లతో 3,843 మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటయ్యాయి. వీటితోపాటు రూ.3,600 కోట్లతో పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేశారు. రూ.58.57 కోట్లతో వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్‌తోపాటు జిల్లాకు ఒకటి చొప్పున రూ.57 కోట్లతో 13 మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటయ్యాయి. కర్నూలు జిల్లా పత్తికొండలో రూ.12.05 కోట్లతో టమాటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ.15.50 కోట్లతో రాయలసీమ ప్రాంతంలో 20 ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, 20 పాలీ హౌస్‌లు, షేడ్‌నెట్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే 4 యూనిట్లు వినియోగంలోకి వచ్చాయి. 500 టన్నుల సామర్థ్యంతో 3వేల టమాటా, ఉల్లి సోలార్ డీ హైడ్రేషన్ యూనిట్స్ ఏర్పాటు లక్ష్యం కాగా, ఇప్పటికే కర్నూలు జిల్లాలో 250 యూనిట్లు వినియోగంలోకి వచ్చాయి. పులివెందులలో రూ.4 కోట్లతో బనానా క్లస్టర్, ఎల్.కోటలో రూ.2.5కోట్లతో నువ్వుల ఆయిల్, చిక్కీల క్లస్టర్ యూనిట్ ఏర్పాటయింది. రాజంపేటలో రూ.290 కోట్లతో, నంద్యాలలో రూ.165 కోట్లతో టమాటా, పండ్ల గుజ్జు, విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. జీఐఎస్–2023లో ఉద్యనవన రంగానికి సంబంధించి రూ.5,765 కోట్లతో 33 ఒప్పందాలు చేసుకోగా, ఇప్పటికే రూ.3,921 కోట్ల పెట్టుబడులు రాగా, మరో 455 కోట్ల పెట్టుబడులు పురోగతిలో ఉన్నాయి.

మాకొద్దు బాబూ నంద్యాల టికెట్

నంద్యాల ఎంపీ సీటు ఇస్తామంటే పారిపోతున్న టీడీపీ నేతలు

సాక్షి, నంద్యాల: ఓ పక్క ఎన్నికలు సమీపిస్తున్నా నంద్యాల లోక్‌సభ స్థానంలో తెలుగుదేశం పార్టీకి అభ్యర్థి దొరకలేదు. అసలు ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు టీడీపీ నేతలు ఎవరూ ముందుకు రావడంలేదు. టికెటిస్తాం రమ్మని చెప్పినా... వద్దు.. వద్దంటూ.. పారిపోతున్నారు. దీతో చంద్రబాబు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్ స్థానం వైఎస్సార్‌సీపీకి కంచుకోట. గత 20 ఏళ్లుగా ఇక్కడ కాంగ్రెస్, ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తున్నాయి. టీడీపీ కనీసం పోటీ కూడా ఇవ్వలేని పరిస్థితి. నంద్యాల లోక్‌సభ స్థానం పరిధిలోని నంద్యాల, పాణ్యం, బనగానపల్లె, ఆళ్లగడ్డ, శ్రీశైలం, నందికొట్కూరు, డోన్ అసెంబ్లీ సెగ్మెంట్లలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉంది. 2019లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి.. టీడీపీ అభ్యర్థి మాండ్ర శివానందరెడ్డి మీద 2.50 లక్షల ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు. అంతకుముందు 2014 ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎస్పీవై రెడ్డి.. టీడీపీ అభ్యర్థిపై లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019లో ఓడిపోయినప్పటి నుంచి ఈ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జిగా మాండ్ర శివానందరెడ్డే కొనసాగుతున్నారు. ఈసారి కూడా పోటీకి మాండ్ర సిద్ధమైనప్పటికీ, చంద్రబాబుకు ఆయనపై నమ్మకం లేదు. మరో బలమైన అభ్యర్థిని నిలపాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే ఇక్కడి నుంచి పోటీకి నేతలెవరూ ముందుకు రావడం లేదు. గెలుపు అవకాశం ఉన్న స్థానంలో ప్రయత్నించవచ్చు కానీ, కచ్చితంగా ఓడిపోయే స్థానం నుంచి ఎలా పోటీ చేయాలని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. స్థానిక టీడీపీ నాయకులు పోటీకి నిరాకరిస్తుండటంతో ఇతర పార్టీల నాయకుల మీద చంద్రబాబు దృష్టి సారించినట్లు సమాచారం. బీజేపీ నంద్యాల అధ్యక్షురాలు బైరెడ్డి శబరిని టీడీపీ నుంచి పోటీ చేయించడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆమె కూడా చంద్రబాబు ఆఫర్‌కు అంగీకరించారని పార్టీలో ప్రచారం జరుగుతోంది.

మీ రాతలే కల్తీ

- జంగారెడ్డిగూడెంలో రెండేళ్ల క్రితం నాటి మరణాలపై ఈనాడు విషపు రాజకీయం
- కల్తీ సారా మరణాలంటూ మరోసారి దుష్ప్రచారం
- అవన్నీ సారా మరణాలు కాదని తేల్చిన వైద్య బృందాలు
- అప్పట్లో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి నివేదికలిచ్చిన ఉన్నతాధికారులు
- మృతుల కుటుంబాలకు బీమాతో పాటు పలు సంక్షేమ పథకాల లబ్ధి
- ఈనాడు విషపు రాతలపై సర్వత్రా మండిపాటు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: పాడిందే పాడరా పాచిపళ్ల దాసరా అన్న చందంగా ఒక అబద్ధాన్ని పదేపదే రాసి నిజం చేయాలనే రామోజీ తాపత్రయం ఈనాడులో అడుగడుగునా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. రెండేళ్ల క్రితం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో అనారోగ్యం, ఇతర కారణాలతో కొంతమంది మృతిచెందారు. టీడీపీ అనుకూల సోషల్ మీడియాలో కల్తీ సారా మరణాలని విష ప్రచారం మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఇతర అధికారులు ప్రతి మరణంపై సమగ్ర విచారణ చేపట్టారు. కుటుంబసభ్యులతో మాట్లాడిన అనంతరం సాధారణ మరణాలని, కల్తీ సారా మరణాలు కావని తేల్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా అసెంబ్లీలో స్పష్టంగా మాట్లాడి అనారోగ్య మరణాలను చిల్లర రాజకీయాల కోసం వాడుకోవడం సరికాదని పచ్చ మీడియా గోబెల్స్‌ను తిప్పికొట్టారు. అయినా తన ఎల్లో మీడియా 'ఈనాడు'లో కల్తీ రాతలు రామోజీ ఆపలేదు. 'సారాక్షసి మింగినా సాయం అందలేదు' అంటూ విషపు కథనాన్ని వండివార్చారు.

ఆరోపణ: కల్తీ సారా వల్ల మరణాలు.

వాస్తవం: 2022 మార్చి 6 నుంచి 12 మధ్య అనారోగ్య కారణాలు, వృద్ధాప్య కారణాలతో జంగారెడ్డిగూడెంలోని నాలుగు శ్మశాన వాటికల పరిధిలో 18 మంది మృతిచెందారు. మృతుల్లో కొందరికి మద్యం అలవాటు ఉంది. అనారోగ్య కారణాలు కూడా ఉండటంతో మరణాలు సంభవించాయి. 25 వేల మందికి పైగా జనాభా ఉన్న జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో నెలకు సగటున 20 నుంచి 25 మరణాలు అధికారిక లెక్కల్లో నమోదవుతున్నాయి. ఈ క్రమంలో టీడీపీ కార్యకర్తలు అత్యుత్సాహంతో కల్తీ సారా



తాగి ఇద్దరు మరణించారంటూ 2022 మార్చి 4న సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 12న 25 మందికి పైగా మృతి.. అంటూ పోస్టులు పెట్టారు. అప్పటి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని, కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం సహా చుట్టుపక్కల ప్రాంతాల్లో డోర్ టు డోర్ హెల్త్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెంలో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో మృతిచెందిన నలుగురు కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడి మృతికి కారణాలు తెలుసుకోవడంతోపాటు వైద్యుల నివేదికలు పరిశీలించారు. ఈ విచారణలో అన్నీ అనారోగ్య కారణాలతో సంభవించిన మరణాలేనని, మరణించిన వారిలో కొందరికి మద్యం అలవాటు ఉందని, అయితే మృతికి మద్యం కారణం కాదని తేలింది. చంద్రబాబు వెంటనే శవ రాజకీయాలకు తెరతీశారు. 2022 మార్చి 14న చంద్రబాబు జంగారెడ్డిగూడెంలో పరామర్శ యాత్ర పేరుతో రాజకీయ యాత్ర నిర్వహించారు. 26 మంది చనిపోయారని ప్రతి ఇంటికీ వెళ్లి పరామర్శిస్తానని నానా యాగీ చేశారు. చివరకు సెంటర్‌లో సభ పెట్టి సభా వేదిక వద్దకే మృతుల కుటుంబాలను పిలిచి చేతిలో కొంత డబ్బు పెట్టి.. సారా తాగి చనిపోయారని చెప్పమని కోరినా.. వారినుంచి స్పందన రాలేదు. బుట్టాయగూడెంలో సత్యనారాయణ (73) పదేళ్ల నుంచి ఆస్తమాతో బాధపడుతూ మృతి చెందితే జంగారెడ్డిగూడెంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆ మరణాన్ని కూడా సారా మరణమని ప్రచారం చేశారు. దీనిపై సత్యనారాయణ కుటుంబ సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఆరోపణ: ఇంతవరకూ సంక్షేమం అందలేదు.

వాస్తవం: మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి కనీస సాయం గాని, ఎలాంటి సంక్షేమ పథకాలు గాని అందలేదని, వారు బాగా ఇబ్బందిపడుతున్నారంటూ అడ్డగోలు కథనం ప్రచురించారు. దీనిపై మృతుల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీమా పరిహారంతో పాటు పలు సంక్షేమ పథకాలు తమకు అందాయని వారు తెలిపారు.

రూ. లక్ష బీమాతో పాటు పింఛన్



నా భర్త చింతపల్లి సూరిబాబు మృతి చెందాక బీమా రూ.లక్ష ఇచ్చారు. నాకు వితంతు పింఛన్ రూ.3 వేలు వస్తోంది. పట్టణంలో జగనన్న లేఅవుట్‌లో ఇచ్చిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం పూర్తయి ఫినిషింగ్ పనులు జరుగుతున్నాయి. మా పెద్దబ్బాయి రమేష్ ఐటీఐ చదివాడు. రెండేళ్లు జగనన్న విద్యాదీవెన అందింది. చిన్న కొడుకు కౌశిక్‌కి గతేడాది 10వ తరగతి పూర్తయ్యే వరకు ఏటా రూ.15 వేల చొప్పున అమ్మ ఒడి అందించారు.

– చింతపల్లి రత్నకుమారి, జంగారెడ్డిగూడెం

అన్ని విధాలా 'చేయూత'



నా భర్త బంకూరు రాంబాబు మృతిచెందాక నాకు రూ.3 వేలు పింఛను వస్తోంది. చేయూత పథకంలో నాలుగు విడతలుగా ఏటా రూ.18,750 చొప్పున వస్తోంది. డ్వాక్రా రుణం రూ.27 వేలు మాఫీ అయ్యింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు.

– బంకూరి నాగేశ్వరమ్మ, జంగారెడ్డిగూడెం

పథకాలతో ఆదుకున్నారు



నా భర్త మృతి చెందే నాటికి నేను, నా భర్త విడిగా ఉంటున్నాం. అప్పటి నుంచి నాకు ఒంటరి మహిళ పింఛన్ వస్తోంది. నా తండ్రి బంకూరి రాంబాబు, నా భర్త ఆనంద్ అదే సమయంలో మృతిచెందారు. నాకు ప్రస్తుతం రూ.3 వేలు పింఛన్ వస్తోంది. నా కొడుకు బీటెక్ చదువుకుంటున్నాడు. మూడేళ్లుగా వరుసగా విద్యా దీవెన అందుతోంది. నాకు డ్వాక్రా రుణం రూ.27 వేలు మాఫీ అయ్యింది.

– తలారి రామలక్ష్మి, జంగారెడ్డిగూడెం

కంది రైతుకు 'మద్దతు'కు మించి ధర

- రాష్ట్ర చరిత్రలో నేరుగా రైతుల నుంచి సేకరిస్తున్న ప్రభుత్వం
- మార్కెట్ రేటు ప్రకారం రైతుల నుంచి కొనుగోలు
- క్వింటా మద్దతు ధర రూ.7,000
- రాష్ట్ర ప్రభుత్వం రూ.9500 నుంచి రూ.10,000 వరకు చెల్లింపు
- గ్రామాల్లోని ఆర్బీకేల్లోనే కొనుగోలు
- శ్రీ సత్య సాయి, అనంతపురం, కర్నూలు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొనుగోలు
- 20 వేల టన్నులకుపైగా కందుల సేకరణకు సమాయత్తం
- వీటిని మిల్లింగ్ చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలోకి
- ప్రతినెలా వినియోగదారులకు కందిపప్పు సరఫరా
- గతంలో రేటు ఎంత ఉన్నా సబ్సిడీపై కిలో రూ.67కే అందించిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా కందులు కొనుగోలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. అదీ.. మద్దతు ధరకు మించి.. మార్కెట్ రేటుతో సమానంగా చెల్లిస్తోంది. దీంతో కంది రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యాన ఈ సీజన్‌లో దాదాపు 20వేల టన్నుల కందులు సేకరించనుంది. ఇప్పటికే అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొనుగోళ్లు ప్రారంభించింది. కేంద్రం క్వింటా కందుల మద్దతు ధర రూ.7 వేలుగా ప్రకటించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు మార్కెట్‌లో ఉన్న రేటుకే రూ. 9,500 నుంచి రూ.10 వేలు చెల్లించి కొంటోంది. రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది.

ఊర్లోనే కొన్నారు.. మూడు రోజుల్లో డబ్బు జమ చేశారు



నా పేరు చేజాల పెద్దరాజు. అనంతపురం జిల్లా ఉరవకొండ. కొంత సొంత భూమి, మరికొంత కౌలుకు తీసుకుని 27 ఎకరాల్లో కంది సాగు చేశాను. గతంలో పంట కోత పూర్తయిన తర్వాత బళ్లారి, రాయచూర్ మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్మేవాళ్లం. ఈ మార్కెట్లు మా ప్రాంతం నుంచి 50 నుంచి 120 కిలో మీటర్లకు పైగా దూరం ఉండటంతో రవాణాకు ఎక్కువ ఖర్చయ్యేది. ఈసారి రాష్ట్ర ప్రభుత్వమే మా ఊర్లో ఆర్బీకేలో కొనుగోలు కేంద్రం పెట్టింది. క్వింటాకు రూ.9,370 చొప్పున చెల్లించింది. సుమారు 80 క్వింటాళ్లు విక్రయించా. మూడు రోజుల్లోనే నాకు రూ.7 లక్షలకుపైగా నగదు జమైంది. ప్రభుత్వమే రవాణా, గోనె సంచులు సమకూర్చింది. ఒకప్పుడు మేము ఎంతో కష్టపడి మార్కెట్ వరకు తీసుకెళ్తే వచ్చే ధర ఇప్పుడు అధికారులు మా దగ్గరకే వచ్చి మరీ కొని, డబ్బులు జమ చేయడం సంతోషంగా ఉంది.

రైతుకు ఈ ఖర్చులూ మిగులు

ఇప్పటివరకు రైతులు కందులను మార్కెట్‌కు తీసుకువెళ్లి విక్రయించాల్సి వచ్చేది. ఇందుకోసం గోనె సంచులు, హమాలీలు, రవాణాకు (జీఎల్‌టీ) పెద్ద మొత్తంలో రైతుకు ఖర్చయ్యేది. రైతుకు ఈ బాధలన్నీ తప్పిస్తూ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే గ్రామాల్లోనే ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేస్తోంది. గోనె సంచులు, రవాణా, హమాలీ సౌకర్యాలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తోంది. దీంతో రైతుకు వ్యయప్రయాసలు తగ్గిపోయాయి. ఒకవేళ రైతులే సొంతంగా జీఎల్‌టీని సమకూర్చుకుంటే టన్నుకు రూ.746 అదనంగా వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది.

పొలం నుంచి పీడీఎస్‌లోకి

ప్రస్తుతం మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ.140కి పైగా ఉంది. పౌర సరఫరాల శాఖ రేషన్ లబ్ధిదారులకు సబ్సిడీపై కిలో రూ.67కే అందిస్తోంది. కిలో రూ.170కిపైగా ఉన్నప్పుడు కూడా ఇదే ధరకు ఇచ్చింది. ఇటీవల మార్కెట్‌లో కంది పప్పుకు డిమాండ్ పెరగడంతో భారీగా వెచ్చించి కొనాల్సిన పరిస్థితి. జాతీయ స్థాయి నోడల్ ఏజెన్సీ అయిన హైదరాబాద్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ అసోసియేషన్ (హాకా) వద్ద కూడా నిల్వలు లేకపోవడంతో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నేరుగా రైతుల నుంచే కొని, ప్రాసెసింగ్, మిల్లింగ్ చేసి రేషన్ లబ్ధిదారులకు ఇచ్చేందుకు పౌరసరఫరాల సంస్థ చర్యలు చేపట్టింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 2,500 టన్నులు కందులు సేకరించింది. ఇందులో 600 టన్నులకు పైగా కందిపప్పును ప్రాసెసింగ్, మిల్లింగ్ చేసి వినియోగదారులకు సరఫరా చేస్తోంది.


నిరంతరం సరఫరా చేసేలా



ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి మద్దతు ధరకు మించి ధర ఇచ్చి కందులు కొనడం ఇదే ప్రథమం. దీనివల్ల రైతుకు, రేషన్ లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుంది. స్థానికంగా పండించిన పంటను స్థానిక అవసరాలకు వినియోగిస్తే సమయం, అదనపు భారం తగ్గుతాయి. బయట మార్కెట్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉండదు. నిరంతరాయంగా వినియోగదారులకు పంపిణీ చేయొచ్చు.

– హెచ్.అరుణ్‌కుమార్, ఎక్స్‌అఫీషియో సెక్రటరీ, ఏపీ పౌరసరఫరాల శాఖ

మార్కెట్ రేటు ప్రకారమే..



ఈ సీజన్‌లో 20వేల టన్నులకు పైగా కందుల సేకరణపై దృష్టిపెట్టాం. పంట దిగుబడి ఎక్కువగా వచ్చే ప్రకాశం, పల్నాడు ప్రాంతాల్లో కొనుగోళ్లు వేగంగా ఉన్నాయి. ఈ–క్రాప్ ప్రామాణికంగా వాస్తవ రైతులకు మార్కెట్ రేటు ప్రకారం ధర ఇస్తున్నాం. జీఎల్టీ సైతం వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నాం.

– జి.వీరపాండియన్, ఎండీ, ఏపీ పౌరసరఫరాల సంస్థ



ఉరవకొండలో కందులు కొనుగోలు చేస్తున్న అధికారులు

మేం వచ్చాక మీ సంగతి తేలుస్తాం..

- మచిలీపట్నంలో పోలీసులపై రెచ్చిపోయిన టీడీపీ–జనసేన నేతలు
- ఎమ్మెల్యే పేర్ని నాని ఇంటి ముందు నుంచే ర్యాలీగా వెళ్తామని పట్టుపట్టిన రెండు పార్టీల శ్రేణులు
- వేరే రూటులో వెళ్లాలని సూచించిన పోలీసులపై దౌర్జన్యం

సాక్షి, మచిలీపట్నం: కనుచూపు మేరలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందనే ఆశలేదు.. దీంతో ఓటమి భయం.. అధికార పార్టీ గెలుపు సంకేతాలు టీడీపీ నేతలను పీడిస్తున్నాయి. ఏం చేయాలో తోచక అసహనంతో అరాచకాలకు పాల్పడుతున్నారు. చివరికి శాంతిభద్రతలను కాపాడే పోలీసులపైనా దౌర్జన్యానికి తెగబడుతున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘటనే ఇందుకు ఉదాహరణ. ఏం జరిగిందంటే.. ప్రజల్లో వైఎస్సార్సీపీ బలం రోజురోజుకు పెరుగుతుండడంతో మాజీమంత్రి, టీడీపీ నేత కొల్లు రవీంద్రలో అసహనం మొదలైంది. ఎలాగైనా ఉనికి చాటుకోవాలన్న ఉద్దేశంతో మచిలీపట్నంలోని పలు ప్రధాన వీధుల్లో శుక్రవారం రాత్రి లౌడ్ స్పీకర్లు, డీజే సౌండ్ సిస్టమ్స్‌తో ర్యాలీ నిర్వహించారు. రామానాయుడుపేటలోని ఎమ్మెల్యే పేర్ని నాని ఇంటి మీదుగా ఈ ర్యాలీని మళ్లించేందుకు టీడీపీ–జనసేన శ్రేణులు సిద్ధపడ్డాయి. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా వేరే రూటులో వెళ్లాలని పోలీసులు సూచించారు. కానీ, అందుకు వారు ఒప్పుకోకపోవడంతో పోలీసులు ర్యాలీని ఆపే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా రెచ్చిపోయిన ఆ రెండు పార్టీల నేతలు కేకలు వేస్తూ పోలీసులను తోసుకుంటూ ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేయడమేకాక పోలీసులతో వాగ్వాదానికి దిగారు. 'మమ్మల్నే ఆపుతారా? మా ర్యాలీని వెళ్లనీయరా? త్వరలో మా ప్రభుత్వం వస్తుంది.. అప్పుడు చెబుతాం మీ సంగతి' అంటూ పోలీసుల్ని హెచ్చరించారు. కానీ, పోలీసులు సంయమనంతో వ్యవహరించి వారిని వేరే రూట్లోకి మళ్లించారు. ఇక కొల్లు రవీంద్ర గతంలో కూడా ఇలాగే అనేకసార్లు పోలీసులపై విరుచుకుపడడంతోపాటు దురుసుగా వ్యవహరించారని స్థానికులు ఆరోపించారు. తాజాగా.. జరిగిన ఘటన కూడా ఆయన ఆండతోనే జరిగిందని వారు స్పష్టంచేస్తున్నారు. మరోవైపు.. ఈ ర్యాలీ ప్రజలను ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. పైగా శబ్ద కాలుష్యం, అనేక వీధుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో స్థానికులు తీవ్ర అసహనానికి గురయ్యారు.



పోలీసులతో గొడవపడుతున్న టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు



దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు అనుగ్రహించెను.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, **తిథి:** అమావాస్య ప.3.35 వరకు, తదుపరి ఫాల్గుణ శు.పాడ్యమి, **నక్షత్రం:** పూర్వాభాద్ర తె.3.48 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి ఉత్తరాభాద్ర, **వర్జ్యం:** ఉ.11.29 నుండి 12.57 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.33 నుండి 5.21 వరకు, **అమృతఘడియలు:** రా.8.20 నుండి 9.48 వరకు.

సూర్యోదయం : 6.17
సూర్యాస్తమయం : 6.04
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

రాహుల్ గాంధీ (కాంగ్రెస్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

భారత్ జోడో న్యాయ్ యాత్ర గుజరాత్‌లోకి ప్రవేశిస్తుండగా ఖర్గేజీ నుంచి నాకు ఫోన్ కాల్ వచ్చింది!

"రాహుల్ బాబూ! బాగున్నారా?" అని అడిగారు ఖర్గేజీ.

"ఖర్గేజీ! నేనిక్కడ కలిసిమెలసి జీవించడం లోని సౌభ్రాతృత్వాన్ని అనుభూతి చెందు తున్నాను..." అని చెప్పాను... నేను ఆల్రెడీ గుజరాత్‌కి రీచ్ అయ్యాను అనే అర్థంలో.


"ఓ... మేమంతా అనుకున్నట్లుగానే మీరు గుజరాత్‌లోకి ఎంటర్ అయిపోయారన్నమాట!" అన్నారాయన.

నేను నవ్వాను. "అయితే ఇది మీరొక్కరే అడిగిన ప్రశ్న కాదన్న మాట!" అన్నాను.

"అవును రాహుల్ బాబూ! అందరం కలిసి అడిగిన ప్రశ్న. సోనియాజీ, నేను, కేసీ వేణుగోపాల్, డీకే శివకుమార్, భూపేశ్ భగేల్, ఇంకా కొంతమందిమి ఢిల్లీలో కూర్చొని ఉండగా అడిగాం..." అన్నారు ఖర్గేజీ!

నేను మళ్లీ నవ్వాను.

"ఖర్గేజీ! నేను ఎప్పుడూ బాగానే కదా ఉంటాను. అయినా గుజరాత్ ఏమీ సింధ్



ప్రావిన్స్‌లోని కరాచీ కాదు. మోదీజీ ఏమీ మార్చి 4న ప్రమాణ స్వీకారం చేసిన పాక్ ప్రధాని కాదు. ప్రేమ యాత్రికుడికి ప్రేమే అతిథ్యంగా లభిస్తుంది. అది కరాచీ అయినా, గుజరాత్ అయినా..." అన్నాను.

ఖర్గేజీ నవ్వారు. "కానీ రాహుల్ బాబూ.. ఎలక్షన్ కమిషన్ మిమ్మల్ని... 'మోదీని ద్వేషించ వద్దు' అని ఆదేశించింది కానీ, 'మోదీని ప్రేమిం చండి' అని మిమ్మల్ని ప్రేరేపించలేదు కదా..." అన్నారు.

"ప్రేమ గొప్పతనం అదే ఖర్గేజీ! ఎలక్షన్ కమిషన్ అయినా సరే... 'ద్వేషించవద్దు' అని ఆదేశించగలదు తప్ప, 'ప్రేమించవద్దు' అని శాసించలేదు..." అన్నాను.

ఖర్గేజీ మౌనంగా ఉండిపోయారు!

"చెప్పండి ఖర్గేజీ! ఎందుకు ఫోన్ చేసినట్లు? ఎందుకు మీరంతా కలిసి ఢిల్లీలో కూర్చున్నట్లు?" అని అడిగాను.

"వయనాడ్ మీకు ఇష్టమేనా రాహుల్ బాబూ..?" అని అడిగారు ఖర్గేజీ.

"ఇష్టం లేకనేం ఖర్గేజీ! అక్కడి క్లయిమేట్ బాగుంటుంది కదా. లోకల్ స్ట్రీట్ ఫుడ్ కూడా యమ్మీగా ఉంటుంది..." అన్నాను.

"అది కాదు రాహుల్ బాబూ! లోక్‌సభకు మళ్లీ వయనాడ్ నుంచే కంటెస్ట్ చేయడం నీకు ఇష్టమే కదా అని?"

ఆ గొంతు మామ్‌ది!!

"లవ్యూ మామ్..." అన్నాను.

"బ్లెస్ యూ రాహుల్" అన్నారు మామ్.

వెంటనే ఖర్గేజీ లైన్ లోకి వచ్చారు.

"రాహుల్ బాబూ... మీరు వయనాడ్‌లో నిలబడితే కనుక మీ పైన స్వర్గీయ కె. కరుణాకరన్ కూతురు పద్మజను కంటెస్ట్ చేయించాలని బీజేపీ చూస్తోంది. వయనాడ్‌లో సీపీఐ ఆల్రెడీ ఎ.రాజా సతీమణి యానీని నిలబెట్టేసింది. పద్మజ ఇరవై ఏళ్ల తర్వాత మొన్న గురువారమే కాంగ్రెస్‌ను వదిలి బీజేపీలోకి వెళ్లారు కనుక ఆమె కాంగ్రెస్ కిందే లెక్క. యానీ సీపీఐలో సీనియర్ లీడర్ కనుక, సీపీఐ మన ఇండియా కూటమి మెంబర్ కనుక యానీ కూడా మనమ్మాయే...' అన్నారు!

నేను నవ్వాను.

"ఇద్దరూ మనవాళ్లే కనుక మనవాళ్ల మీద పోటీ చేయటం మీకు ఇష్టమేనా అని నన్ను అడుగుతున్నారా? లేక, ఇద్దరూ మహిళలే కనుక మనవైపు నుంచి మహిళను ఎవర్నైనా నిలబెడదాం అని నాకు చెబుతున్నారా ఖర్గేజీ?" అని అడిగాను.

ఖర్గేజీ నవ్వారు.

"అదే ఆలోచిస్తున్నాను రాహుల్ బాబూ..." అన్నారు.

"అదే అంటే ఏంటి ఖర్గేజీ" అన్నాను.

"అదే రాహుల్ బాబూ... మీకు చెప్పాలా, లేక మిమ్మల్ని అడగాలా అని..." అన్నారు ఖర్గేజీ!!

నేను నవ్వి ఊరుకున్నాను.

చెప్పాలో, అడగాలో ఆయనకు మాత్రం తెలియకుండా ఉంటుందా?

స్నేహం కాదు, దాసోహం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



ఇప్పుడున్న పరిస్థితులలో చంద్రబాబు స్నేహ హస్తాన్ని అందు కోవలసిన అవసరం బీజేపీకి ఉన్నదా? కామన్‌సెన్స్ ఉన్న వాళ్లె వరైనా లేదనే చెబుతారు. మూడోసారి కూడా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాబోతున్నదని సర్వేలన్నీ చెబుతున్నాయి. ఎన్డీఏకు సవాల్ విసరడం కోసం కాంగ్రెస్ పార్టీ కుట్టించుకున్న 'ఇండియా' బొంత ప్రతిపక్షాలకు స్ఫూర్తినివ్వలేక పోయింది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సమరశీలతను కోల్పోవడం బీజేపీకి అయాచిత వరంగా మారింది. ఈ పరిస్థితు లలో తనకు ఏమాత్రం బలం లేని ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకటి రెండు సీట్లు గెలిచి తీరవలసిన అవసరం బీజేపీకి లేదు.

ఈ ఎన్నికల్లో గెలవాల్సిన తక్షణ లక్ష్యంతోపాటు బీజేపీకి ఒక దీర్ఘకాలిక వ్యూహం కూడా ఉన్నది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ కాషాయ ధ్వజాన్ని రెపరెపలాడించడం కోసం అది వ్యూహాన్ని రూపొందించుకున్నది. ఇది బహిరంగ రహస్యం. తెలుగు రాష్ట్రా లకు సంబంధించినంత వరకు బీజేపీ తొలి టార్గెట్ తెలంగాణ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గురి తప్పినా 14 శాతం ఓట్లను సమీకరించుకోగలిగింది. గెలిచే అవకాశాలున్నాయన్న వాతావర ణాన్ని ఎన్నికల ముందు సృష్టించగలిగి ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓట్ల శాతం రెట్టింపు అయి వుండేదన్న అంచనా ఆ పార్టీకి ఉన్నది. ఈ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధిస్తామన్న అంచనాతో ఆ పార్టీ శ్రేణులున్నాయి. రాజకీయ పరిశీలకుల అభి ప్రాయాలు కూడా ఈ అంచనాకు అనుగుణంగానే ఉన్నాయి.

తెలంగాణ ఏక్‌నాథ్ షిండే ఎవరో త్వరలోనే తేలిపోతుందని ఇటీవల లక్ష్మణ్ వంటి సీనియర్ బీజేపీ నేతలు కూడా వ్యాఖ్యా నిస్తున్నారు. శివసేనలోని మెజారిటీ ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకొని బీజేపీ సహకారంతో గద్దెనెక్కిన మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండే ఎపిసోడ్‌ను ఈ నాయకుల మాటలు గుర్తు చేస్తున్నాయి. మహారాష్ట్ర ప్రయోగాన్ని తెలంగాణలోనూ రిపీట్ చేయగలిగితే బీజేపీ తన లక్ష్యాన్ని దాదాపుగా చేరు కున్నట్టే! తెలంగాణ షిండేకు పార్టీ తీర్థప్రసాదాలను ఇవ్వడం ఆ తర్వాత ఒక లాంఛనం మాత్రమే!

లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 8 సీట్లు బీజేపీ ఖాతాలో పడితే షిండే ప్రయోగం ప్రారంభం కావచ్చన్న అభిప్రాయం బలపడు తున్నది. ఈ ప్రయోగం విజయవంతం కావాలంటే బీజేపీకి తన సహకారం అవసరమనే ఒక ప్రతిపాదన చంద్రబాబు ద్వారా ఆ పార్టీ పెద్దలకు చేరింది. ఆ తర్వాతనే ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుల కథ ముందుకు కదిలింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలహీన పడి, బీజేపీ బలం పుంజుకుంటే ముందుగా ముప్పు ముంచు కొచ్చేది కాంగ్రెస్‌కే! తెలంగాణ భవన్‌లో స్విచాఫ్ చేస్తే గాంధీ భవన్‌లో చీకటి కమ్ముతుందన్నమాట!!

తెలంగాణలో ఏక్‌నాథ్ ఎఫెక్టూ, ఆంధ్రప్రదేశ్‌లో పొత్తు లకూ ఏమిటి లంకె? చంద్రబాబుకు బీజేపీ చేయగలిగిన ప్రత్యుపకారమేమిటి? బీజేపీ జతగూడితే చంద్రబాబు ఏపీలో గెలుస్తాడా? ఇటువంటి ప్రశ్నలు సహజంగా తలెత్తుతాయి. కేంద్రంలో ఎన్డీఏ కూటమి తిరిగి అధికారంలోకి రావడానికి తొంభై శాతం అవకాశాలున్నాయనుకుంటే ఏపీలో జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి నూరు శాతం అవకా శాలున్నాయి. దేశవ్యాప్తంగా బీజేపీకి 40 శాతం ఓటర్ల మద్దతు కనిపిస్తుంటే, ఏపీలో వైసీపీకి 50 శాతానికి పైగా ఓటర్ల మద్దతు కనిపిస్తున్నది. డజన్‌కు పైగా జాతీయస్థాయి సర్వేలు దాదాపుగా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాయి. బీజేపీకి ఈ విషయంపై స్పష్టమైన అవగాహన ఉన్నది. కానీ చంద్రబాబుకు బీజేపీతో పొత్తు ప్రాణావసరం. ఆయనకది జీవన్మరణ సమస్య.

ఎన్డీఏ కూటమి తరఫున 400 సీట్లు, 50 శాతం ఓట్లు సంపా దించి రికార్డు సృష్టించాలని బీజేపీ పెద్దలు కలలు కంటున్నారు. గడచిన ఎన్నికల్లో ఎన్డీఏకి 45 శాతం ఓట్లు లభించాయి. 1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం ఏర్పడిన సానుభూతి ప్రభం జనంలో కాంగ్రెస్ పార్టీ 414 సీట్లు గెలిచింది. 49 శాతం ఓట్లకే పరిమితమైంది. ఎన్డీఏ కూటమి ఆ రికార్డుపై కన్నేసింది. అందు కోసం కలసిరాగల ప్రతి రాజకీయ పక్షాన్నీ తన దొడ్లో కట్టేసుకుం టున్న పరిణామాలు చూస్తూనే ఉన్నాము. చంద్రబాబు విజ్ఞప్తిని మన్నించడానికి అది ఒక కారణం కావచ్చు.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు మరో ప్రత్యా మ్నాయం కూడా బీజేపీకి లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సఖ్యంగా ఉండే వైఖరిని జగన్‌మోహన్‌రెడ్డి అవలం బిస్తున్నప్పటికీ, సైద్ధాంతికంగా బీజేపీ భావజాలానికి, రాజకీయ కూటమికి దూరంగానే ఉంటున్నారు. రాజకీయ – సైద్ధాంతిక విభేదాలున్నప్పటికీ కేంద్రంతో సఖ్యంగా ఉండే వైఖరిని ఎంజీ రామచంద్రన్ నుంచి నవీన్ పట్నాయక్ వరకు పలువురు ముఖ్య

> లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కనీసం 8 సీట్లు బీజేపీ ఖాతాలో పడితే ఏక్‌నాథ్ షిండే ప్రయోగం ప్రారంభం కావచ్చన్న అభిప్రాయం బలపడుతున్నది. ఈ ప్రయోగం విజయవంతం కావాలంటే బీజేపీకి తన సహకారం అవసరమనే ఒక ప్రతిపాదన చంద్రబాబు ద్వారా ఆ పార్టీ పెద్దలకు చేరింది. ఆ తర్వాతనే ఏపీలో పొత్తుల కథ ముందుకు కదిలింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ బలహీనపడి, బీజేపీ బలం పుంజుకుంటే ముందుగా ముప్పు ముంచు కొచ్చేది కాంగ్రెస్‌కే! తెలంగాణ భవన్‌లో స్విచాఫ్ చేస్తే గాంధీ భవన్‌లో చీకటి కమ్ముతుందన్నమాట!!
>
> తెలంగాణలో ఏక్‌నాథ్ ఎఫెక్టూ, ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులకూ ఏమిటి లంకె? చంద్రబాబుకు బీజేపీ చేయ గలిగిన ప్రత్యుపకారమేమిటి? బీజేపీ జతగూడితే చంద్ర బాబు ఏపీలో గెలుస్తాడా? ఇటువంటి ప్రశ్నలు సహ జంగా తలెత్తుతాయి. కేంద్రంలో ఎన్డీఏ కూటమి తిరిగి అధికారంలోకి రావడానికి తొంభై శాతం అవకాశాలు న్నాయనుకుంటే ఏపీలో జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారం లోకి రావడానికి నూరు శాతం అవకాశాలున్నాయి. దేశ వ్యాప్తంగా బీజేపీకి 40 శాతం ఓటర్ల మద్దతు కనిపి స్తుంటే, ఏపీలో వైసీపీకి 50 శాతానికి పైగా ఓటర్ల మద్దతు కనిపిస్తున్నది. డజన్‌కు పైగా జాతీయస్థాయి సర్వేలు దాదాపుగా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాయి. బీజేపీకి ఈ విషయంపై స్పష్టమైన అవగాహన ఉన్నది. కానీ చంద్రబాబుకు బీజేపీతో పొత్తు ప్రాణావసరం. ఆయనకది జీవన్మరణ సమస్య.

మంత్రులు అవలంబించి వారి రాష్ట్రాల ప్రయోజ నాలను కాపాడుకొచ్చారు. ఏపీ సీఎం జగన్‌దీ అదే వైఖరి. టీడీపీ వినతిని బీజేపీ నాయకత్వం అంగీకరించడానికి ఇది కూడా ఒక కారణం కావచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ దీర్ఘకాలిక వ్యూహం ఫలించాలంటే వైసీపీ, టీడీపీల్లో ఏదో ఒక పార్టీ క్షీణించాలి. ఆ ఖాళీని మాత్రమే బీజేపీ ఆక్రమించగలదు. సాపేక్షంగా వైసీపీ యువ పార్టీ. పన్నెం డేళ్ల వయసు. ఎదిగే దశ. యాభైశాతం ఓటుతో బలంగా ఉన్నది. పైగా అధికారంలో ఉన్నది. టీడీపీ అధినేతతో పోల్చితే వైసీపీ అధినేత వయసు పాతికేళ్లు తక్కువ. పాలనా సంస్కరణలు అమలు చేస్తూ, సామాజిక విప్లవాలను ఆవిష్కరిస్తూ, సరికొత్త శక్తులను పార్టీ నిర్మాణంలోకి సమీకరించుకున్నది. ఇప్పుడు మండే నెత్తురుతో ఆ పార్టీ ఇంజన్ నడుస్తున్నది. ఇందుకు భిన్నంగా టీడీపీ పరిస్థితి కనిపిస్తున్నది. చంద్రబాబుకు వృద్ధాప్యం మీదపడింది. ఉపన్యాసాల్లో ఒక మాటకు బదులు మరో మాట చెబుతున్నారు. పార్టీలోకి కొత్త తరం రావడం లేదు. వచ్చినా ఒక సామాజిక వర్గం నుంచే వస్తున్నారు.

పార్టీ నాయకత్వం బాగా బలహీనపడింది. అధినేత సొంత కొడుకుతో పాటు, బావమరిది కూడా అప్రయోజకులుగా ముద్ర పడ్డారు. ఆ కారణంగానే బాబు జైల్లో పడ్డప్పుడు అసలు వారస లకంటే పవన్ కల్యాణ్ ఎక్కువ వీరంగం వేశారు. పార్టీ క్షీణ దశతో పాటు చంద్రబాబుపై వస్తున్న అవినీతి ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. చంద్రబాబు పార్టీని గుప్పెట్లోకి తీసుకొని నెమ్మదిగా దాని స్థానాన్ని ఆక్రమించే ప్రయత్నాలు బీజేపీ చేయవచ్చు. గతంలో పలుమార్లు అవకాశ వాద పొత్తులతో బీజేపీని దగ్గరకు తీసుకొని, దాన్ని ఎదగనీయ కుండా బాబు నిర్వీర్యం చేశాడు. ఇప్పుడు దానికి బీజేపీ ప్రతీ కారం తీర్చుకోవచ్చు. ఈసారి చంద్రబాబుకు బీజేపీతో పొత్తు ధృతరాష్ట్ర కౌగిలి కాబోతున్నది.

ఏదో అద్భుతం జరగకపోతుందా? ఈ ఒక్కసారికి సూర్యుడు పడమటి కొండపై ఉదయించకపోతాడా? అనే ఆశ చంద్రబాబు, రామోజీ అండ్ గ్యాంగ్‌లో మిణుకుమిణుకుమం టున్నది. వారు తప్ప వివేకవంతులెవరూ ఈసారి జగన్‌మోహన్ రెడ్డి ఓడిపోతాడని భావించడం లేదు. సర్వేలు మాత్రమే కాదు. క్షేత్ర వాస్తవికత కూడా అందుకు భిన్నంగా లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని పెత్తందారీ పోకడల కీళ్లు విరిచిన నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి. ఫలితంగా బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున రాజకీయ స్రవంతిలోకి ప్రవేశిస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు వరసగా మూడుసార్లు జగన్ సభలకు లక్షోప లక్షలుగా జనం హాజరయ్యారు. నేడు నాలుగో సభ పోటెత్తు తున్నది. రాజకీయ సభలకు ఈ స్థాయిలో జనం హోరెత్తడం వర్త మాన భారతంలో ఇంకెక్కడా మనకు కనిపించదు. వచ్చే ఎన్ని కల్లో జగన్ ప్రభంజనానికి ఇంతకంటే రుజువేమి కావాలి?

మరోసారి అధికారం దూరం కాబోతున్నదన్న ఏడుపే కాదు, చేసిన పాపాలు శాపాలై కేసుల రూపంలో వెంటాడ బోతున్నాయన్న భయం బాబు, రామోజీలను నిద్రపోనీయడం లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో అరెస్టయిన బాబు ఇప్పుడు బెయిల్‌పై బయటకొచ్చారు. 'ముసలివాణ్ణి, ఆరోగ్యం బాగాలేదు, దయచూడండ'ని కోర్టువారిని బతిమాలు కొని బయటకొచ్చి తిరుగుతున్నారు. అమరావతి ప్రాంతాల ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 1500 ఎకరాల అసైన్ భూమిని కొల్లగొట్టిన కేసు తలపై వేలాడుతున్నది. ఇన్నర్ రింగ్ రోడ్డును స్వప్రయోజనాల కోసం అష్టవంకర్లు తిప్పిన కేసు. నిబంధనలను అటకెక్కించి ఫైబర్‌నెట్‌ను బినామీకి అంటగట్టిన కేసు. చేలాగాళ్ల డిస్టిలరీలకు అడ్డగోలు అనుమతులిచ్చిన కేసు. ఇసుక కుంభకోణంలో పదివేల కోట్లు దోచేసిన కేసు... ఇలా వరుసగా అనేకం చంద్రబాబును వెన్నాడుతున్నాయి.

ప్రతి కేసులోనూ చంద్రబాబు మీద పలు సెక్షన్లు నమోద య్యాయి. వాటిలో సీఆర్‌పీసీ 409 సెక్షన్ కింద నేరం రుజువైతే ప్రతి కేసులోనూ యావజ్జీవ కారాగార శిక్ష పడుతుంది. అవినీతి నిరోధక చట్టం 13 (2) రెడ్ విత్ 13 (1) సీ, డీ సెక్షన్ల కింద నేరం రుజువైతే ఒక్కో కేసులో పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నది. 17ఏ సెక్షన్ సాయంతో తప్పించుకోవాలనే చంద్ర బాబు ఎత్తు పారలేదు. ఆ సెక్షన్ చంద్రబాబుకు వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే స్పష్టం చేసింది. చంద్రబాబు మీద నమోదు చేసిన అభియోగాలకు స్పష్టమైన ఆధారాలు న్నాయని విజయవాడ ఏసీబీ న్యాయస్థానం అభిప్రాయపడి రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఆధారాలున్నందువలన కేసు కొట్టి వేయడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు కూడా పేర్కొ న్నది. బాబుకు యావజ్జీవ కారాగార శిక్ష తప్పదు. హరిహర బ్రహ్మాదులొచ్చినా ఆపలేరు. కానీ బీజేపీ వాళ్లు ఆపగలరని చంద్రబాబు దింపుడుకళ్లం ఆశ. అందుకే వారి ముందు సాగిలపడ్డారు. ఇప్పుడు నడుస్తున్న కేసులే దడ పుట్టిస్తుంటే ముగిసిపోయిందనుకున్న ఐఎమ్‌జీ కేసు ముందు కొచ్చింది. సీబీఐ దర్యాప్తుకు మీరు ఆదేశిస్తారా? మమ్మల్ని ఆదే శించమంటారా అని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయస్థానం ప్రశ్నించడం బాబు క్యాంపులో గుబులు రేకెత్తిస్తున్నది. ఒకవేళ దర్యాప్తుకు ఆదేశిస్తే అచ్చం అలాంటిదే సింగపూర్ ప్రైవేట్ కంపె నీలతో సీఆర్‌డీఏ కుదుర్చుకున్న స్టార్టప్ ఏరియా కుంభకోణం తెరమీదికొస్తుంది. దాని మీద విచారణ తప్పదు.

> గత మూడు రోజులుగా యెల్లో మీడియాలో కామెడీ షో నడుస్తున్నది. చివరి రోజు స్వయంగా చంద్రబాబే టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆ షోను కొనసాగించారు. 'బాబ్బాబూ! మాక్కొంచెం ఎక్కువ సీట్లు దానం చెయ్యవా ప్లీజ్...!' అని అమిత్ షా, నడ్డాలు బతిమాలుకున్నారట. 'ఛస్తే కుదరదు, ఇచ్చింది తీసుకోండి, ఎక్కువ సీట్లిస్తే మీరు గెలవరని బాబు గట్టిగా చెప్పారట! అంతే గాకుండా అనేక జాతీయ, అంతర్జాతీయ పరిణామా లను వారికి వివరించారట. ఆర్థికశాస్త్రాన్ని వారికి బోధిం చారట. చివరికి రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ పొత్తును కుదుర్చుకుంటున్నట్టుగా వివరించి షా, నడ్డాల కళ్లు తెరి పించారట! బాబు విషయ పరిజ్ఞానానికి వారు అబ్బుర పడిపోయారట. చివరికి బీజేపీ, జనసేనలకు కలిసి 8+30 సీట్లను బాబు అనుగ్రహించడంతో వారు సంతృప్తి చెందారట!
>
> అమావాస్య తర్వాత సీట్ల పంపకాలను అధికారి కంగా ప్రకటిస్తారట! ఆ తర్వాత మన యెల్లో మీడియా బాబు విజయోత్సవాలు పేరుతో వారోత్సవాలు నిర్వహి స్తుంది. జయజయ మహావీర మహాధీర ధౌరేయ....... వంటి గద్యాలను రోజుకొకటి చొప్పున వినవలసి రావచ్చు. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్‌లో పోటీ చేసే సీట్ల సంఖ్యపై బీజేపీ వారికి పెద్దగా ఆసక్తి లేదు. ఒక్క సీటు కూడా తాము గెలవబోవడం లేదనే విషయం వారికి స్పష్టంగా తెలుసు. వారి దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఒకటి రెండు సీట్లు కాదు. మొత్తం పార్టీయే వాతాపి జీర్ణం. రాజకీయ చరమాంకంలో కూడా చంద్రబాబు అండ్ కో ప్రదర్శిస్తున్న అతిశయాన్ని చూస్తే మాత్రం దిగ్భ్రాంతి కలుగుతున్నది. తాను కేసుల నుంచి బయట పడేందుకు కాళ్ల మీద పడి పొత్తు కుదుర్చుకున్నారని లోకమంతా తెలుసు. కానీ దానికి 'రాష్ట్ర ప్రయోజనాల కోసం' అనే ముసుగు వేయడం, దాన్ని యెల్లో మీడియా విస్తృతంగా ప్రచారంలో పెట్టడం మాత్రం ఏవగింపు కలిగిస్తున్నది.

గత మూడు రోజులుగా యెల్లో మీడియాలో కామెడీ షో నడుస్తున్నది. చివరి రోజు స్వయంగా చంద్రబాబే టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆ షోను కొనసాగించారు. 'బాబ్బాబూ! మాక్కొంచెం ఎక్కువ సీట్లు దానం చెయ్యవా ప్లీజ్...!' అని అమిత్ షా, నడ్డాలు బతిమాలుకున్నారట. 'ఛస్తే కుదరదు, ఇచ్చింది తీసు కోండి, ఎక్కువ సీట్లిస్తే మీరు గెలవర'ని బాబు గట్టిగా చెప్పా రట! అంతేగాకుండా అనేక జాతీయ, అంతర్జాతీయ పరిణామా లను వారికి వివరించారట. ఆర్థికశాస్త్రాన్ని వారికి బోధించారట. చివరికి రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ పొత్తును కుదుర్చుకుం టున్నట్టుగా వివరించి షా, నడ్డాల కళ్లు తెరిపించారట! బాబు విషయ పరిజ్ఞానానికి వారు అబ్బురపడిపోయారట. చివరికి బీజేపీ, జనసేనలకు కలిసి 8+30 సీట్లను బాబు అనుగ్రహించ డంతో వారు సంతృప్తి చెందారట!

అమావాస్య తర్వాత సీట్ల పంపకాలను అధికారికంగా ప్రకటిస్తారట! ఆ తర్వాత మన యెల్లో మీడియా బాబు విజయో త్సవాలు పేరుతో వారోత్సవాలు నిర్వహిస్తుంది. జయజయ మహావీర మహాధీర ధౌరేయ....... వంటి గద్యాలను రోజుకొకటి చొప్పున వినవలసి రావచ్చు. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్‌లో పోటీ చేసే సీట్ల సంఖ్యపై బీజేపీ వారికి పెద్దగా ఆసక్తి లేదు. ఒక్క సీటు కూడా తాము గెలవబోవడం లేదనే విషయం వారికి స్పష్టంగా తెలుసు. వారి దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఒకటి రెండు సీట్లు కాదు. మొత్తం పార్టీయే వాతాపి జీర్ణం. రాజకీయ చరమాం కంలో కూడా చంద్రబాబు అండ్ కో ప్రదర్శిస్తున్న అతిశయాన్ని చూస్తే మాత్రం దిగ్భ్రాంతి కలుగుతున్నది. తాను కేసుల నుంచి బయటపడేందుకు కాళ్ల మీద పడి పొత్తు కుదుర్చుకున్నారని లోక మంతా తెలుసు. కానీ దానికి 'రాష్ట్ర ప్రయోజనాల కోసం' అనే ముసుగు వేయడం, దాన్ని యెల్లో మీడియా విస్తృతంగా ప్రచా రంలో పెట్టడం మాత్రం ఏవగింపు కలిగిస్తున్నది. చంద్ర బాబుకు, రామోజీకి పడిసెం పడితే తెలుగు ప్రజలంతా తుమ్మా లన్నట్టుంది ఈ వ్యవహారం!

vardhelli1959@gmail.com

కూటమి నిజంగా బలహీన పడిందా?

ఇండియా కూటమి చీలిపోయిందంటూ ఇటీవల ప్రభుత్వ అనుకూల మీడియా తరచూ ప్రచారం చేస్తున్న విషయం అందరికీ విదితమే. ఇకపోతే ప్రధాని మోదీ ఇటీవల బీజేపీ వివిధ రాష్ట్రాల ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతూ ఈసారి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలను కలుపు కొని 400 సీట్లు గెలుస్తామని ఘంటాపథంగా చెప్పారు. దీన్నే ప్రామాణికంగా తీసుకొన్న వివిధ స్థాయిల్లోని బీజేపీ నాయకులూ బహుళ ప్రచారంలో పెట్టారు. అంతే కాకుండా జాతీయ స్థాయిలో మీడియా 'ఇండియా' కూటమి బలహీన పడిందంటూ బహుళ ప్రచారం చేస్తోంది. కానీ వాస్తవ పరిస్థితులు ఇందుకు కొంత భిన్నంగా ఉన్నాయి.

ఇటీవలనే ఉత్తరప్రదేశ్‌లో సమాజ్ వాదీ పార్టీ–కాంగ్రెస్ పొత్తు కుదుర్చుకున్నాయి. ఇక్కడ మొత్తం 80 పార్లమెంట్ స్థానాలు ఉండగా బీజేపీ గత ఎన్నికల్లో 62 స్థానాలు గెలుచుకుంది. ఇప్పుడు అక్కడ గతంలో గెలుచుకున్నన్ని స్థానాలు సంపాదించడం కష్టమని అంచనా. గతంలో సమాజ్ వాదీ పార్టీ, కాంగ్రెస్ విడివిడిగా పోటీ చేశాయి. అప్పుడు సున్నితమైన పుల్వామా అంశం తెరపైకి వచ్చి ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపాయి. కాబట్టి బీజేపీకి ఎక్కువ సీట్లు వచ్చాయి. అంతేకాకుండా ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల పేపర్లు లీక్ కావటంతో యోగి ప్రభుత్వం ఆ పరీక్షలను రద్దుచేసి మళ్లీ నిర్వహిస్తానని ప్రకటించింది. దీంతో యాభై లక్షలమంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఈ ప్రభావం రానున్న ఎన్నికలపై పడనుందని అంటున్నారు. అక్కడ ముఖ్యమంత్రి యోగి క్షత్రియ కులానికి చెందినవాడు. బ్రాహ్మణుల్లో తమకు యోగి ప్రభుత్వంలో సరియైన ప్రాతినిధ్యం లేదనే భావన ఉండటంతో ఈసారి ఆయనకు వ్యతిరేకంగా వారు పనిచేయవచ్చు. ఇక ఎన్డీయేలో భాగస్వామి అయిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తరచూ కూటములు మార టంతో ఆయన పలుకుబడి కుర్మీలలో బాగా తగ్గింది. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొంటే గతంలో బీజేపీకి వచ్చినన్ని సీట్లు ఈసారి రావనేది రాజకీయ పరి శీలకుల భావన. ఈ సీట్లలో చాలావాటిని 'ఇండియా' కూటమే గెలుచుకుంటుందంటున్నారు.

ఇక బిహార్ విషయాని కొద్దాం. ముఖ్యమంత్రి నితీశ్



పిల్లిమొగ్గలతో మొత్తం ఎన్డీయే మీదే అక్కడి ఓటర్లలో వ్యతి రేకత బాగా ఏర్పడింది. ఇక్కడ ఈసారి లాలూప్రసాద్ పార్టీ ఆర్జేడీ బలం పుంజుకొంది. దీనికితోడు కాంగ్రెస్, కమ్యూ నిస్టులు ఈసారి అక్కడ కలిసి పోటీచేయాలనుకుంటు న్నారు. ఇది 'ఇండియా' కూటమికి ప్రయోజనం కలిగే అంశం. ఇక బెంగాల్‌లో మమతా ఒంటరి పోరేనంటోంది. అక్కడ త్రిముఖ పోటీ ఉండటంతో ప్రభుత్వ ఓట్లు చీలి టీఎంసీకి లబ్ధి చేకూరే అవకాశాలున్నాయి. రాజస్థాన్‌లో వసుంధరా రాజే తనను ముఖ్యమంత్రిగా చేయనందుకు రగిలిపోతోంది. ఆమె ఈసారి చురుగ్గా పనిచేయకపోవచ్చు.

ఇక ఈశాన్యరాష్ట్రాలలో ఈసారి మణిపూర్ గొడవలు బీజేపీకి నష్టం చేకూర్చనున్నాయి. హిమాచల్‌లో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం 'ఇండియా' కూటమికి అను కూలాంశం. కాంగ్రెస్–ఆప్ పొత్తు కుదుర్చుకున్నాయి కాబట్టి ఢిల్లీ, గోవా, గుజరాత్, హర్యానాలలో ఇండియా కూటమి మెరుగయ్యే అవకాశాలున్నాయి. మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను చీల్చి బీజేపీ చేసిన రాజకీయాలు ఓటర్ల మనో ఫలకాలపై వ్యతిరేక ముద్ర వేసిందనే చెప్పాలి.

ఇక దక్షిణాదిలో... కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, గత బీజేపీ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలు బీజేపీ అవకాశాలను దెబ్బతీస్తున్నాయి. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎన్డీయే ఖాతా తెరిచేది గగనమే. తెలంగాణలో గతంలో 4 స్థానాలు గెల వగా ఇప్పుడు వాటిని నిలబెట్టుకొని, మరిన్ని స్థానాలు కైవసం చేసుకోగలదా అన్నది చూడాలి.

బీజేపీ రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ ప్రజాబాహు ళ్యంలోకి బాగా వెళ్లిందనీ, ఈసారి అదే అంశం బీజేపీకి అనుకూలాంశం అవుతుందని విశ్లేషకులు అంటున్నారు. రాహుల్ 'భారత్ జోడో న్యాయ యాత్ర'కు ఉత్తర భారతంలో విశేష ప్రజాదరణ లభిస్తున్నందున బీజేపీకి అది అననుకూల అంశమే అవుతుంది.

పైన పేర్కొన్న అనేక కారణాల వల్ల గత పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన స్థానాల కంటే 2024 ఎన్నికల్లో బీజేపీకి సీట్లు తగ్గవచ్చని రాజకీయ పరిశీలకుల అంచనా. అందుకే, ఆ పార్టీ తమ 'టార్గెట్ 400' అంటూనే, వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పార్టీలతో పొత్తుకు దిగుతోందని విశ్లేషణ.

– డా౹౹ కె. సుధాకర్ రెడ్డి,
రిటైర్డ్ లెక్చరర్ ౹ 89850 37713

ఇన్ బాక్స్

లౌకికవాదాన్ని కాపాడుదాం!

త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో మనువాద శక్తులు గెలిస్తే మను స్మృతి మళ్లీ బుసలు కొడుతుంది. బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతుంది. లౌకికవాదం మంటగలుస్తుంది. అందుకే ప్రజలను జాగృతులను చేయడానికి సీపీఐ (ఎమ్ఎల్) రెడ్ స్టార్ నేడు (మార్చి 10న) నాగపూర్‌లో అఖిల భారత ఫాసిస్టు వ్యతిరేక ప్రజాసదస్సు నిర్వహిస్తోంది.

హిందూవాద శక్తుల పట్ల దేశ ప్రజలకు కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. ఉదాహ రణకు, 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా పేదరికం, ఆకలి, నిరు ద్యోగం, ద్రవ్యోల్బణం గత 10 సంవత్సరాలలో ఎందుకు పెరిగి పోయాయని దేశ ప్రజలు అడుగుతున్నారు. దేశంలోని సామాన్య శ్రామిక ప్రజలు కరోనా కాలంలో ఎలాంటి ఉపశమనం లేకుండా వీధుల్లో పురుగులలాగా చనిపోతుంటే, కార్పొరేట్ల బ్యాంక్ బ్యాలెన్సులు ఎందుకు పెరిగాయి. ఈ ప్రశ్నలకు జవాబులు తెలుసుకునే హక్కు ప్రజలకు లేదా? రైతులు, యువకులు, మహిళల సంక్షేమం గురించి మాట్లాడే బీజేపీ ప్రభుత్వం... తిండి, బట్టలు, నివాసం వంటి సమస్యలపై పోరాడుతున్న రైతులు, కూలీలు, దళితులు, గిరిజనులు, విద్యార్థులు, మహిళలు, మైనార్టీల పట్ల ప్రత్యేకించి ముస్లింల పట్ల ఎందుకు వివక్షగా వ్యవహరిస్తోంది? ప్రజాస్వామ్య ఉద్యమానికి చెందిన వ్యక్తులను దేశద్రోహం పేరుతో తప్పుడు ఆరోపణలు చేసి జైలులో ఎందుకు పెడుతోంది? భావ ప్రకటనా స్వేచ్ఛ, జర్నలి స్టుల భద్రత విషయంలో భారతదేశం ప్రపంచంలోనే చివరి స్థానంలో ఉంది, ఎందుకు?

మొత్తమ్మీద చూస్తే స్వాతంత్ర్య పోరాట వారసత్వం నుంచి సంక్రమించిన విలువలు అంతరించిపోతున్నాయి. చరిత్రలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి తొత్తు లుగా, తొత్తులుగా పనిచేసిన వారి పాలనలో దేశంలోని సామాన్య ప్రజలు మూలుగుతున్నారు. ఇలాంటి ఉక్కిరి బిక్కిరి పరిస్థితిలో, ప్రజాస్వామ్యం, శాంతి, రాజ్యాంగం, రిజర్వేషన్, లౌకికవాదం కోసం నిర్వహిస్తున్న అఖిల భారత ఫాసిస్ట్ వ్యతిరేక ప్రజాసదస్సును విజయవంతం చేయాలి.

– మన్నవ హరిప్రసాద్,
సీపీఐ (ఎమ్ఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు

వైభవంగా ఆది దంపతుల రథోత్సవం



వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): విజయవాడ వన్‌టౌన్ కెనాల్‌రోడ్డులో శనివారం రాత్రి ఆదిదంపతుల రథోత్సవం వైభవంగా సాగింది. శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయం, పాత శివాలయం, బుద్దవారి గుడి నుంచి శ్రీపార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో రథం సెంటర్‌కు తీసుకొచ్చారు. అక్కడ నుంచి ప్రారంభమైన రథోత్సవం వినాయకుడి గుడి వరకు కొనసాగింది.



శ్రీశైలం టెంపుల్: శ్రీశైలం మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆది దంపతుల రథోత్సవం నేత్రానందభరితంగా సాగింది. తొలుత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగాధర మండపం వద్దకు పల్లకీలో మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు. రథోత్సవానికి ముందు ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై ఆశీనులను చేసి ప్రత్యేక హారతులిచ్చారు. అశేష భక్తజనం శివనామ స్మరణ మధ్య ఆలయ పుర వీధుల్లో రథోత్సవం కనుల పండువగా సాగింది. అనంతరం స్వామి, అమ్మవార్లకు ఆలయ పుష్కరిణి వద్ద నిర్వహించిన తెప్పోత్సవం వైభవగా సాగింది.

రేణిగుంట(తిరుపతి జిల్లా): చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని రథోత్సవం వైభవంగా సాగింది. తొలుత శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఈవో నాగేశ్వరరావు రథం లాగి రథోత్సవ వేడుకను ప్రారంభించారు. స్వామి, అమ్మవారు వేర్వేరు రథాలపై పుర వీధుల్లో విహరించారు.



మరోవైపు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాత్రి కోనేరు వద్ద తెప్పోత్సవం వైభవంగా జరిగింది. అంతకుముందు తెల్లవారుజామున లింగోద్భవ దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామి,అమ్మవార్లను నిజరూప దర్శనం చేసుకున్నారు.

ధైవ సన్నిధిలో సుప్రీం, హైకోర్టు న్యాయమూర్తులు

శ్రీశైలం టెంపుల్/చంద్రగిరి(తిరుచానూరు)/పగిడ్యాల/చంద్రగిరి(తిరుపతి జిల్లా)/బిట్రగుంట: శ్రీశైలం శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా దంపతులు శనివారం దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ రాజగోపురం వద్ద జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈవో డి.పెద్దిరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జునస్వామిని, భ్రమరాంబాదేవిని జస్టిస్ సందీప్ మెహతా దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆశీర్వచన మండపంలో న్యాయమూర్తి దంపతులకు వేదపండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు స్వామి వారి శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా దంపతులకు జ్ఞాపికను అందిస్తున్న అధికారులు

అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ కుటుంబ సభ్యులతో కలసి శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ ఏఈవో రమేష్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద మొక్కుకున్నారు. అనంతరం అమ్మవారిని కుంకుమార్చన సేవలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు ప్రసాదాలను అందజేశారు.



శైవక్షేత్రాల్లో జస్టిస్ హరినాథరెడ్డి ప్రత్యేక పూజలు

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలోని తూర్పు, పడమర ప్రాతకోట గ్రామాల్లోని శ్రీగంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి ఆలయం, నందీశ్వరాలయం, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నూనేపల్లి హరినాథరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రాల్లో ఈ ఆలయాలు కూడా ఉండడం సంతోషదాయకమని జస్టిస్ హరినాథరెడ్డి పేర్కొన్నారు. తూర్పు ప్రాతకోట న్యాయమూర్తి స్వగ్రామం కావడం విశేషం.



కల్యాణ వెంకన్న సేవలో జస్టిస్ మల్లికార్జునరావు

శ్రీనివాస మంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి మూలమూర్తిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు ప్రసాదాలను అందజేశారు.



ప్రసన్నుని సన్నిధిలో జస్టిస్ మన్మథరావు

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామిని, ఉభయ దేవేరులను హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కె.మన్మథరావు శనివారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాతబిట్రగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకారావు, కొండబిట్రగుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు ఆహ్వానం మేరకు పాతబిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.



క్లుప్తంగా...

20 నుంచి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

తిరుమల: తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవార్లు విహరిస్తూ భక్తులను కనువిందు చేయనున్నారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్ర మూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిస్తారు. 21న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడు సార్లు విహరిస్తారు. 22న శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి వారు మూడు సార్లు పుష్కరిణిని చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామి వారు 23న ఐదు సార్లు, చివరి రోజు మార్చి 24వ తేదీ ఏడు సార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. కాగా, తెప్పోత్సవాల కారణంగా ఈ నెల 20, 21 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఈ నెల 22, 23, 24 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

12న మరో రెండు వందేభారత్ రైళ్లు ప్రారంభం

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): ఈనెల 12 నుంచి విశాఖపట్నానికి మరో రెండు వందేభారత్ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. సికింద్రాబాద్-విశాఖపట్నం- సికింద్రాబాద్, పూరీ-విశాఖపట్నం-పూరీ మధ్య ఇవి రాకపోకలు సాగిస్తాయి. వీటిని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. విశాఖలో ఉదయం బయల్దేరి, మధ్యాహ్నం సికింద్రాబాద్ చేరుకుని, అక్కడ నుంచి మధ్యాహ్నం బయల్దేరి రాత్రికి విశాఖపట్నం చేరుకుంటుంది. దాదాపుగా ఇదే సమయాల్లో సికింద్రాబాద్ నుంచి మరో వందేభారత్ రైలు విశాఖకు బయల్దేరనుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను వాల్తేర్ డివిజన్ అధికారులు ప్రకటించారు. ఈ రైళ్లతో పాటు కొత్తవలస-కోరాపుట్, కోరాపుట్-రాయగడ సెక్షన్‌లలో డబ్లింగ్ పనులకు, విజయనగరం-టిట్లాఘడ్ పూర్తయిన మూడోలైన్‌కు, గూడ్స్ షెడ్, వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్స్ వంటివి కూడా మోదీ ప్రారంభించనున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె. త్రిపాఠి ఓ ప్రకటనలో తెలిపారు.

1)పూరీ-విశాఖపట్నం(20841) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పూరీలో రోజూ(శనివారం తప్ప) ఉదయం 5.15 గంటలకు బయల్దేరి, అదేరోజు ఉదయం 11.30 గంటకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం-పూరీ (20842) విశాఖపట్నంలో రోజూ (శనివారం మినహా) మధ్యాహ్నం 3.40 గంటలకు బయల్దేరి రాత్రి 9.55 గంటలకు పూరీ చేరుకుంటుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌లు ఖుర్దా రోడ్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం స్టేషన్‌లలో ఆగుతాయి.

2)సికింద్రాబాద్-విశాఖపట్నం(20707) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రోజూ(గురువారం మినహా) సికింద్రాబాద్‌లో ఉదయం 5.05 గంటలకు బయల్దేరి అదేరోజు మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం-సికింద్రాబాద్(20708) విశాఖపట్నంలో రోజూ (గురువారం తప్ప) మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 11.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ వందేభారత్ రైళ్లు రెండువైపులా వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్‌లలో ఆగుతాయి.

గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత మృతి




ఎమ్మిగనూరు రూరల్: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సమీపంలోని ఎల్ఎల్‌సీ కెనాల్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత పులి మరణించింది. శనివారం ఉదయం స్థానికులు అటవీ శాఖాధికారులకు సమాచారమిచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి శివశంకర్‌రెడ్డి, రేంజ్ ఆఫీసర్ మణిధర్ నాయుడు, బీట్ ఆఫీసర్ అనూరాధ ఘటనాస్థలికి చేరుకొని ప్రమాద తీరును పరిశీలించారు. చిరుతపులి కొండ నుంచి రోడ్డు దాటుతుండగా వేగంగా వెళ్తోన్న వాహనం ఢీకొట్టడంతో మృతి చెంది ఉంటుందని శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఘటనపై విచారణ చేపడతామన్నారు.

కొల్లేరమ్మ జాతర చూసొద్దాం రండి!

రేపటి నుంచి 24 వరకు పెద్దింట్లమ్మ జాతర

21న జలదుర్గ, గోకర్ణేశ్వర స్వామి కల్యాణోత్సవం / **అదే రోజున ప్రభల ఊరేగింపు.. అమ్మవారికి బోనాలు**



కై కలూరు: చుట్టూనీరు.. మధ్యన ద్వీపకల్పం.. పద్మాసన భంగిమలో ఆశీనులైన పెద్దింట్లమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు ఈ నెల 11 నుంచి 24వ తేదీ వరకు జరగనున్నాయి. వేంగి రాజుల కాలంలో నిర్మించిన పురాతన క్షేత్రంలో జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కొల్లేటి గ్రామాల ఆరాధ్య దేవత పెద్దింట్లమ్మ క్షేత్రంలో అనేక విశేషాలున్నాయి. ఏటా జాతర (తీర్థం) నిర్వహిస్తారు. ఆ సమయంలో కొల్లేటికోట జనారణ్యంగా మారుతుంది. జాతరలో ప్రధాన ఘట్టమైన జలదుర్గ, గోకర్ణేశ్వరస్వామి కల్యాణం రోజున ప్రభల ఊరేగింపు, బోనాల సమర్పణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

చరిత్రలో కొల్లేటికోట

'దండకారణ్య మధ్యమున మహా సరస్సొకటి కలదు. అది జల విహంగములతో అత్యంత రమణీయమైనది' అని అగస్త్యుడు శ్రీరామచంద్రునితో చెప్పినట్టు రామాయణంలోని అరణ్య కాండంలో పేర్కొనబడింది. చైనా యాత్రికుడు హ్యుయాన్ త్సాంగ్ కొల్లేరు సరస్సును ఒక మహత్తర మంచినీటి సరస్సుగా అభివర్ణించారు. దండి మహాకవి 'దశకుమార చరిత్ర'లో కొల్లేరు సరస్సుతోపాటు బహుసాహసిగా పేరు గడించిన తెలుగు భీముడు (భుజబలపట్నం అధీశుడు) గురించి రాశారు. విజయాదిత్య చక్రవర్తి పార్వతీదేవి రూపంలో కొలువైన అమ్మవారిని మొదటిసారిగా పెద్దమ్మగా సంబోధించారు. కమలాకరపుర వల్లభుల శాసనాల ప్రకారం వేంగి-చాళుక్య రాజులకు వైవాహిక బాంధవ్యాలు ఉండేవి. వీరికి ప్రధాన పురాలుగా కమలాకరపురం (ఏలూరు), పద్మినీపురం (గణపవరం), కొలనువీడు (కొల్లేటికోట)ను వ్యవహరించారు. కోస్తా జిల్లాల్లో ఎక్కడా లేనివిధంగా అతిపెద్ద అనివేటి మండపాన్ని దాతల విరాళం రూ.4.50 కోట్లతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) నిర్మించారు. కొల్లేటికోట పెద్దింట్లమ్మ క్షేత్రానికి చేరుకోవడానికి సర్కారు కాలువపై ఇనుప వంతెన మాత్రమే ఆధారంగా ఉండేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.14.70 కోట్ల నిధులు మంజూరు చేయడంతో పెద్దింట్లమ్మ వారధి నిర్మాణం అందుబాటులోకి వచ్చింది.

ఏర్పాట్లు పూర్తి



పెద్దింట్లమ్మ జాతర మార్చి 11 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాం. 21న జలదుర్గ, గోకర్ణేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తాం. కల్యాణం రోజునే ప్రభ బండి, బోనాలు, కలువమ్మల గ్రామోత్సవం జరుగుతుంది. చివరి రోజున కోనేరులో తెప్పోత్సవం ఉంటుంది. కొల్లేరు వారధి పూర్తికావడంతో ఈ ఏడాది భక్తుల తాకిడి మరింతగా పెరుగుతుందని భావిస్తున్నాం.

– కందుల వేణుగోపాలరావు, ఈవో

చెర్రీ మిర్చి.. ఘాటు అదిరేట్టు!

ఈ చెర్రీ ఫ్రూట్‌ను చూస్తే భలే నోరూరిస్తోంది అనుకుంటున్నారా? అయితే మీరు పొరబడ్డట్టే. నోటితో కొరికి చూద్దామనుకుంటే గూబలు అదురుతాయి సుమా!. అవును మరి ఇవి చెర్రీ ఫ్రూట్‌ను పోలిన చెర్రీ మిర్చి మరి. కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలోని కోలవెన్ను గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ టొక్కెం సతీష్‌కుమార్ పెరట్లో ఈ మిర్చి మొక్క గుండ్రని ఎర్రటి కాయలతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. చూసేందుకు ముచ్చటగా కనిపిస్తున్నా కొరికితే ఘాటు అదురుతుందంటున్నారు సతీష్‌కుమార్.

– కంకిపాడు



మిరపకాయ కోస్తున్న సతీష్‌కుమార్



చెర్రీ మిర్చి

శ్రీవారి సేవలో జమ్మూకశ్మీర్ గవర్నర్





ఆలయం వెలుపల జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి వేలు మురుగన్

తిరుమల: తిరుమల శ్రీవారిని జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేలు మురుగన్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలుకగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో తెలుగు రాష్ట్రాల ఇన్ కమ్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ మధుస్మిత, లెఫ్టినెంట్ కమాండ్ జనరల్ కరంబీర్ సింగ్, క్రికెటర్ గౌతమ్ గంభీర్, సినీ దర్శకుడు గోపీచంద్, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అనుపమ చక్రవర్తి

ఓటమి జీవిత పాఠాన్ని నేర్పుతుంది

సినీ నటి రాధిక శరత్ కుమార్ వెల్లడి

ఏఎన్‌యూ: సమాజంలో గెలుపోటములు సహజమని ఓటమి జీవిత పాఠాన్ని నేర్పుతుందని సినీనటి రాధిక శరత్ కుమార్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ)లో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో వర్సిటీ ఉన్నతాధికారులు ఆమెకు ఏఎన్‌యూ విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేశారు. రాధిక మాట్లాడుతూ మహిళలు తమను తాము తక్కువగా అంచనా వేసుకోవద్దని హితవు పలికారు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని వాటిని తట్టుకొని నిలబడి ఈ స్థితిలో నిలిచానని చెప్పారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని మహిళలకు సూచించారు. తెలుగులో ఏఎన్ఆర్, శోభన్ బాబు, చిరంజీవి అంటే తనకు అభిమానమని చిరంజీవిని ఫైటింగ్ ఫ్రెండ్‌గా భావిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న తెలుగు హీరోల్లో జూనియర్ ఎన్టీఆర్‌ను అభిమానిస్తానని తెలిపారు. ఏఎన్‌యూ వీసీ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సమాజంలో విశిష్ట మహిళలను గుర్తించి వారిని ఏఎన్‌యూ సన్మానిస్తోందని చెప్పారు. ఏఎన్‌యూలో మహిళలకు అగ్రస్థానం కల్పిస్తున్నామన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ తదితరులు పాల్గొన్నారు.



రాధికకు పురస్కారం ప్రదానం చేస్తున్న వీసీ రాజశేఖర్

రేపటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం!

ప్రత్యేక ప్రార్థనలకు మసీదులు ముస్తాబు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో చేసే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమం ఎన్నో రెట్ల ఫలితాలను అందిస్తుందని వారి విశ్వాసం. భగవత్ ఆశీస్సులు అందించే పవిత్ర రంజాన్ కోసం ముస్లింలు సంవత్సరమంతా ఎదురుచూస్తుంటారు. సోమవారం సాయంత్రం ఆకాశంలో నెల పొడుపు కనిపిస్తే ఈ ఏడాది రంజాన్ మాసం ప్రారంభవుతుందని, మంగళవారం నుంచి ఉపవాస దీక్షలు మొదలవుతాయని ముస్లిం మత పెద్దలు తెలిపారు. రోజా (ఉపవాస దీక్ష) పాటించే ముస్లింలు నమాజ్‌కు మొదటి ప్రాధాన్యతనిస్తారు. నమాజ్ కోసం అన్ని మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యోదయానికి ముందు(సహర్) నుంచి సూర్యాస్తమయం(ఇఫ్తార్) వరకు ఉపవాసదీక్షలు పాటిస్తారు. రోజుకు ఐదుపూటల నమాజు చేస్తారు. దీనికి అదనంగా రాత్రి 8.30 నుంచి 10గంటల వరకు సాగే 'తరావీహ్' నమాజులో ఖురాన్ పఠనం చేస్తారు.

దానధర్మాలకు ప్రాధాన్యం: రంజాన్ మాసాన్ని దివ్య ఖురాన్ భూమిపై అవతరించిన మాసంగా భావిస్తారు. ఈ నెలలో 'సఫిల్' చదివితే 'ఫరజ్' చదివినంతగా... అంటే 70సార్లు నమాజ్ చేసిన పుణ్యం వస్తుందని ఇస్లాం గ్రంథాలు ప్రబోధిస్తున్నాయి. ఈ మాసంలో ముస్లింలు దానధర్మాలకు (జకాత్, ఫిత్రాకు) ప్రాధాన్యతనిస్తారు. ఈ నెల రోజుల్లో చేసిన దానాలు 70రెట్లు అధిక ఫలితాన్ని అందిస్తాయని వారి నమ్మకం. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఫిత్రా (నిర్ణీత దానం) తప్పనిసరిగా చేయాలని నియమం.

హలీం రుచులు సిద్ధం: రంజాన్ మాసంలో లభించే ప్రత్యేక వంటకం హలీం. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ వరకే పరిమితమైన హలీం దశాబ్ద కాలంగా ఆంధ్రాలోని అన్ని నగరాలు, పట్టణాలకు విస్తరించింది. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం వంటి నగరాల్లో పెద్ద ఎత్తున రంజాన్ స్పెషల్ హలీం విక్రయాల కోసం స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు.



మానవులను సంస్కరించే మాసం



మానవులను సంస్కరించి మంచి మార్గంలో పయనింపజేసేందుకు రంజాన్ మాసం దోహదపడుతుంది. మానవులు ఏ విధంగా నడుచుకోవాలి, దైవం, సమాజం పట్ల ఎటువంటి బాధ్యతలను నిర్వర్తించాలనే అంశాలను కూడా ఈ మాసం తెలియజేస్తుంది. మానవాళికి సర్వశుభాలను చేకూరుస్తుంది.

– షేక్ ఆసిఫ్, చైర్మన్, ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్

ఈసీ గోయల్ రాజీనామా



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు సమీపించిన వేళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ ఆకస్మికంగా రాజీనామా చేశారు. శనివారం సాయంత్రం ఆయన రాజీనామా చేయడం, ఆ వెంటనే దాన్ని రాష్ట్రపతి ఆమోదించడం చకచకా జరిగిపోయాయి. గోయల్ పదవీకాలం 2027 డిసెంబర్ దాకా ఉంది. పైగా 2025 ఫిబ్రవరిలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ రిటైరయ్యాక గోయలే సీఈసీ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మూడున్నరేళ్ల ముందే ఆయన రాజీనామా చేయడానికి కారణాలేమిటన్నది తెలియరాలేదు. మరో కమిషనర్ అనూప్ చంద్ర పాండే గత ఫిబ్రవరిలోనే రిటైరయ్యారు. ముగ్గురు సభ్యులతో కూడిన కేంద్ర ఎన్నికల సంఘంలో అప్పటినుంచీ ఒక స్థానం ఖాళీగానే ఉంది. ఇప్పుడు గోయల్ కూడా తప్పుకోవడంతో కేంద్ర ఎన్నికల సంఘంలో సీఈసీ కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్లు రాజీనామా చేయడం ఇది తొలిసారేమీ కాదు. 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన పలు కేసుల్లో ఈసీ తీసుకున్న నిర్ణయాలపై నాటి ఎన్నికల కమిషనర్ అశోక్ లావాసా తీవ్ర అసమ్మతి తెలిపారు. అనంతరం 2020 ఆగస్టులో రాజీనామా చేశారు.

తొలుత ఒక్కరే...

ఎన్నికల సంఘంలో తొలుత సీఈసీ ఒక్కరే ఉండేవారు. ఆయన అపరిమిత అధికారాలు చలాయిస్తున్నారన్న అభిప్రాయాల నేపథ్యంలో ఈసీలో మరో ఇద్దరు కమిషనర్లను నియమిస్తూ 1989లో కేంద్రం నిర్ణయం తీసుకుంది. అప్పట్నుంచి ఈసీ తీసుకునే నిర్ణయాల్లో మెజారిటీ అభిప్రాయమే చెల్లుబాటవుతూ వస్తోంది.

వెంటనే రాష్ట్రపతి ఆమోదం

- త్వరలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్
- ఆ ఏర్పాట్లలో గోయల్‌దే చురుకైన పాత్ర
- 2027 డిసెంబర్ దాకా పదవీకాలం
- అయినా అనూహ్య నిర్ణయం
- ఇటీవలే రిటైరైన మరో కమిషనర్ పాండే
- ఈసీలో మిగిలింది సీఈసీ రాజీవ్ కుమారే

గోయల్ నియామకమూ వివాదమే...

అరుణ్ గోయల్ 1985 పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా ఆయన నియామకమూ వివాదాస్పదంగానే జరిగింది. 2022 నవంబర్ 18న గోయల్ స్వచ్ఛంద పదవీ విరమణ చేయగా అదే రోజు కేంద్రం ఆమోదించింది. ఆ మర్నాడే ఈసీగా నియమించింది. దీన్ని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఇదేం నియామకమంటూ విచారణ సందర్భంగా కోర్టు కూడా ఆశ్చర్యపోయింది. గోయల్ స్వచ్ఛంద పదవీ విరమణ, ఈసీ నియామక ఫైళ్లు మెరుపు వేగంతో కదలడం, మొత్తం ప్రక్రియ 24 గంటల్లోపే పూర్తవడంపై విస్మయం వెలిబుచ్చింది. అంత వేగంగా ఎందుకు నియమించాల్సి వచ్చిందని కేంద్రాన్ని నిలదీసింది కూడా.

ఇప్పుడేం జరగనుంది...?

ఈసీ సభ్యుల ఎన్నిక ప్రక్రియకు అనుసరిస్తున్న 1991 నాటి చట్టానికి కీలక మార్పుచేర్పులు చేస్తూ కేంద్రంలోని మోదీ సర్కారు ఇటీవల కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్, కమిషనర్ల (నియామకం, పదవీ నిబంధనలు, పదవీకాలం) చట్టం తెచ్చింది. దీని ప్రకారం ఎన్నికల కమిషనర్ పదవికి కేంద్ర న్యాయ మంత్రి సారథ్యంలోని సెర్చ్ కమిటీ ముందుగా ఐదు పేర్లను షార్ట్ లిస్ట్ చేస్తుంది. వారిలోంచి ఒకరిని ప్రధాని సారథ్యంలోని కమిటీ ఎంపిక చేస్తుంది. కమిటీలో ప్రధానితో పాటు ఒక కేంద్ర మంత్రి, లోక్‌సభలో విపక్ష నేత సభ్యులుగా ఉంటారు. దీనిపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. ప్రధాని తనకు అనుకూలమైన వారినే ఎన్నికల కమిషనర్లుగా నియమించుకునేందుకు ఇది వీలు కల్పిస్తోందంటూ దుయ్యబట్టాయి. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణ జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈసీలో రెండు ఖాళీల భర్తీ అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలో మోదీ సర్కారు ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కొత్త చట్టం ప్రకారమే ముందుకు వెళ్లవచ్చన్న అభిప్రాయాలు విన్పిస్తున్నాయి.

13 తర్వాత ఏ క్షణమైనా షెడ్యూల్!



సాక్షి, న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 13వ తేదీ తర్వాత ఏ క్షణమైనా విడుదలయ్యే అవకాశం ఉందని కేంద్ర ఎన్నికల సంఘం వర్గాల ద్వారా తెలుస్తోంది. ఎన్నికల సంసిద్ధతను పరిశీలించడానికి ఈసీ బృందం ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. ఈ నెల 12, 13వ తేదీల్లో జమ్మూకశ్మీర్‌లో పర్యటించనుంది. ఈ పర్యటన ముగిసిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని ఈసీ వర్గాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తరలింపు, భద్రతా బలగాల మోహరింపు, సరిహద్దుల్లో పటిష్ట నిఘా వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో ఎన్నికల కమిషన్ సమీక్షలు పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల సాధ్యాసాధ్యాలపై ఎన్నికల సంఘం అధికారులు కేంద్రం హోం శాఖ అధికారులతో శుక్రవారం చర్చలు జరిపారు. దాదాపు 97 కోట్ల మంది ఓటర్ల కోసం దేశమంతటా దాదాపు 12.5 లక్షల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసేలా కసరత్తు జరుగుతోంది. ఆరు నుంచి ఏడు విడతల్లో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించేలా షెడ్యూల్ ఉంటుందని అంచనా వేస్తున్నారు.

కుల గణన, ఆర్థిక మ్యాపింగ్‌తో రిజర్వేషన్ల పరిమితి కూడా ఉండదు: రాహుల్



న్యూఢిల్లీ: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన చేపడుతుందని ఆ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ మరోసారి స్పష్టం చేశారు. కులగణన, ఆర్థిక మ్యాపింగ్ ఆధారంగా రిజర్వేషన్లపై ప్రస్తుతం ఉన్న 50 శాతం పరిమితి కూడా మాయమవుతుందని తెలిపారు. శనివారం ఆయన 'ఎక్స్'లో..''ఎవరు పేదలనే విషయం ఎప్పుడైనా ఆలోచించామా? పేదరికంలో ఎందరున్నారు, ఏ పరిస్థితిలో ఉన్నారు? ఇదంతా లెక్కించాల్సిన అవసరం లేదా? బిహార్ కుల గణనలో 88 శాతం మంది పేదలు దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాల వారేనని తేలింది'అని చెప్పారు. ఇది కేవలం చిన్న ఉదాహరణ మాత్రమే. దేశమంతటా ఇలాంటి సర్వే చేపడితేనే పేదరికం తీవ్ర ఏంతో వెల్లడవుతుందన్నారు. 'కుల గణన, ఎకనామిక్ మ్యాపింగ్ అనే రెండు కీలక నిర్ణయాలు అమలు చేస్తాం. వీటి ఆధారంగా రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితి మాయమవుతుంది. రిజర్వేషన్లు సరిగ్గా అందుతాయి. ప్రతి ఒక్కరికీ హక్కులు, వనరుల్లో తగు న్యాయం జరుగుతుంది'అని రాహుల్ తెలిపారు. కులగణన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.

డీఎంకే కూటమిలోకి కమల్ హసన్ పార్టీ



చెన్నై: ప్రముఖ సినీ నటుడు కమల్ హసన్ సారథ్యంలోని మక్కల్ నీది మయ్యమ్(ఎంఎన్ఎం)పార్టీ తమిళనాడులోని అధికార డీఎంకే, కాంగ్రెస్ తదితర పార్టీలతో కూడిన కూటమిలో చేరింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కూటమి తరఫున ఎంఎన్ఎం పోటీ చేయదు. కానీ, 2025లో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీకి కూటమి తరఫున ఒక సీటు కేటాయిస్తారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిల్లో కూటమి తరఫున ఎన్ఎంఎం ప్రచారం చేయనుంది. డీఎంకే కార్యాలయంలో జరిగిన చర్చల్లో ఆ పార్టీ చీఫ్, సీఎం స్టాలిన్, కమల్ హాసన్‌ల మధ్య ఈ మేరకు అంగీకారం కుదిరింది. అనంతరం కమల్ మీడియాతో మాట్లాడుతూ..పదవుల కోసం కాకుండా, కేవలం దేశ సంక్షేమం కోసం కూటమిలో చేరినట్లు వివరించారు. 2018లో అట్టహాసంగా కమల్ హసన్ ప్రారంభించిన ఎంఎన్ఎం 2019 లోక్‌సభ ఎన్నికలతోపాటు 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసింది. కానీ, ఒక్క సీటూ గెలవలేకపోయింది.

'ఈశాన్యం'లో అభివృద్ధి వేగవంతం

మేము ఐదేళ్లలో చేసిన అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్‌కు 20 ఏళ్లు పట్టేది

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- అరుణాచల్‌ప్రదేశ్‌లో రూ.55,600 కోట్ల ప్రాజెక్టులు ప్రారంభం



కజిరంగా నేషనల్ పార్క్‌లో గజరాజుకు చెరుకు గడలు తినిపిస్తున్న ప్రధాని మోదీ

ఈటానగర్/జోర్హాట్: ఈశాన్య రాష్ట్రాల్లో తమ ప్రభుత్వం గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి 20 సంవత్సరాలు పట్టేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆయన శనివారం అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. ఈశాన్య భారతదేశానికి సంబంధించి రూ.55,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం ఈటానగర్‌లో 'వికసిత్ భారత్–వికసిత్ నార్త్‌ఈస్ట్' బహిరంగ సభలో ప్రసంగించారు. ఇండియాకు.. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలకు మధ్య వాణిజ్యం, టూరిజంతోపాటు ఇతర సంబంధాల విషయంలో ఈశాన్య రాష్ట్రాలు బలమైన అనుసంధానంగా మారబోతున్నాయని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో ఈ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని, అభివృద్ధిని వేగవంతం చేశామని పేర్కొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌ను సందర్శించేవారికి 'మోదీ గ్యారంటీ' స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు.

ఈశాన్య ప్రజలంతా నా కుటుంబ సభ్యులే

మోదీకి కుటుంబం ఉందా అని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారని ప్రధాని అన్నారు. ''వారికి ఒక్కటే చెబుతున్నా. ఈశాన్య రాష్ట్రాల ప్రజలంతా నా కుటుంబ సభ్యులే'' అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు, సొంతిల్లు, వంట గ్యాస్ కనెక్షన్, విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. అప్పుడే 'వికసిత్ భారత్' కల నెరవేరుతుందన్నారు.

సేలా టన్నెల్ జాతికి అంకితం

ప్రపంచంలో అత్యంత పొడవైన రెండు వరుసల సొరంగం 'సేలా టన్నెల్'ను మోదీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో భారత్–చైనా సరిహద్దు ఎల్ఏసీ సమీపంలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ రూ.825 కోట్లతో సముద్ర మట్టానికి 13 వేల అడుగుల ఎత్తున ఈ టన్నెల్ నిర్మించింది. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలున్నాయి. ఒకటి సింగిల్ ట్యూబ్ టన్నెల్. దీని పొడవు 1,003 మీటర్లు. ఎస్కేప్ ట్యూబ్‌తో కూడిన రెండో టన్నెల్ పొడవు 1,595 మీటర్లు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో బలిపారా–చారిదువార్–తవాంగ్ మార్గం మూతపడుతోంది. సేలా టన్నెల్‌తో ఆ ఇక్కట్లు తప్పాయి.

లచిత్ బోర్ఫుకన్ విగ్రహావిష్కరణ

అస్సాంలోని జోర్హాట్‌లో 125 అడుగుల ఎత్తయిన అహోం జనరల్ లచిత్ బోర్ఫుకన్ కంచు విగ్రహాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అస్సాం సంప్రదాయ దుస్తులు, తలపాగా ధరించి, అహోం ఆచారంలో పాలుపంచుకున్నారు. అస్సాంలో 1228 నుంచి 1826 వరకు అహోం రాజవంశం పరిపాలన సాగించింది. 1671లో జరిగిన సరాయ్‌ఘాట్ యుద్ధంలో అహోం సైనికాధికారి లచిత్ బోర్ఫుకన్ అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించారు. బలీయమైన మొఘల్ సైన్యాన్ని వెనక్కి తరిమికొట్టారు. అహోం రాజ్యాన్ని కాపాడారు. ఆయనను అస్సాం ప్రజలు ఇప్పటికీ స్మరించుకుంటూ ఉంటారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు భారీ కుదుపు

బీజేపీలో చేరిన సీనియర్ నేత సురేశ్ పచౌరీ తదితరులు



భోపాల్: మధ్యప్రదేశ్‌లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సురేశ్ పచౌరీ(71) కాంగ్రెస్‌తో అయిదు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకుని బీజేపీలో చేరారు. ఆయనతోపాటు మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ రాజుఖేడి, కాంగ్రెస్‌కే చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నేతలు కాషాయ కండువా కప్పుకున్నారు. శనివారం భోపాల్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం మోహన్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికల వేళ భారీ సంఖ్యలో కీలక నేతలు అధికార పక్షంలోకి వెళ్లడం కాంగ్రెస్‌కు భారీ కుదుపుగా భావిస్తున్నారు. గాంధీ కుటుంబంతో సుదీర్ఘ కాలం సన్నిహితంగా ఉన్న సురేశ్ పచౌరీ నాలుగు పర్యాయాలు రాజ్యసభకు ఎన్నికయ్యారు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు.

కాంగ్రెస్‌కు 10 సీట్లిచ్చిన డీఎంకే

సాక్షి, చెన్నై: రానున్న లోక్‌సభ ఎన్నికలకు గాను తమిళనాడు, పుదుచ్చేరిలో డీఎంకే, కాంగ్రెస్‌ల మధ్య సీట్ల పంపకంపై ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం..పుదుచ్చేరిలోని ఏకైక స్థానంతోపాటు తమిళనాడులోని తొమ్మిది సీట్లలో కాంగ్రెస్ పోటీ చేయనుంది. డీఎంకే అధ్యక్షుడు, సీఎం స్టాలిన్, తమిళనాడు కాంగ్రెస్ చీఫ్ కె.సెల్వపెరుంతగై మధ్య శనివారం ఈ మేరకు అంగీకారం కుదిరింది.

బారామతి బరిలో సుప్రియ

పుణె: మహారాష్ట్రలోని బారామతి లోక్‌సభ నియోజకవర్గం సిట్టింగ్ ఎంపీ సుప్రియా సూలేను ఎన్‌సీపీ(ఎస్‌పీ)చీఫ్ శరద్ పవార్ అభ్యర్థిగా ప్రకటించారు. పుణె జిల్లా భోర్ తహశీల్‌లో శనివారం ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో శరద్ పవార్ ఈ విషయం వెల్లడించారు. ఇదే స్థానం నుంచి ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గం తరఫున డిప్యూటీ సీఎం అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ పోటీ చేయనున్నారనే వార్తల నేపథ్యంలో ఆయనీ ప్రకటన చేయడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికలకు గాను ఎన్‌సీపీ శరద్ పవార్ వర్గానికి ఎన్నికల సంఘం 'కొమ్ముబూర ఊదుతున్న వ్యక్తి' గుర్తును కేటాయించింది.

కజిరంగా నేషనల్ పార్కులో మోదీ విహారం



కజిరంగా నేషనల్ పార్కులో ప్రధాని మోదీ జీప్ సఫారీ

జోర్హాట్: అస్సాంలోని ప్రఖ్యాత కజిరంగా నేషనల్ పార్కు, టైగర్ రిజర్వ్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సందర్శించారు. శుక్రవారం సాయంత్రం అస్సాం చేరుకున్న మోదీ శనివారం ఉదయం ఈ పార్కులో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్యాంట్, షర్టు, జాకెట్, హ్యాట్ ధరించారు. 'ప్రద్యుమ్న' అనే ఏనుగుపై స్వయంగా విహరించారు. ఇక్కడి ప్రకృతి అందాలను, వన్యప్రాణులను ప్రత్యక్షంగా తిలకించి పరవశించిపోయారు. వాటిని తన కెమెరాలో బంధించారు. దాదాపు రెండు గంటలపాటు పార్కులో గడిపారు. ఎలిఫెంట్ సఫారీ, జీపు సఫారీని ఆనందించారు. 'యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్' అయిన కజిరంగా జాతీయ ఉద్యానవనాన్ని మోదీ సందర్శించడం ఇదే మొదటిసారి. ఏమాత్రం అలసట లేకుండా వనంలో ఉత్సాహంగా కలియదిరిగారు. జీపుపై విహరిస్తూ అధికారులను ఇక్కడి విశేషాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాలా జంతువులు ఆయన కంటబడ్డాయి. మూడు ఏనుగులకు మోదీ తన చేతులతో చెరుకు గడలు తినిపించారు. ఫారెస్టు గార్డులు 'వనదుర్గల'తో, ఏనుగు మావటీలతో, అటవీ శాఖ అధికారులతో మాట్లాడారు. ఖడ్గ మృగాలకు ప్రసిద్ధి చెందిన కజిరంగా నేషనల్ పార్కులో పెద్దసంఖ్యలో గజరాజులు, ఇతర అరుదైన వన్య ప్రాణులు ఉన్నాయని మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. సంబంధిత చిత్రాలను కూడా పంచుకున్నారు. వనదుర్గలు అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

మధ్యప్రదేశ్ సెక్రటేరియట్‌లో మంటలు

భోపాల్: మధ్యప్రదేశ్ సెక్రటేరియట్‌లో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. సెక్రటేరియట్ భవన సముదాయం 'వల్లభ భవన్'లోని మూడో అంతస్తులో మొదలైన మంటలు 4, 5 అంతస్తులకు కూడా వ్యాపించాయి. ఆయా అంతస్తుల్లోని ఫైళ్లు, ఇతర ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయాయి. నీళ్ల ట్యాంకర్లతోపాటు సుమారు 50 అగ్ని మాపక శకటాలతో వచ్చిన సిబ్బంది దాదాపు ఏడు గంటల పాటు శ్రమించి మంటలను సాయంత్రం 4 గంటల సమయానికి అదుపులోకి తెచ్చారు. శనివారం సెలవు కావడంతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూతబడి ఉన్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో భవన సముదాయంలో దాదాపుగా ఎవరూ లేరని అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఘటనపై సవివర దర్యాప్తు కోసం సీఎం మోహన్ యాదవ్ అదనపు చీఫ్ సెక్రటరీ మహ్మద్ సులెమాన్ సారథ్యంలో ఏడుగురు సభ్యులతో కమిటీ వేశారు. 15 రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు. 2003లో బీజేపీ అధికారంలోకి వచ్చాక వల్లభ్ భవన్ జరిగిన అయిదో అగ్ని ప్రమాదమని కాంగ్రెస్ ఆరోపించింది. అవినీతి సాక్ష్యాలు బయటపడకుండా చేసేందుకే సెక్రటేరియట్‌లో అగ్ని ప్రమాదం అంటూ బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విమర్శించింది. ఘటనపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ ఆపార్టీ నేతలు సెక్రటేరియట్ వెలుపల రెండు గంటలపాటు నిరసన చేపట్టారు.

బీఎస్పీ ఒంటరి పోరు: మాయావతి



లక్నో: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) సొంతంగానే బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత్రి మాయావతి మరోసారి స్పష్టం చేశారు. శనివారం ఆమె 'ఎక్స్'లో 'బీఎస్పీ లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తుంది. అందుకు పూర్తిగా సిద్ధమై ఉంది. బీఎస్పీ కూటమినిగానీ, మూడోఫ్రంట్‌ను గానీ ఏర్పాటు చేయనుందంటూ వస్తున్నవన్నీ ఊహాగానాలే. తప్పుదోవ పట్టించే ఇటువంటి వార్తలను మీడియా ప్రచురించవద్దు. ప్రజలు ఇటువంటి వార్తలపై జాగ్రత్తగా ఉండాలి. బహుజన వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయానికి బీఎస్పీ కట్టుబడి ఉంటుంది'అని తెలిపారు. బీఎస్పీ ఒంటరిగా బరిలోకి దిగనుండటంతో యూపీలోని ప్రతిపక్ష పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు.

పాక్ అధ్యక్షుడిగా జర్దారీ

ఇస్లామాబాద్: పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) చైర్‌పర్సన్ ఆసిఫ్ అలీ జర్దారీ(68) పాక్ అధ్యక్షుడిగా మరోమారు ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఓటింగ్‌లో పీపీపీ, పాకిస్తాన్ ముస్లిం లీగ్–నవాజ్(పీఎంఎల్–ఎన్) ఉమ్మడి అభ్యర్థి జర్దారీకి 255 ఓట్లు, ఎస్ఐసీ బలపరిచిన మహ్మూద్ ఖాన్‌కు 119 ఓట్లు పోలయ్యాయి.

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్‌పర్సన్‌గా కిశోర్ మక్వానా

న్యూఢిల్లీ: షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ చైర్‌పర్సన్‌గా బీజేపీ నేత కిశోర్ మక్వానా, సభ్యులుగా వడ్డేపల్లి రామ్‌చందర్, లవ్ కుశ్ కుమార్ నియమితులయ్యారు. కేంద్ర సామాజిక సాధికారత శాఖ శనివారం ఒక ప్రకటనలో ఈ మేరకు పేర్కొంది.

సీఏ పరీక్షలు ఇకపై ఏటా మూడుసార్లు

న్యూఢిల్లీ: ఏటా రెండుసార్లు జరిగే చార్టర్డ్ అకౌంటెన్సీ(సీఏ) పరీక్షలను ఇకపై ఏటా మూడు సార్లు జరపాలని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. 2024–25 విద్యా సంవత్సరం నుంచి ఏటా మూడు సార్లు పరీక్షలు జరుగబోతున్నాయి. జనవరి, మే/జూన్, సెప్టెంబర్ నెలల్లో ఇవి జరుగుతాయి.



మిస్ వరల్డ్‌గా చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిజ్‌కోవా

మిస్ వరల్డ్-2024 కిరీటాన్ని చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిజ్‌కోవా గెలుచుకున్నారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ఫైనల్స్ జరిగాయి. విజేతగా నిలిచిన క్రిస్టినాకు పోలండ్‌కు చెందిన ప్రస్తుత మిస్ వరల్డ్ కరోలినా కిరీటం ధరింపజేశారు. రన్నరప్‌గా మిస్ లెబనాన్ యాస్మినా జెటౌన్ ఎంపికయ్యారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ముంబై వాసి ఫెమినా మిస్ ఇండియా సిని షెట్టి(22) అయిదో స్థానంతో సరిపెట్టుకున్నారు. మిస్ వరల్డ్ పోటీలకు 28 ఏళ్ల తర్వాత భారత్ ఆతిథ్యమిచ్చింది.

అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్.. డీఎంకే మాజీ నేత అరెస్ట్

- తమిళ, హిందీ చిత్ర పరిశ్రమతోనూ సంబంధాలు
- పార్టీలకూ నిధులిచ్చిన వైనం
- డీఎంకే ముఖ్య నేతకు సమన్లు?

న్యూఢిల్లీ: అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్ కీలక సూత్రధారిగా, డీఎంకే బహిష్కృత నేత జాఫర్ సాదిక్ (36)ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ)అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. ఇటీవల ఎన్‌సీబీ సుమారు రూ.2 వేల కోట్ల విలువైన అంతర్జాతీయ డ్రగ్ రాకెట్‌ను బ్యూరో ఛేదించడం తెలిసిందే. సాదిక్ పలు తమిళ సినిమాలకు నిర్మాతగా వ్యవహరించాడు. తమిళ, హిందీ సినీ రంగ ప్రముఖులతో అతనికి సంబంధాలున్నాయని ఎన్‌సీబీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జ్ఞానేశ్వర్ సింగ్ తెలిపారు. ''పార్టీలకు నిధులిచ్చినట్టు దొరికిన ఆధారాలపై దర్యాప్తు జరుపుతున్నాం. సాదిక్ నుంచి ముడుపులందుకున్న డీఎంకే ముఖ్య నేతకు నోటీసులిచ్చి ప్రశ్నిస్తాం'' అని చెప్పారు. అతనిపై త్వరలో మనీ లాండరింగ్ కేసు కూడా నమోదు చేయనున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి.

మూడు దేశాలకు స్మగ్లింగ్

భారత్ నుంచి కొబ్బరి పొడి, మిక్స్ ఫుడ్ పౌడర్‌లో కలిపిన సూడోఎఫెడ్రిన్ తమ దేశాల్లోకి పెద్ద మొత్తాల్లో దొంగచాటుగా రవాణా అవుతోందంటూ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ 2023 డిసెంబర్‌లో ఎన్‌సీబీకి ఉప్పందించాయి. ఢిల్లీలో సాదిక్‌కు చెందిన అవెంటా కంపెనీలో ఫిబ్రవరిలో జరిపిన సోదాల్లో 50 కిలోల సూడోఎఫెడ్రిన్ దొరికింది. దీన్ని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేసియాకు తరలిస్తున్న రాకెట్‌లో సాదిక్ కీలక సూత్రధారిగా తేలాడు.

పైరేటెడ్ సీడీల నుంచి మొదలైన దందా

సాదిక్ దందా పైరేటెడ్ సీడీలతో మొదలైంది. కెటమైన్ డ్రగ్‌ను అంతర్జాతీయ మార్కెట్‌కు స్మగ్లింగ్ చేసే స్థాయికి విస్తరించింది. మూడేళ్లలో 45 దఫాలుగా సుమారు రూ.2 వేల కోట్ల విలువైన 3,500 కిలోల సూడోఎఫెడ్రిన్‌ను అంతర్జాతీయ మార్కెట్‌లోకి పంపాడు. ఇది అత్యంత ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్. దీని సాయంతో తయారు చేసే మెథాంఫెటమైన్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో రూ.కోటి నుంచి కోటిన్నర వరకు ధర పలుకుతుంది!

హిట్లర్ అధికారం పదేళ్లకే ముగిసింది

మన దేశంలోనూ నాయకుడు ఇంటికెళ్లడం ఖాయం: అఖిలేశ్



లక్నో: 2014లో అధికారంలోకి వచ్చిన నాయకుడు 2024లో పదవి నుంచి దిగిపోతాడని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ పరోక్షంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. జర్మనీ నియంత హిట్లర్ కేవలం 10 సంత్సరాలే అధికారంలో ఉన్నాడని గుర్తుచేశారు. మన దేశంలోని నాయకుడు పదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నాడని, ఇక ఆయన ఇంటికి వెళ్లే సమయం వచ్చేసిందని తేల్చిచెప్పారు. ఆ నాయకుడికి ఉత్తరప్రదేశ్ ప్రజలు ఘన స్వాగతం పలికారని, రెండు సార్లు గెలిపించారని, ఇప్పుడు అంతే ఘనంగా వీడ్కోలు చెబుతారని అన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలు దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న ఎన్నికలు అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను, మన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకోవడానికి ఈ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. అఖిలేశ్ యాదవ్ శనివారం మీడియాతో మాట్లాడారు.

బీజేపీలో చేరకపోతే రాముడికి శిక్ష పడేది

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరుపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ భగవాన్ శ్రీరాముడు ఇప్పుడు బతికి ఉండి బీజేపీలో చేరకపోతే ఆయన ఇంట్లో సోదాలు చేయడానికి ఈడీ, సీబీఐలను పంపించేవారని అన్నారు. బీజేపీలో చేరుతావా? లేక జైలుకు వెళ్తావా? అంటూ బీజేపీ పెద్దలు బెదిరించేవారని చెప్పారు. బీజేపీలో చేరకపోతే రాముడికి కచ్చితంగా జైలుశిక్ష పడేదని వ్యాఖ్యానించారు. ఢిల్లీ శాసనసభలో 2024–25 బడ్జెట్‌ను ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బడ్జెట్‌పై సభలో శనివారం జరిగిన చర్చ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడారు.

క్లుప్తంగా...

పొత్తును ప్రజలు అంగీకరించరు

మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం రూరల్: చంద్రబాబు ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకున్నా రాష్ట్ర ప్రజలెవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు స్పష్టం చేశారు. చంద్రబాబు జీవితమంతా అబద్ధాల మయమేనని ఇప్పటికే ప్రజలు గ్రహించారని, అందుకే 2019 ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారని ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని ధీమా వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా సింగుపురంలో శనివారం నిర్వహించిన వైఎస్సార్ చేయూత సంబరాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు సంవత్సరానికొ కమాట మార్చారని, సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలకు రెట్టింపు పథకాలు అందిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వచ్చి మహిళల పేరిట ఏదైనా పథకం ప్రవేశపెడితే ఆ పథకం డబ్బులను ఆయన అకౌంట్లలో వేసుకునే రకం అని, ఆయన్ను నమ్మవద్దని చెప్పారు. జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేక ఢిల్లీలో జనసేన, టీడీపీ నేతలంతా పొత్తుల కోసం రెండు రోజులుగా పడిగాపులు పడుతున్నారని, ఎన్ని పార్టీలు ఏకమైనా వచ్చేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు.

చెత్త ఎత్తడం అనేది బాధ్యతగా తీసుకున్న సేవకుడిని..

చెత్త మంత్రి అంటూ గోరంట్ల వ్యాఖ్యలపై మంత్రి చెల్లుబోయిన



ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్) : టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తనను 'చెత్త మంత్రి' అని వ్యాఖ్యానించడంతో చాలా బాధేసిందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ వర్గానికి చెందిన తాను కీలకమైన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నట్టు చెప్పారు. మంత్రుల్లో చెత్త మంత్రులు ఉండరని, చెత్త ఎత్తడం అనేది బాధ్యతగా తీసుకున్న సేవకుడినని చెప్పారు. సీఎం జగన్ స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం చేపడితే, రూరల్ నియోజకవర్గంలో స్వచ్ఛత – మన బాధ్యత కార్యక్రమం ద్వారా చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. ధవళేశ్వరం, గోరంట్ల దత్తత తీసుకున్న శాటిలైట్ సిటీ గ్రామాల్లో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా ఉంటే స్వచ్ఛత–మన బాధ్యత కార్యక్రమం ద్వారా పారిశుధ్య చర్యలకు శ్రీకారం చుట్టానన్నారు. బీసీలను కొంతమంది బానిసలుగా చూస్తున్నారని, బీసీ బిడ్డనైన తనను అంటే బీసీలందరూ స్పందిస్తారనే విషయాన్ని గోరంట్ల మరచిపోయారని చెప్పారు.

వైఎస్సార్‌సీపీతోనే గిరి'జనం'

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గిరిజనులంతా వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారని, ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అడ్రస్ గల్లంతుకావడం ఖాయమని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎం వైఎస్ జగన్ గిరిజనులకు అన్ని విధాలుగా మేలు చేశారని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని గిరిజనులు బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులు పెద్ద ఎత్తున ఇచ్చి రాజ్యాధికారంలో భాగస్వామ్యులను చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు మోసపు మాటలను గ్రహించిన గిరిజనులు 2019 ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, ఈసారి కూడా ఎన్నికల్లో ఘోరంగా ఓడిస్తారని తెలిపారు. బాబు, పవన్ ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని కట్టకట్టుకుని వచ్చినా ప్రజలు ఇప్పటికే వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలని నిర్ణయానికి వచ్చారని, వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావడం ఖాయమని శంకర్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు.

మళ్లీ బీజేపీదే అధికారం

ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి



తిరుపతి (అలిపిరి): బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని..ప్రధానిగా మోదీనే కొనసాగుతారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ధీమా వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి అలిపిరి రోడ్డులోని ఓ ప్రైవేట్ హోటల్‌లో వృత్తి కళాకారులతో ఆమె సమావేశమయ్యారు. బీజేపీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారని చెప్పారు. పదేళ్లుగా పేదల కోసం మోదీ పలు సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు. 18,000 గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేకుంటే మోదీ ప్రధాని అయిన వెంటనే ఆయా గ్రామాల్లో విద్యుత్ వెలుగులు చూశామన్నారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక పథకాలు అమలు చేశామన్నారు. చాకచక్యంగా, సమర్థవంతంగా పరిపాలన అందిస్తోన్న ఏకైక ప్రభుత్వం బీజేపీనే అని అన్నారు. అందరి ఆలోచనలను తీసుకుని ఎన్నికల మేనిఫెస్టో తయారు చేస్తామన్నారు. వృత్తి కళాకారుల సంఘానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

కాళ్లబేరం ఓకే

ఎట్టకేలకు బీజేపీతో కుదిరిన చంద్రబాబు పొత్తు



సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మూడు రోజుల పాటు ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇంటి ముందు పడిగాపులు పడిన అనంతరం ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీతో టీడీపీ – జనసేన పొత్తు కుదిరింది. ఈ మేరకు శనివారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సంపూర్ణ మద్దతు తమకు ఉంటుందని ఆశిస్తున్నట్లు వారు ఆకాంక్షించారు. పొత్తుల వ్యవహారంలో బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు మూడు రోజుల పాటు హస్తినలో మకాం వేసిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు శనివారం మరోసారి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పొత్తుల అంశంపై అసంపూర్తిగా ఆగిపోయిన అంశాలపై, బీజేపీ డిమాండ్లపై చర్చించారు. రాష్ట్రంలోని 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ, జనసేన పార్టీలకు కలిపి 8 స్థానాలను, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 30 అసెంబ్లీ సీట్లను కేటాయించేందుకు ముగ్గురి మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని టీడీపీ వర్గాల సమాచారం. కాగా, లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలపై చర్చించేందుకు ఒకటి రెండు రోజుల్లో మరోసారి మూడు పార్టీల నాయకులు భేటీ అవుతారని ఆయా పార్టీలు ప్రకటించాయి. కాగా, ఎన్డీఏలో చేరాలన్న టీడీపీ, జనసేనల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు జేపీ నడ్డా తెలిపారు.

చకోర పక్షుల్లా ఎదురు చూపు

చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లకు బీజేపీతో పొత్తు విషయంలో ఎదురుచూపులు తప్పలేదు. వైఎస్సార్‌సీపీని ఒంటరిగా ఎదుర్కొనేందుకు ధైర్యం లేని టీడీపీ.. జనసేనతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. అయినా వైఎస్ జగన్‌పై పోటీకి బలం సరిపోదని కొద్ది రోజులుగా బీజేపీ సాయం కోరుతూ వస్తోంది. ఇందులో భాగంగా మూడు రోజుల క్రితం బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకోవాలని ఢిల్లీకి వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు గురువారం మొదటి దఫా కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాసంలో ఆయనతో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. అయితే బీజేపీ, జనసేనలకు కలిపి కేటాయించే సీట్ల విషయంలో జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. తమ డిమాండ్లకు తగ్గట్లుగా 8 నుంచి 10 లోక్‌సభ స్థానాలను కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేసింది. అంతేగాక పార్టీలో అంతర్గతంగా తాము చర్చించుకున్న తర్వాత మరోసారి కలుద్దామని బాబు ద్వయానికి స్పష్టం చేసింది. శుక్రవారం మొత్తం బీజేపీ పెద్దల నుంచి కబురు వస్తుందని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చకోర పక్షుల్లా ఎదురు చూశారు. అయితే శనివారం ఉదయం పొత్తుల వ్యవహారంపై చర్చించేందుకు అమిత్ షా, నడ్డాలను కలవాలని అమిత్ షా కార్యాలయం నుంచి పిలుపు రాగానే ఉదయం 11:10 గంటలకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు షా నివాసానికి చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు జరిగిన చర్చల అనంతరం బాబు ద్వయం అక్కడి నుంచి వెనుదిరిగారు. అనంతరం కలిసి పోటీ చేసే విషయంపై మూడు పార్టీల మధ్య అవగాహన కుదరిందని సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

నీతిలేని బాబు.. అనైతిక పొత్తు

రాష్ట్ర ప్రయోజనాల పేరు చెప్పి సొంత వ్యవహారాలను చక్కదిద్దుకోవడంలో నేర్పరి అయిన చంద్రబాబు మరోసారి అదే బాట ఎంచుకుని బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నారు. తద్వారా తాను నీతి లేని రాజకీయ నాయకుడినని, తనకు రాజకీయ అవసరాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలతో పని ఉండదని నిరూపించారు. పైకి రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు అని బిల్డప్ ఇచ్చుకుంటున్నా, అవినీతి కేసుల నుంచి తనను రక్షించుకోవడమే లక్ష్యంగా ఆయన బీజేపీ పెద్దల ఎదుట సాగిలపడినట్లు స్పష్టమవుతోంది. మూడు రోజులపాటు ఢిల్లీలోనే తన పార్ట్‌నర్ పవన్ కళ్యాణ్‌తో కలిసి మకాం వేసి.. అమిత్ షా కరుణ కోసం పాకులాడటం స్పష్టంగా కనిపించింది. తనను కేసుల నుంచి బయట పడేయాలని, అందుకోసం తాను దేనికైనా సిద్ధమని కాళ్లావేళ్లాపడి పొత్తుకు ఒప్పించారని తెలుస్తోంది. దీంతో టీడీపీ, జనసేనతో కలిసి పోటీ చేయనున్నట్లు బీజేపీ కేంద్ర కార్యాలయం శనివారం సాయంత్రం అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. సీట్ల సర్దుబాటు మాత్రం ఇంకా కొలిక్కి రాలేదు. త్వరలో ఏ సీట్లలో ఎవరు పోటీ చేస్తారో తేలుతుందని బీజేపీ ప్రకటించినా, చంద్రబాబు మాత్రం బీజేపీకి 6 ఎంపీ, 6 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినట్లు ఎల్లో మీడియాకు లీకులిచ్చారు. జనసేన, బీజేపీకి కలిపి 30 ఎమ్మెల్యే, 8 ఎంపీ స్థానాలు కేటాయించినట్లు ఎల్లో మీడియాలో అదేపనిగా ప్రచారం చేయిస్తుండడం గమనార్హం.

మోదీని తిట్టి.. ఎన్డీఏపై అవిశ్వాసం పెట్టి..

ఇదే చంద్రబాబు 2018లో ఎన్డీఏ నుంచి నిష్క్రమించాక బీజేపీ పెద్దలను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. 2014లో తన ప్రయోజనం కోసం ఎన్డీఏతో కలిసి పోటీ చేశారు. గెలిచాక కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీతో అధికారాన్ని పంచుకున్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరించి రాష్ట్రాన్ని కేంద్రం వద్ద తాకట్టు పెట్టారు. దానిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, వైఎస్ జగన్ ప్రత్యేక హోదా కోసం అలుపెరుగని పోరాటం చేయడంతో భయపడి 2018లో యూటర్న్ తీసుకుని ఎన్డీఏ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్‌తో కలిశారు. ఆ తర్వాత చంద్రబాబు ఎన్డీఏను టార్గెట్ చేసుకుని చేసిన విమర్శలు, ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రానికి నమ్మకద్రోహం చేసిందని, హోదా ఇవ్వకుండా మోసం చేసిందని, ప్రధాని మోదీది విఫల ప్రభుత్వమని, ఆయన దేశాన్ని ముంచేశాడని, దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రకరకాల ఆరోపణలు గుప్పించారు. ప్రధాని మోదీ తనకంటే జూనియర్ అని, అదృష్టం బాగుండి ప్రధాని అయ్యారని, ఆయన వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారంటూ లెక్కలేనన్ని విమర్శలు చేశారు. చివరికి ప్రధానిని ఉగ్రవాది అని కూడా దూషించారు. ఆయన తల్లిని, భార్య పేర్లను ప్రస్తావించి మరీ దిగజారుడు ఆరోపణలకు దిగారు. ప్రధాని రాష్ట్ర పర్యటనకు వస్తే నల్ల చొక్కాలు, నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసనలు తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తిరుపతి పర్యటనకు వస్తే టీడీపీ నేతలతో రాళ్ల దాడి చేయించారు. అంతటితో ఆగకుండా లోక్‌సభలో ఎన్డీఏకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి మోదీని అధికారం నుంచి దించేయాలనేంత వరకూ వెళ్లారు. ధర్మపోరాట దీక్షల పేరుతో నానా హడావుడి చేశారు. కానీ ఆయన వ్యూహాలు, రాజకీయాలు తల్లకిందులై ప్రజలు చంద్రబాబును వదిలించుకున్నారు. చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి ఇవ్వనంత ఘోర వైఫల్యాన్ని కట్టబెట్టారు.

మళ్లీ ఎన్డీఏలో చేరాం

- కొన్ని సీట్లు వదులుకోక తప్పదు
- టీడీపీ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు
- పలు సమస్యలకు 'పొత్తు' పరిష్కారం : పవన్ కళ్యాణ్

సాక్షి, అమరావతి : బీజేపీతో పొత్తు కుదిరిందని, రాష్ట్ర ప్రయోజనాల కోసం మళ్లీ ఎన్డీఏలో చేరుతున్నట్లు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చెప్పారు. శనివారం ఢిల్లీ నుంచి ఆయన టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. బీజేపీతో పొత్తు ఖరారైన నేపథ్యంలో కొన్ని సీట్లను వదులుకోక తప్పదన్నారు. పరిస్థితులను అర్థం చేసుకోవాలని నేతలకు సూచించారు. సీట్ల పంపకం చివరి దశకు చేరుకుందని, మరో సమావేశం తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు. పొత్తులో భాగంగా ప్రస్తుతానికి 30 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలను బీజేపీ, జనసేనలకు ఇస్తున్నట్లు నేతలకు తెలిపారు. టీడీపీ–బీజేపీ–జనసేన మధ్య పొత్తుపై ఎలాంటి గందరగోళం లేదని తెలిపారు. టీడీపీకి కేంద్రం సహకారం చాలా అవసరమని, పొత్తుకు ఇదే కారణమని చెప్పారు. ఈ నెల 17న టీడీపీ–జనసేన నిర్వహించే ఉమ్మడి భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించామని తెలిపారు. మూడు పార్టీలు కలిసి ఉమ్మడి సభ నిర్వహిస్తామని చెప్పారు. మోదీ పాల్గొనే అవకాశం ఉందని, ఇందుకు అనువైన ప్రదేశం ఎంపిక చేయాలని నేతలకు సూచించారు. ఈ నెల 17 లేదా 18 తేదీల్లో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇదిలా ఉండగా 'తిరిగి ఎన్డీఏలో చేరినందుకు సంతోషిస్తున్నా. పవన్ కళ్యాణ్‌తో కలిసి, ఏపీలో ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికేందుకు, మోదీతో కలిసి పని చేయడం కోసం ఎదురుచూస్తున్నా' అని ఎక్స్‌లో చంద్రబాబు పోస్ట్ చేశారు. ఇది మూడు పార్టీల మధ్య పొత్తు మాత్రమే కాదని, దేశానికి సేవ చేయడానికి కట్టుబడి ఉన్న ముగ్గురి భాగస్వామ్యమని పేర్కొన్నారు. కాగా, రాష్ట్ర విభజన కారణంగా రాష్ట్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో పదేళ్లుగా కొనసాగుతున్న గందరగోళంతో పాటు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కారణంగా ఐదేళ్లుగా తలెత్తిన సమస్యలు బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల కలయిక ద్వారా తీరబోతున్నాయని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ తెలిపారు. ఎన్డీయేలో భాగస్వామిని చేసినందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ధన్యవాదాలు తెలుపుతూ శనివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మూడు పార్టీల మధ్య సీట్ల కేటాయింపు ఒకటి రెండు రోజుల్లో వెల్లడిస్తామని జనసేన పార్టీ శనివారం రాత్రి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది.

కోవర్టుల సాయంతో బీజేపీ చెంతకు

2019 ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయాక కాంగ్రెస్‌ను వదిలేసిన చంద్రబాబు.. వెంటనే నిస్సిగ్గుగా బీజేపీని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఓడిపోయిన మరుసటి రోజు నుంచే బీజేపీ ప్రాపకం కోసం పరితపిస్తూనే ఉన్నారు. కానీ చంద్రబాబు గుంట నక్క రాజకీయాలు గ్రహించిన ప్రధాని మోదీ ఆయన్ను ఇన్నాళ్లూ దరి చేరనీయలేదు. అయినా చంద్రబాబు పట్టు విడవకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇందుకోసం తన బినామీలైన సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారిని అధికారం పోగానే బీజేపీలోకి పంపారు. వారు బీజేపీలో ఉంటూనే చంద్రబాబు కోవర్టులుగా పనిచేస్తూ ప్రస్తుతం పొత్తు కుదర్చడంలో కీలక భూమిక పోషించారు. రాష్ట్ర బీజేపీలోని ముఖ్య నాయకులను తన గుప్పిట్లో పెట్టుకుని వారి ద్వారా బీజేపీతో కలిసేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేశారు. మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ద్వారా బీజేపీతో పొత్తు కలిపేలా చేసి ఆయన్ను కూడా తన కోసం పని చేయించుకున్నారు. జనసేన బీజేపీతో పొత్తులో ఉండగానే, తాను జనసేనతో పొత్తు పెట్టుకుని మూడు పార్టీలు కలిసి పని చేయాలనే దిక్కుమాలిన వ్యూహాన్ని అమలు చేశారు. అందులో భాగంగా టీడీపీతో పొత్తు పెట్టుకోవాలని పవన్ కళ్యాణ్ కూడా బీజేపీ పెద్దల కాళ్లావేళ్లా పడ్డారు. ఈ విషయాన్ని ఆయనే ఇటీవల స్వయంగా బయటపెట్టారు. పొత్తు కుదిర్చే క్రమంలో బీజేపీ పెద్దలతో తాను ఛీవాట్లు తిన్నట్లు కూడా చెప్పారు. దీన్నిబట్టి చంద్రబాబు బీజేపీతో కలిసేందుకు తెర వెనుక ఎందరిని ప్రయోగించారో, ఎన్ని కుయుక్తులు పన్నారో అర్థమవుతోంది. మొత్తంగా చంద్రబాబు కాళ్లబేరానికి రావడంతో బీజేపీ పెద్దలు పొత్తుకు అంగీకరించినట్లు స్పష్టమవుతోంది. రాజకీయ స్వార్థం కోసం చంద్రబాబు రెండవసారి బీజేపీతో కలవడంపై రాష్ట్ర ప్రజలు నివ్వెరపోతున్నారు.

పైకి బీజేపీ, జనసేన.. లోపల కాంగ్రెస్‌తో..

గతంలో నోటికొచ్చినట్లు తిట్టిపోసి, విడిపోయిన ఎన్డీఏతో మళ్లీ కలిసి ప్రయాణించేందుకు చంద్రబాబు సిగ్గు విడిచి చేతులు కలపడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా దూషించి, ఎన్డీఏ ప్రభుత్వాన్ని అనరాని మాటలు అని.. ఇప్పుడు ఆ విషయాన్నే మరచిపోయినట్లు నటిస్తూ రాజకీయ లబ్ధే పరమావధిగా ఇప్పుడు మళ్లీ పొత్తు కుదుర్చుకున్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఒకవైపు అధికారికంగా బీజేపీ, జనసేనతో పొత్తు కుదుర్చుకుని.. తెరవెనుక లోపాయికారిగా కాంగ్రెస్‌తోనూ అవగాహనతో ఉన్నారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల.. చంద్రబాబు స్క్రిప్ట్ ప్రకారమే మాట్లాడుతుండడం, ఆమెకు బాబు మద్దతుగా నిలిచి మాట్లాడుతుండడం తెలిసిందే. ఇలా అపవిత్ర పొత్తులు, అవగాహనల ద్వారా తనకంటూ ఒక విధానం, ఒక పద్ధతి లేదనే విషయాన్ని చంద్రబాబు నిస్సిగ్గుగా చాటి చెబుతున్నారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

వైఎస్ జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేకే..

సీఎం వైఎస్ జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక చంద్రబాబు ఇప్పటికే జనసేనతో బంధాన్ని కొనసాగిస్తున్నారు. జగన్‌కు పోటీ ఇవ్వడానికి అది సరిపోదనే భావనతో కేంద్రంలో బీజేపీ మద్దతు కోసం చాలా కాలంగా ప్రాధేయ పడుతున్నారు. సరికొత్త గిమ్మిక్కులతో ఎట్టకేలకు ఆ కూటమితో జట్టుకట్టారు. మూడు రోజులు అమిత్‌షా ఇంటి వద్దే పడిగాపులు పడి, చివరికి బీజేపీ ఏం చెప్పినా చేసేందుకు సిద్ధపడి ఎన్డీఏలో చేరుతున్నారు. బీజేపీ, జనసేనతో కలిసి నడిస్తేనే ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి కనీస పోటీ అయినా ఇవ్వగలనని మొదటి నుంచి చంద్రబాబు భావిస్తున్నారు. టీడీపీని బతికించుకోవడంతోపాటు తన కొడుకు రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బంది లేకుండా ఉండాలంటే బీజేపీతో సయోధ్య తప్పదనే ఆలోచనతోనే సిగ్గు విడిచి ఆ పార్టీతో జట్టు కట్టారని స్పష్టమైంది.

జనసేన సీట్లకు బాబు ఎసరు!

- 60 అసెంబ్లీ సీట్లు ఆశిస్తే 24 కేటాయింపు
- ఐదు ఎంపీ సీట్లు అడిగితే మూడింటికే పరిమితం
- బీజేపీతో పొత్తు నేపథ్యంలో రెండు ఎంపీ సీట్లేనని ప్రచారం
- పవన్ పరిస్థితిని బాబు వాడేసుకున్నారని జనసేన నేతల్లో ఆగ్రహం

సాక్షి, అమరావతి : జనసేనకు ఇచ్చిన ఆ కొన్ని సీట్లకు కూడా చంద్రబాబు ఎసరు పెట్టేశారు. పొత్తులో జనసేనకు చాలా తక్కువ సీట్లు కేటాయించారని రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ మాత్రం ఈ పొత్తు కోసం అవసరమైతే ఆ ఇచ్చిన సీట్లలోనూ కొన్నింటిని వదులుకోవడానికి సిద్ధపడినట్టు టీడీపీ ప్రచారం చేస్తోంది. ఫిబ్రవరి 24న పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటుపై పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఉమ్మడిగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనసేనకు 24 అసెంబ్లీ స్థానాలు, మూడు లోక్‌సభ స్థానాలు కేటాయించినట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే తాజాగా బీజేపీతో పొత్తు కుదిరిన తరుణంలో ఆ పార్టీకి కేటాయించాల్సిన సీట్ల కోసం చంద్రబాబు చూపు జనసేన సీట్లపై పడింది. చంద్రబాబు తొలుత బీజేపీకి కేటాయించాలనుకున్న స్థానాల కంటే ఆ పార్టీ పెద్దలు ఎక్కువ స్థానాలు కోరుతుండడంతో ఇప్పుడు బీజేపీకి అదనంగా ఇవ్వాల్సి వచ్చే సీట్ల కోసం జనసేన సీట్లలో కోత పెట్టనున్నట్లు శనివారం టీడీపీ విస్తత స్థాయిలో ప్రచారం చేయించింది. టీడీపీ–జనసేనకు బీజేపీతో పొత్తు కుదిరినప్పటికీ.. బీజేపీకి ఏ జిల్లాలో ఎన్ని సీట్లు అన్నది పూర్తి స్పష్టత రాలేదు. దీనిపై త్వరలో మూడు పార్టీల నేతలు భేటీ కానున్నారు. ఈ తరుణంలో బీజేపీ కోరిక మేరకు అదనంగా సీట్లు ఇవ్వాల్సి వస్తే.. ఆ మేరకు జనసేన సీట్లను సర్దుబాటు చేసేలా మైండ్‌గేమ్ మొదలెట్టారని జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వ్యూహాత్మకంగా ప్రచారం

ఇదివరకు జనసేనతో పొత్తు కుదుర్చుకునే ముందు కూడా బాబు ఇలానే గేమ్ ప్లే చేశారని జనసేన నేతలు ఉదహరిస్తున్నారు. అప్పట్లో జనసేన 60 అసెంబ్లీ సీట్లు, ఐదు పార్లమెంట్ సీట్లు ఆశిస్తుండగా.. 24 అసెంబ్లీ, మూడు లోక్‌సభ స్థానాలను కేటాయించబోతున్నట్టు తన అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేయించారని చెబుతున్నారు. ఆ ముందస్తు ప్రచారానికి తగ్గట్లుగానే సరిగ్గా అన్నే సీట్లను జనసేనకు కేటాయించారు. ఇప్పుడు కూడా మళ్లీ అదే తరహాలో జనసేనపై దెబ్బ వేసేలా వ్యూహం పన్నారని జనసేన నేతల మధ్య చర్చ నడుస్తోంది. జనసేనకిచ్చే మూడు లోక్‌సభ స్థానాలలో ఒక స్థానాన్ని బీజేపీకి కేటాయిస్తారని, అలాగే అసెంబ్లీ స్థానాల్లో కూడా ఐదారు స్థానాలు తగ్గించే అవకాశం ఉందని ఓ వర్గం మీడియా చెబుతోంది. ఇలా సీట్ల తగ్గింపునకు పవన్‌కళ్యాణ్ ఒప్పుకున్నారని కూడా ప్రచారం సాగుతోంది. జనసేన పార్టీ సైతం అధికారికంగా ఈ ప్రచారాన్ని ఖండించక పోవడం జనసేన శ్రేణులు, పవన్‌కళ్యాణ్ అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. వెంట తిరిగే వాళ్లకు కనీసం భోజనాలు కూడా పెట్టించలేని స్థితిలో ఉన్న జనసేనకు ఈ మాత్రం సీట్లు ఇవ్వడమే గొప్ప అని తాడేపల్లిగూడెం సభ సాక్షిగా పవన్ కళ్యాణే సర్దిచెప్పుకున్నప్పుడు చంద్రబాబు ఇలా వెన్నుపోటు పొడవకుండా ఉంటారా.. అని పవన్ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎచటి నుంచో ఆ 'పవన'ం!

ఎన్నికలు సమీపిస్తున్నా జనసేనాని పోటీపై కొరవడిన స్పష్టత

సాక్షి, అమరావతి : ఎన్నికలు ఓ వైపు తరుముకుని వచ్చేస్తున్నాయి. కానీ తమ పార్టీ అధినేత ఎక్కడి నుంచి పోటీచేస్తారో తెలియడం లేదని పాపం జనసేన కార్యకర్తలు తెగ బాధపడిపోతున్నారు. దీనిపై ఆయన ఎటూ తేల్చడం లేదనీ... ఒకవేళ ఆయన అభ్యర్థిత్వంపైనా టీడీపీ అధినేతదే తుదినిర్ణయమేనేమో... అని గుసగుసలాడుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఆయన పోటీ చేసిన భీమవరం, గాజువాక నియోజకవర్గాలలోని ఏదో ఒక చోట నుంచి పోటీ చేస్తారా... లేక రెండు చోట్ల నుంచీ పోటీ చేస్తారా.. అదేమీ కాకుండా ఈసారి కొత్తగా మరో స్థానం నుంచి పోటీ చేస్తారా అన్నది అటు పవన్ కళ్యాణ్ గానీ, ఇటు పార్టీగానీ అధికారికంగా ప్రకటించలేదు. దీనికి సంబంధించి ఎన్నికల కార్యక్రమాలను ఎక్కడా మొదలు పెట్టిన దాఖలాలు లేవని ఆ పార్టీలోనే చర్చ సాగుతోంది.

ఆ రెండింట్లో ఒక చోట నుంచేనా...

గత ఎన్నికల తరువాత ఇప్పటివరకూ ఆయా నియోజకవర్గాల్లో ఎలాంటి కార్యక్రమాలు కొనసాగించిన దాఖలాల్లేవని అక్కడి కార్యకర్తలు చెబుతున్నారు. ఈసారి భీమవరం నుంచి పోటీ చేసే అవకాశం ఉందని పార్టీలో కొంత చర్చ సాగుతున్నప్పటికీ, అక్కడ స్థానిక పార్టీ నేత గోవిందరావు ఆధ్వర్యంలో అడపాదడపా సాదాసీదా స్థాయిలోనే పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు. నెలన్నర క్రితం కాకినాడ జిల్లాలో పవన్ పర్యటించి, స్థానిక నాయకులతో వార్డుల వారీగా సమీక్షలు నిర్వహించడంతో ఆయన ఈ సారి అక్కడి నుంచి పోటీ చేస్తారా అన్న అనుమానం ఉండేది. తర్వాత ఆ స్థానంపైనా ఆయన ఆసక్తి చూపించడం లేదని పార్టీ వర్గాలే చెబుతున్నాయి.

సమయం మించిపోతే కష్టమే...

గత అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయారు. అక్కడ కేవలం 30 శాతం లోపు ఓట్లే ఆయన తెచ్చుకోగలిగారు. అంతర్గతంగా అనేక సర్వేలు చేయించుకొని... ప్రత్యేకించి కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయన్న అంచనాతో ఆ రెండు స్థానాలను చివరి నిమిషంలో ఎంపిక చేసుకున్నారు. ఈసారి ఏ నియోజకవర్గంపై దృష్టి సారించినట్టు తెలియడంలేదు.

సీఎం జగన్‌ను ఎదుర్కోలేకే పొత్తులు


- ఓటమి భయంతోనే ఢిల్లీ పెద్దల వద్ద మోకరిల్లిన చంద్రబాబు
- ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా అంతిమ విజయం వైఎస్ జగన్‌దే..
- మంత్రి గుడివాడ అమర్‌నాథ్



సాక్షి, విశాఖపట్నం : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక ప్రతిపక్ష పార్టీలన్నీ పొత్తులతో ఎన్నికల బరిలోకి దిగుతున్నాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, ఉమ్మడి విశాఖ జిల్లాల డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఆయన శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే తమ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని తెలిసే చంద్రబాబు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాడని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలతోనూ చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారని చెప్పారు. అన్ని రాష్ట్రాలు ఎన్నికల సంగ్రామానికి సమాయత్తం అవుతుంటే.. చంద్రబాబు మాత్రం పొత్తుల కోసం సమయాత్తమవుతూనే ఉన్నాడన్నారు. రానున్న ఎన్నికలకు తాము సిద్ధం అని సీఎం జగన్ ధైర్యంగా చెబుతుంటే, చంద్రబాబు మాత్రం అమిత్ షా ఇంటి దగ్గర తాను సిద్ధం అని చెప్పుకొంటున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్‌కు ఓటేస్తే బీజేపీకి ఓటు వేసినట్టేనని గతంలో విమర్శించిన చంద్రబాబు.. ఇప్పుడు అదే బీజేపీతో కలిసి వెళ్లడానికి సిద్ధపడినందుకు.. రాష్ట్ర ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బీజేపీ, వైఎస్సార్‌సీపీకి మధ్య అక్రమ బంధం ఉందంటూ చంద్రబాబు విమర్శలు చేశారని, బీజేపీతో తమకున్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న సంబంధాలే తప్ప మరేమీ కావన్న విషయం స్పష్టమైందన్నారు. గతంలో విశాఖలో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ సభలో రాష్ట్ర ప్రజల సాక్షిగా ప్రత్యేక హోదా ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అక్రమ రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని, ఏదైనా నిజాయితీ, నిక్కచ్చిగా చేయడమే ఆయన నైజమన్నారు. ప్రత్యేక హోదా, విభజన అంశాల మీద చంద్రబాబు ప్రజలకు ఇప్పుడు సమాధానం చెప్పగలరా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. ఎన్ని రాజకీయ పార్టీలు కలిసి వచ్చినా జగన్‌దే అంతిమ విజయం అని మంత్రి అమరనాథ్ స్పష్టం చేశారు. తమ కూటమి సీఎం అభ్యర్థి చంద్రబాబు అని లోకేశ్ ఇప్పటికే ప్రకటించారని, పొత్తు ధర్మం ఎక్కడ పాటించారని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలనుకునే జనసైనికుల ఆశలు ఆదిలోనే నీరుగార్చారని చెప్పారు. కాపులకు సీఎం జగన్ చేసినంత మేలు మరే ఇతర రాజకీయ పార్టీలు చేయలేదని మంత్రి అమరనాథ్ స్పష్టం చేశారు.

టీడీపీ–జనసేన–బీజేపీలది అనైతిక పొత్తు

- ఈ పొత్తు వైఎస్సార్‌సీపీ ఊహించిందే
- పాపం పవన్.. సీఎం రేసులో లేకుండా చేశారు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి: టీడీపీ, జనసేన, భారతీయ జనతా పార్టీలది అనైతిక పొత్తు అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. వారి పొత్తును వైఎస్సార్‌సీపీ ముందే ఊహించిందని తెలిపారు. ఆయన శనివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఎన్టీఆర్ పార్టీ పెడితే దానిని చంద్రబాబునాయుడు దిగజార్చారని దుయ్యబట్టారు. 2014లో ఈ మూడు పార్టీలు కలిసి పోటీ చేసి గెలిచారని, ఏం సాధించారని మండిపడ్డారు. ఆ తర్వాత విభేదాలు వచ్చాయన్నారని, విడిపోయారని, తిట్టుకున్నారని గుర్తు చేశారు. తిరుపతిలో అమిత్‌షాపై రాళ్లు వేయించిన నీచుడు చంద్రబాబు అని అన్నారు. ఢిల్లీలో చక్రం తిప్పుతానని గొప్పలు చెప్పుకొనే చంద్రబాబు.. చివరికి దత్తపుత్రుడితో కలిసి అదే ఢిల్లీలో అమిత్ షా కాళ్ల మీద పడ్డారని, ఆ చక్రం ఎటుపోయిందని ఎద్దేవా చేశారు. నీచ రాజకీయాలు చేసే చంద్రబాబు అందితే జుట్టు, అందకపోతే కాళ్లు పట్టుకుంటాడన్నారు. చిరంజీవి ముఖ్యమంత్రి కాలేకపోయినా, పవన్ అయినా సీఎం అవుతాడని వారి సైనికులు సీఎం, సీఎం అంటుంటారన్నారు. చివరికి లోకేశ్, చంద్రబాబు కలిసి పవన్ సీఎం రేస్‌లో లేకుండా చేశారన్నారు. పవన్ రాజకీయాలకు పనికిరాడని తాను చాలా రోజులుగా చెపుతూనే ఉన్నానని అన్నారు. ఆయన్ని నమ్ముకుని కాపులు రాజకీయాలు చేయవద్దని కూడా చెప్పానన్నారు. కనీసం 24 సీట్లలో అందరు అభ్యర్థులను ప్రకటించుకోవడం పవన్‌కు చేతకాలేదన్నారు. ఆయనకంటే బీజేపీనే నయమని, కనీస ఓటు శాతం కూడా లేకపోయినా 6 అసెంబ్లీ, 6 పార్లమెంట్ సీట్లు తీసుకుందని అన్నారు. ఆరు శాతం ఓటింగ్ ఉందని చెబుతున్న జనసేన కనీసం మూడు పార్లమెంట్ సీట్లు కూడా తీసుకోలేక పోయిందన్నారు. సీఎం జగన్ జనం గుండెల్లో గూడు కట్టుకున్నారని, ఎంత మంది కలిసి వచ్చినా, కట్టకట్టుకు వచ్చినా ఆయన్ని ఓడించలేరని స్పష్టం చేశారు. తిట్టుకున్నవారు, కొట్టుకున్న వారు అందరూ కలిసి వస్తున్నారంటే సీఎం జగన్ ఎంత బలవంతుడో వారికి అర్థమైందన్నారు. 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో వైఎస్సార్‌సీపి గెలుపు తథ్యమని చెప్పారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబుల మధ్యే పోటీ అన్నారు. బాబు హామీలు ఇస్తే మోసం చేస్తాడని, జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇస్తే నెరవేరుస్తాడన్న విషయం ప్రజలందరికీ తెలుసునని చెప్పారు.

మోదీ పాలనను చూసే బీజేపీలోకి వస్తున్నారు

మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్



ప్రభుత్వ ఆస్పత్రి గోడపై కమలానికి రంగులు వేస్తున్న శివరాజ్‌సింగ్ చౌహాన్ తదితరులు

నెల్లూరు (మినీ బైపాస్): ప్రధాని మోదీ పాలన చూసి పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు బీజేపీలోకి వస్తున్నారని, దేశంలోనే కాదు విదేశాలకు వెళ్లిన ప్రజలు సైతం మోదీని స్మరిస్తున్నారని మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. నెల్లూరులోని కేవీఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న కస్తూరిదేవి గార్డెన్స్‌లో శనివారం జరిగిన బీజేపీ క్లస్టర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాకవి తిక్కన నడియాడిన నేలకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇండియా కూటమి గురించి ప్రజలు పట్టించుకోవడం లేదని, మేమంతా మోదీ కుటుంబం అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి 400 స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ ప్రధాని మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

వైఎస్సార్‌సీపీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా పెద్దిరెడ్డి

ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ డిప్యూటీ కోఆర్డినేటర్‌గా సుధాకర్‌బాబు





సాక్షి, అమరావతి: తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్‌గా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియమితులయ్యారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ ఆదేశాల మేరకు మంత్రి పెద్దిరెడ్డిని అనంతపురం, హిందూపురం చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాలతో పాటు అదనంగా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో పేర్కొంది. అదే విధంగా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ డిప్యూటీ రీజినల్ కో-ఆర్డినేటర్‌గా టీజేఆర్ సుధాకర్ బాబును నియమించినట్లు కేంద్ర కార్యాలయం పేర్కొంది.

టీడీపీకి రెడ్యం గుడ్‌బై!

13న బేషరతుగా వైఎస్సార్‌సీపీలోకి..



కడప సెవెన్‌రోడ్స్: టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్న తాను.. పుట్టా సుధాకర్ యాదవ్ ఏకపక్ష వైఖరి కారణంగా పార్టీకి రాజీనామా చేస్తున్నానని రెడ్యం వెంకటసుబ్బారెడ్డి శనివారం ప్రకటించారు. ఈ నెల 13న మైదుకూరులో జరగనున్న వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశంలో అనుచరులతో కలిసి ఆ పార్టీలో చేరనున్నట్లు స్పష్టం చేశారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రీజనల్ కో-ఆర్డినేటర్ సురేష్‌బాబు ఆహ్వానం మేరకు బేషరతుగా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మల్లికార్జునయాదవ్, గుడిపాడు మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట కొండారెడ్డి, కేసీ కేనాల్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖరరెడ్డి, దుంపలగట్టు మాజీ సర్పంచ్ రెడ్యం రామకృష్టారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రఘురామిరెడ్డి, ఓబయ్య యాదవ్ తదితరులు టీడీపీకి రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.

కళ్లకు చత్వారం.. చెవులకు బధిరత్వం

పేదల ఇళ్లపై అదేపనిగా రామోజీ దుష్ప్రచారం

బాబు హయాంలో టిడ్కో ఇళ్ల పేరిట భారీ అవినీతి

- ఇళ్లు కట్టిస్తానని 5 లక్షల మంది పేదలకు చంద్రబాబు టోపీ
- 2,08,160 టిడ్కో ఇళ్లలో రూ.8,929.81 కోట్ల అవినీతి
- జగన్ ప్రభుత్వంలో ఫేజ్–1లో 1,51,298 టిడ్కో ఇళ్లు పూర్తి
- మార్చి 7 వరకు 1,24,680 ఇళ్ల పంపిణీ
- 1,43,600 మందికి ఉచితంగానే ఇళ్లు కేటాయింపు
- రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ మినహాయింపుతో పేదలకు రూ.5,487.32 కోట్ల మేలు
- రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.4,368 కోట్ల ప్రజాధనం ఆదా

రామోజీ పచ్చ కళ్లద్దాలు పెట్టుకుని అదేపనిగా రోత రాతలు రాస్తూనే ఉన్నారు. ఆ కళ్లకు చత్వారం, చెవులకు బధిరత్వం వచ్చింది. అందుకే ఈనాడుకు నిజాలు కనిపించవు.. వినిపించవు. సీఎం జగన్ ప్రభుత్వం పేదలకు ఎంత మంచి చేసినా ఆ కళ్లకు చెడుగా కనిపిస్తోంది. ముదనష్టపు రాతలతో పచ్చకామెర్ల రోగి సామెతను దఫదఫాలుగా గుర్తు చేస్తూనే ఉన్నారు. చంద్రబాబు దగా పాలనలో 5 లక్షల మంది పేదలకు ఇళ్లు కట్టిస్తానని దాదాపు రూ.9 వేల కోట్ల అవినీతికి పాల్పడితే అదేదీ అనలేదు.. కానరాలేదు. 2019 మొదలు ఇప్పటి వరకు సీఎం జగన్ 1,24,680 టిడ్కో ఇళ్లను పేదలకు అందించినా, అసలు ఏమీ చేయనట్లుగా అబద్ధాలు అచ్చేయడం పరిపాటిగా మారింది.

సాక్షి, అమరావతి : పట్టణ పేదలకు మెరుగైన జీవనానికి ఏపీ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో) ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇళ్లపైనా ఈనాడుకే ఏడుపే. ఏడుపుతో పాటు అబద్ధాల విషాన్నీ చిమ్ముతోంది. ఈ ప్రాజెక్టు కింద అన్ని సదుపాయాలతో ఇప్పటి దాకా 1,24,680 యూనిట్లను లబ్ధిదారులకు అందించినా, అట్టహాసంగా ప్రారంభోత్సవాలు జరుగుతున్నా రామోజీకి కనిపించడం లేదు. లబ్ధిదారులు ఆనందంగా సొంతింట్లో నివాసమున్నా చూడలేకపోతున్నారు. గత చంద్రబాబు బృందం టిడ్కో ఇళ్ల పేరుతో రూ.8,929.81 కోట్ల దోపిడీకి పాల్పడింది. చ.అడుగు నిర్మాణ ధర రూ.1000 కంటే తక్కువే ఉండగా.. బాబు మాత్రం కంపెనీలు ఇచ్చిన ముడుపుల స్థాయిని బట్టి రూ.2,534.75 నుంచి రూ.2034.59గా నిర్ణయించి, సగటున చ.అ నిర్మాణ ధర రూ.2,203.45గా చెల్లించారు. అప్పటి మార్కెట్ ధరతో పోలిస్తే రూ.1203.45 అదనంగా నిరుపేదల నుంచి వసూలు చేసినా, ఇప్పటి దాకా ఒక్కసారి చంద్రబాబును ఇదేం అక్రమమని రామోజీ ప్రశ్నించిందే లేదు. వైఎస్ జగన్ ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వ తప్పిదాలను సరిచేసింది. టీడీపీ ప్రభుత్వం నిరుపేదలపై మోపిన అధిక ధరల భారాన్ని పక్కనబెట్టి 1,43,600 మంది నిరుపేదలకు ఉచితంగానే ప్లాట్లను కేటాయించింది. మరో 1,18,616 మంది తక్కువ ఆదాయ వర్గాలకు ప్లాట్



ధరను సగానికి తగ్గించి ఇళ్లను అందిస్తోంది. అదీ తాగునీరు, విద్యుత్తు సదుపాయం, డ్రైనేజీ వంటి సకల సదుపాయాలు కల్పించిన తర్వాతే ప్లాట్లను కేటాయిస్తోంది. బ్యాంకు రుణాలు మంజూరైనా రెండేళ్ల మారటోరియం ఇచ్చింది. గడువులోగా ఇల్లు ఇవ్వకుంటే ప్రభుత్వమే లబ్ధిదారుల ఈఎంఐ చెల్లిస్తోంది.

అన్ని వసతులతో పేదలకు ఆధునిక ఇళ్లు

రాష్ట్రంలోని 88 పట్టణ స్థానిక సంస్థల (యూఎల్బీ) పరిధిలోని 163 ప్రాంతాల్లో జీ+3 విధానంలో 2,62,212 టిడ్కో ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. ఇందులో 300 చ.అ. విస్తీర్ణంలో 1,43,600 యూనిట్లు, 365 చ.అ విస్తీర్ణంలో 44,304 యూనిట్లు, 430 చ.అ విస్తీర్ణంలో 74,312 యూనిట్లు ఉన్నాయి. మొత్తం ఇళ్లలో ఫేజ్–1 కింద 1,51,298 ఇళ్లు వంద శాతం నిర్మాణం పూర్తయింది. ఈనెల 7 వరకు 1,24,680 ఇళ్లను లబ్ధిదారులకు అందించారు. ముఖ్యంగా 300 చ.అ. విస్తీర్ణంలో నిర్మించిన 1,43,600 యూనిట్లలో ఒక్కో ఇంటికి రూ.6.55 లక్షలు ఖర్చవగా, వీటిని నిరుపేదలకు ప్రభుత్వం ఉచితంగానే అందించింది. 365 చ.అ. ఇంటికి రూ.7.55 లక్షలు ఖర్చవగా, ప్రభుత్వం రూ.4.15 లక్షలు, లబ్ధిదారులు తమ వాటాగా రూ.3.40 లక్షలు చెల్లించాలి. రూ.8.55 లక్షలతో నిర్మించిన 430 చ.అ. ఇళ్లకు ప్రభుత్వం రూ.4.15 లక్షలు, లబ్ధిదారుల వాటాగా రూ.4.40 లక్షలు చెల్లించాలి.

- రెండు, మూడో కేటగిరీ ఇళ్ల లబ్ధిదారులు, రుణాలు మంజూరు చేసిన బ్యాంకులు, సంబంధిత మున్సిపాలిటీల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. రుణ వాయిదాల (ఈఎంఐ) చెల్లింపునకు 24 నెలల మారటోరియం ఉంది. 20 ఏళ్ల పాటు రుణ వాయిదాలు చెల్లించాలి. మారటోరియం గడువు లోగా లబ్ధిదారులకు ఇళ్లు అప్పగిస్తే అప్పటి నుంచి రుణ వాయిదాలు వారే కట్టాలి. ఒకవేళ గడువులోగా ఇంటిని లబ్ధిదారులకు అప్పగించకపోతే రుణ వాయిదాలను ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇదంతా బహిరంగంగానే కనిపిస్తున్నా, బాబు భజనలో తరిస్తున్న ఎల్లో మీడియాకు వాస్తవాలు చెప్పే ధైర్యం లేదు.

పేదల ఇళ్లలో చంద్రబాబు రూ.8,929.81 కోట్ల అవినీతి

- వెన్నుపోటు రాజకీయాల్లో ఆరితేరిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన అక్రమాలకు, అవినీతికీ పట్టణాల్లో ఇల్లు లేని నిరుపేదల జీవితాలను సైతం 'తాకట్టు' పెట్టారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు 2016–17లో రాష్ట్రంలో లేనంత అధికంగా నిర్మాణ వ్యయాన్ని చూపి లబ్ధిదారులను దోచుకున్నారు.
- ఏపీ టిడ్కో ద్వారా రాష్ట్రంలోని పట్టణాల్లో నివశిస్తున్న ఇళ్లు లేని పేదలు 5 లక్షల మందికి ప్రభుత్వ స్థలాల్లో 300, 365, 415 చ.అ విస్తీర్ణంలో జీ+3 విధానంలో ఫ్లాట్లు కట్టిస్తామని నమ్మబలికారు.
- 300 చ.గ విస్తీర్ణం గల ఫ్లాట్‌కు రూ.2.60 లక్షల ధర నిర్ణయించి బ్యాంకు రుణాలు ఇప్పించి, నెలకు రూ.3 వేల చొప్పున 20 ఏళ్లు చెల్లించాలని (రూ.7.20 లక్షలు) షరతు పెట్టారు.
- ఇక్కడే చంద్రబాబు బృందం నిర్మాణ కంపెనీల నుంచి ముడుపులు తీసుకుని, అధికంగా ముడుపులు ఇచ్చుకున్న కంపెనీకి అధిక ధరకు, తక్కువగా ఇచ్చిన కంపెనీకి తక్కువ ధరకు నిర్మాణ అనుమతులు కట్టబెట్టారు.
- ఈ అవినీతి లోతు ఎంతంటే.. ఆనాడు మార్కెట్‌లో ఏ ప్రైవేటు బిల్డర్ వసూలు చేయనంతగా ధర నిర్ణయించారు. 2016–17లో మార్కెట్‌లో చ.అడుగు నిర్మాణ ధర రూ.900 నుంచి రూ.1000 మధ్య ఉండగా.. చంద్రబాబు మాత్రం కంపెనీలకు రూ.2,534.75 నుంచి రూ.2034.59గా నిర్ణయించి సగటు చ.అ నిర్మాణ ధర రూ.2,203.45గా చెల్లించారు.
- అప్పటి మార్కెట్ ధరతో పోలిస్తే రూ.1203.45 అదనంగా నిరుపేదల నుంచి వసూలు చేశారు. వాస్తవానికి ప్రభుత్వం చేపట్టే నిర్మాణాలకు మార్కెట్ ధర కంటే ఇంకా తగ్గాల్సింది పోయి భారీగా పెంచేశారు.
- టీడీపీ ప్రభుత్వం తలపెట్టిన 5 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణానికి ప్లాన్ చేసిన చంద్రబాబు ప్రభుత్వం 3.15 లక్షల ఇళ్ల నిర్మాణం మొదలెట్టింది.
- తొలి విడతగా 2,08,160 యూనిట్లను 7,42,01,820 చ.అ. విస్తీర్ణంలో నిర్మాణ అనుమతులిచ్చిన చంద్రబాబు బృందం రూ.8,929.81 కోట్ల అవినీతికి పాల్పడింది.
- పేదలు 300 చ.అ. ఇంటికి బాబు ప్రభుత్వం రూ.7.20 లక్షలు భారం మోపి, 20 ఏళ్ల పాటు ప్రతినెలా వాయిదాలు కట్టాలని షరతుపెట్టింది.
- దీని ప్రకారం లబ్ధిదారులపై రూ.3,805 భారం మోపింది. 365 చ.అ. ఇంటికి రూ.50 వేలు, 430 చ.అ. ఇంటికి రూ.లక్ష వసూలు చేసింది.

బాబు అక్రమాలకు జగన్ చెక్...ప్రజాధనం ఆదా...

బాబు హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలను గుర్తించిన ప్రస్తుత జగన్ సర్కారు రివర్స్ టెండరింగ్ ద్వారా నిర్మాణ వ్యయాన్ని రూ.2,840 కోట్లకు తగ్గించింది. రూ.392 కోట్ల ప్రజాధనాన్ని ఆదా చేసింది.

- రివర్స్ టెండరింగ్‌లో చ.అడుగు నిర్మాణ వ్యయాన్ని రూ.1692 తగ్గించి, రూ.4,368 కోట్ల ప్రజా ధనాన్ని ఆదా చేసింది.
- నిరుపేదలకు కేటాయించిన 300 చ.అ. ఇంటిని ఉచితంగా (రూ.1కి) ఇవ్వడంతో 1,43,600 మంది లబ్ధిదారులకు ఈఎంఐ రూపంలో చెల్లించే రూ.10,339 కోట్ల భారం లేకుండా పోయింది.
- 365 చ.అ ఇళ్లలో 44,304 మంది లబ్ధిదారులు రూ.50 వేలు, 430 చ.అ. ఇళ్లలో 74,312 మంది లబ్ధిదారులు రూ.లక్ష చొప్పున వాటా చెల్లించాలని గత ప్రభుత్వం నిబంధన పెడితే, దాన్ని సగానికి తగ్గించి, మిగతా సగం వాటా నగదు రూ.482.32 కోట్లను ప్రస్తుత ప్రభుత్వమే చెల్లించింది.
- జగన్ ప్రభుత్వం ఉదారత ఫలితంగా రెండు, మూడు కేటగిరీల లబ్ధిదారులకు గత ధరల ప్రకారం రూ.10,797 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఆ మొత్తం రూ.4,590 కోట్లకు జగన్ సర్కారు తగ్గించింది.

సకల సదుపాయాలతో ఇళ్లు అప్పగింత

గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లకు మౌలిక సదుపాయాల కోసం రూ.306 కోట్లు కేటాయింపులకే పరిమితమయింది. ఎక్కడా పనులు చేపట్టనేలేదు. తద్భిన్నంగా జగన్ సర్కారు తాగునీరు, డ్రైనేజీ, ఎస్టీపీ, విద్యుత్తు, రోడ్లు వంటి అన్ని వసతులు కల్పించాకే ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తోంది. వసతులకు రూ.3,237 కోట్లను ప్రస్తుత ప్రభుత్వం అందించింది. అన్ని సదుపాయాలు అందుబాటులోకి వచ్చిన చోటే ఇళ్లను లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయిస్తోంది. అన్ని కేటగిరీల ఇళ్ల లబ్ధిదారులకు సేల్‌డీడ్, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు, యూజర్ చార్జీలను మినహాయించడంతో మొత్తం రూ.5,487.32 కోట్ల ప్రయోజనాన్ని పొందారు. టిడ్కో ఇళ్ల అంతర్గత నిర్వహణకు నివాసితులతోనే ప్రభుత్వం సంక్షేమ సంఘాలను ఏర్పాటు చేసి వాటికి నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తోంది. టిడ్కో ప్రాంగణాల్లో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలతో జగనన్న మహిళా మార్టులను ఏర్పాటు చేసి, వాటిని వారే నిర్వహించేలా ప్రణాళికను సిద్ధం చేసింది.

మాకు ఇదేమి ఖర్మ నారాయణా..!

- రాజకీయాలకు వేదికగా నారాయణ విద్యా సంస్థలు
- ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఎన్నికల పనులు
- రోజూ ముగ్గురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారం
- చెప్పిన పని చేయని వారికి శిక్ష
- తీవ్ర ఆవేదనలో నారాయణ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, ఉద్యోగులు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: భారీగా ఫీజులు చెల్లించి తమ విద్యా సంస్థల్లో పిల్లలకు మంచి విద్యను అందించాల్సిన టీడీపీ నేత, మాజీ మంత్రి పొంగూరు నారాయణ తన స్కూళ్లు, కాలేజీలను రాజకీయాలకు వేదికగా మార్చేశారు. చంద్రబాబు బినామీగా, టీడీపీ నేతగా, మాజీ మంత్రిగా చిరపరిచితుడైన నారాయణ ఈసారి ఎన్నికల్లో టీడీపీ తరపున నెల్లూరు నగర అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్నారు. దీంతో నారాయణ విద్యా సంస్థల్లోనే రాజకీయ కార్యక్రమాలన్నీ నిర్వహిస్తున్నారు. సంస్థలో ఉద్యోగులు, ఉపాధ్యాయులతో ఎన్నికల పనులు చేయిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకుని పిల్లలకు పాఠాలు చెప్పడానికి వచ్చిన ఉపాధ్యాయులను ఎన్నికల ప్రచారం కోసం విద్యార్థుల ఇళ్లకు పంపుతున్నారు. ఈ దఫా ఓటు టీడీపీకే వెయ్యాలని ప్రాథేయపడేలా చేస్తున్నారు.

బలవంతంగా ఎన్నికల ఉచ్చులోకి..

2019 ఎన్నికల్లో నెల్లూరు నగర నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా ఓడిపోయిన నారాయణ నాలుగున్నరేళ్లపాటు నెల్లూరుకు ముఖం చాటేశారు. ఆయనపై టీడీపీ కేడర్‌లో తీవ్ర అసంతృప్తి ఉంది. దీంతో ఈసారి టీడీపీకి ప్రచారం చేయడం కోసం తన విద్యాసంస్థల ఉద్యోగులు, ఉపాధ్యాయులను బలవంతంగా ఎన్నికల ఉచ్చులోకి లాగారు. ఇప్పటికే కొందరు ఉపాధ్యాయులు, ఉద్యోగులను రోజువారీ విధుల నుంచి తప్పించి ఎన్నికల విధులు అప్పజెప్పినట్లు సమాచారం. దాదాపు 500 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులను కలిపి నారాయణ టీం (ఎన్ టీం)గా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఆ బృందంతో గతంలో నెల్లూరు నగర నియోజకవర్గంలో ఓటర్ల వెరిఫికేషన్ చేయించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా సమాచారం, వారి మొబైల్‌కొచ్చే ఓటీపీ అడగడంతో ప్రజలు వారికి దేహశుద్ధి చేసిన ఘటనలు ఉన్నాయి. అయినా, నారాయణ ఇప్పుడు ఎన్నికల ప్రచారం కోసం వారిని ఉపయోగిస్తున్నారు. ప్రధానంగా నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గాల్లో ప్రచారం చేయిస్తున్నారు.

ప్రతి రోజూ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి..

ఎంపిక చేసిన ఉపాధ్యాయులు ఆ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థుల అడ్రస్‌లు సేకరించి, ఒక్కొక్కరూ రోజుకు ముగ్గురు విద్యార్థుల ఇళ్లకు వెళుతున్నారు. తల్లిదండ్రులతో ఎన్నికలపై చర్చిస్తున్నారు. ఈ దఫా ఓట్లు టీడీపీకే వేయాలని వారిపై ఒత్తిడి తెస్తున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే తమ యాజమాన్యం ఒత్తిడిపై వచ్చామని, ఏమీ అనుకోవద్దని ప్రాధేయపడుతున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లను సందర్శించినట్లు ఫొటోలు దిగి విద్యా సంస్థల వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేస్తున్నారు.

మాట వినకపోతే డిస్మిస్ లేదా బదిలీ

ఉన్నత చదువులు చదివిన తమకు వేతనం తక్కువైనప్పటికీ గౌరవప్రదమైన ఉద్యోగం అని చెప్పుకునేందుకు ఎక్కువ మంది నారాయణ విద్యా సంస్థల్లో చేరుతున్నారు. ఏళ్ల తరబడి అదే సంస్థలో పని చేస్తున్నారు. నారాయణ ప్రత్యక్ష ఎన్నికల్లోకి వచ్చిన 2019 నుంచి నారాయణ సంస్థల ఉద్యోగులు, ఉపాధ్యాయులను రాజకీయ పనులకు వాడుకుంటున్నారు. ఉద్యోగులను భయపెట్టి మరీ ఎన్నికల పనులు చేయిస్తున్నారని విద్యాసంస్థ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు తిరస్కరించిన ఉద్యోగులను పలు సాకులతోఉద్యోగం నుంచి తొలగించడమో, సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడమో చేస్తున్నారని ఓ ఉద్యోగి వాపోయారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన శ్రేణులు



వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన శ్రేణులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్

భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం తోలేరు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భీమవరంలోని ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే గ్రంధి మాట్లాడుతూ ఏపీలో టీడీపీ తుడిచిపెట్టుకుపోయే రోజు దగ్గరలోనే ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రగడ గోపాలం, మైలవరపు నర్సింహమూర్తి, ప్రగడ సూర్యనారాయణ, ప్రగడ ఏడుకొండలు, మైలవరపు దానయ్య, మైలవరపు శ్రీను, కోళ్ల పుల్లారావు, గొల్లకోటి ఆదినారాయణ, గంధం సాయి, ఈనే ఈశ్వరరావు, మైలవరపు చిన్న సత్యనారాయణ, పూసల యేసు, సింగం శెట్టి ప్రసాద్, దావాల శ్రీను, ప్రగడ వెంకట సత్యనారాయణ, కొప్పునీడి వెంకట సత్యనారాయణ తదితరులున్నారు.

దర్శి టీడీపీలో భగ్గుమన్న విభేదాలు

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా గోరంట్ల రవికుమార్ నియామకంపై ఆగ్రహం
- సామూహిక రాజీనామాలకు సిద్ధమని అధిష్టానానికి అల్టిమేటం
- టీడీపీ సమావేశం రసాభాస



టీడీపీ నేతల వాగ్వాదం

దర్శి: టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్‌కు తాము మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని ఆ పార్టీ మండలాల అధ్యక్షులు, నాయకులు స్పష్టం చేశారు. టీడీపీ శ్రేణులు, వివిధ హోదాల్లోని నాయకులతో ఆ పార్టీ కార్యాలయంలో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. దర్శి మండల టీడీపీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ అధ్యక్షుడు వాసు, ముండ్లమూరు మాజీ ఎంపీపీ వెంకట్రావు, కురిచేడు మండల మాజీ అధ్యక్షుడు నాగరాజు, దొనకొండ మండల అధ్యక్షుడు శివకోటేశ్వరరావు, తాళ్లూరు మండల అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. ఎవరినడిగి రవికుమార్‌ను ఇన్‌చార్జిగా రవికుమార్‌కు ఇచ్చారంటూ అధిష్టానంపై మండిపడ్డారు. అధిష్టానానికి అనుకూలంగా ఉండే రియల్టర్లు, డబ్బున్న వాళ్లను తెచ్చుకుంటున్నారని, వాళ్లు ఇక్కడ ఓడిపోగానే వెళ్లిపోతున్నారని, దీంతో ఇక్కడ పార్టీకి దిక్కు లేకుండాపోతోందన్నారు. రియల్ ఎస్టేట్ చేసే వాళ్లందరికీ దర్శి కనబడుతుందని, బయట నుంచి వచ్చిన మన్నెం వెంకటరమణ, కదిరి బాబూరావు, శిద్దా రాఘవరావు, పమిడి రమేష్, వేమా సుబ్బారావు వంటివారు ఎన్నికలప్పుడు వచ్చి తర్వాత వెళ్లిపోయారని, అలాంటి నాయకులకు టికెట్లు ఇవ్వవద్దని కోరారు. స్థానికులు కాకపోవడం వల్ల ఓడిన వెంటనే వెళ్లిపోయి నియోజకవర్గ ప్రజలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సామూహిక రాజీనామాలకు సిద్ధం

దర్శి సీటును జనసేనకు ఇచ్చినా తమకు ఇబ్బంది లేదని.. ఇక్కడ నివాసం ఉండే వారికే టికెట్ ఇవ్వాలని పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. స్థానికులకు టికెట్ ఇవ్వకపోతే నియోజకవర్గంలోని సర్పంచ్‌లు, మండల టీడీపీ అధ్యక్షులు, అన్ని హోదాల్లో ఉన్న నాయకులు రాజీనామాలకు సైతం సిద్ధమని ప్రకటించారు. ఇప్పటివరకు దర్శిలో టీడీపీ ఇన్‌చార్జ్ లేకపోయినా పార్టీ ఆదేశానుసారం నియోజకవర్గంలో అన్ని కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికిప్పుడు టీడీపీ ఇన్‌చార్జిని ప్రకటించడం బాధాకరమన్నారు. మూడేళ్లుగా టీడీపీకి నియోజకవర్గ ఇన్‌చార్జి లేకపోవడం, స్థానిక నాయకులతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా టీడీపీ ఇన్‌చార్జిని ప్రకటించడం చాలా బాధాకరమన్నారు. దీంతో సమావేశం ఆద్యంతం రసాభాసగా మారింది. గతంలో ఇన్‌చార్జిలను ప్రకటించినప్పుడు ఏం చేశారని రవికుమార్‌కు మద్దతుగా కొందరు మాట్లాడారు. దీంతో పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి.

రాష్ట్రంలో ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

- చంద్రబాబులో ఓటమి భయం కనిపిస్తోంది
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రాయదుర్గం/ కళ్యాణదుర్గం రూరల్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన అనంతపురం జిల్లా రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని 175కు 175 అసెంబ్లీ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ గెలుస్తుందని చెప్పారు. రెండోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రమాణం చేస్తారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబులో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. అందుకే పొత్తుల కోసం ఢిల్లీలో వెంపర్లాడాడని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇప్పటికే నిర్వహించిన మూడు 'సిద్ధం' సభలు సూపర్ సక్సెస్ కావడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఆదివారం బాపట్ల జిల్లా కొరిశపాడులో జరిగే సిద్ధం సభ కూడా దద్దరిల్లిపోయేలా ఉంటుందన్నారు. కుప్పంలోనూ చంద్రబాబు ఓడిపోతాడని పెద్దిరెడ్డి తెలిపారు.

వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీల చించివేత

కళ్యాణదుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డులో



శనివారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుతూ పట్టణంలో భారీగా ఫ్లెక్సీలను ఏర్పాట్లు చేశారు. దీన్ని ఓర్వలేని టీడీపీ కార్యకర్తలు శనివారం ఉదయం ఫ్లెక్సీలను చించేశారు. మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలోనూ ఫ్లెక్సీలను ఇదే విధంగా చించేశారు.

టీడీపీలో ఎగసిన ఆగ్రహ జ్వాలలు

- యలమంచిలి టికెట్ జనసేనకు ఇచ్చారని తెలిసి కుర్చీలు, సామగ్రి ధ్వంసం చేసిన తమ్ముళ్లు
- రాజీనామాలు చేస్తామంటూ పోలవరం నేతల హెచ్చరిక

పొత్తుల వ్యవహారం పలు జిల్లాల్లో చిచ్చురేపింది. ఇప్పటికే జనసేన పొత్తు ఖరారు కాగా.. తాజాగా బీజేపీ కూడా చేతులు కలపడం.. సీట్ల కేటాయింపులు కూడా జరిగిపోవడంతో ఆయా నియోజకవర్గాల్లోని టీడీపీ ఆశావహులు భగ్గుమన్నారు. కొన్ని చోట్ల శనివారం తమ అనుచరులతో నిరసన గళాలు వినిపించారు. ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకొని కొనసాగుతుంటే తమ ఆశలను నట్టేటా ముంచారని అధినేతపై మండిపడ్డారు. అనకాపల్లి జిల్లా యలమంచిలిలో పార్టీ సమావేశంలో కుర్చీలు, సామగ్రి ధ్వంసం చేసి టీడీపీ శ్రేణులు మండిపడ్డారు. పలు చోట్ల నేతలు రాజీనామాలకు సిద్ధపడుతున్నారు.



జనసేనకు టికెట్ కేటాయింపుపై కుర్చీలు విరగ్గొట్టిన యలమంచిలి టీడీపీ నాయకులు

యలమంచిలి రూరల్/సాక్షి ప్రతినిధి, ఏలూరు /సాక్షి, పుట్టపర్తి/పాడేరు: పొత్తులో భాగంగా అనకాపల్లి జిల్లా యలమంచిలి టికెట్ జనసేనకు కేటాయిస్తున్నట్లు టీడీపీ అధిష్టానం నుంచి వచ్చిన సమాచారం ఆ పార్టీ శ్రేణుల్లో ఆగ్రహజ్వాలలు రగిలించింది. ఐదేళ్లు పార్టీ కోసం కష్టపడిన వారిని కాదని జనసేనకు టికెట్ కట్టబెట్టడమేమిటని ప్రశ్నిస్తూ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భగ్గుమన్నారు. తమ నేతకు సీటు ఇవ్వకపోతే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని పార్టీ అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. ఈ మేరకు తమ అసంతృప్తిని తెలియజేస్తూ శనివారం యలమంచిలి పట్టణంలోని కల్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశంలో కుర్చీలు, సామగ్రి ధ్వంసం చేశారు. సీనియర్లంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలు వేదికపైకి దూసుకెళ్లడంతో సమావేశం రసాభాసగా మారింది. ఒకరినొకరు తోసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఏకపక్ష నిర్ణయంతో ఐదేళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావుకు తీవ్ర అన్యాయం చేశారని పలువురు నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. ప్రగడ నాగేశ్వ్రరావుకు మొండిచెయ్యి చూపిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. అధిష్టానం నుంచి సానుకూల నిర్ణయం రాకపోతే సీనియర్లతోపాటు కార్యకర్తలంతా మూకుమ్మడిగా రాజీనామా చేయాలని నిర్ణయించారు.

పోలవరంలో పొత్తు రగడ

ఏలూరు జిల్లా పోలవరంలో పొత్తు రగడ తారస్థాయికి చేరింది. టికెట్ జనసేనకు కేటాయించామని టీడీపీ నేతలకు పార్టీ స్పష్టత ఇవ్వడంతో అసంతృప్తి ఒక్కసారిగా భగ్గుమంది. శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాస్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించి పార్టీ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలవరం తెలుగుదేశం పార్టీలో ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యేల మధ్య ఏళ్ల తరబడి నుంచి టికెట్ కోసం ఆధిపత్య పోరు నడుస్తోంది. అయితే ఇద్దరిలో ఎవరికి వచ్చినా ఫర్వాలేదు.. ఎట్టి పరిస్థితుల్లో జనసేనకు కేటాయించవద్దంటూ జిల్లా అధ్యక్షుడు మొదలుకొని జాతీయ అధ్యక్షుడి వరకు అందరికీ విన్నవించారు. కట్ చేస్తే.. ఈ సీటు జనసేనకు కేటాయించి.. పొత్తు ధర్మం పాటించండి అంటూ చంద్రబాబు నాయుడు నుంచి ఫోన్ రావడంపై బొరగం శ్రీనివాస్ వర్గం మండిపడుతోంది. శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్ నేతృత్వంలో బుట్టాయగూడెంలో ఏడు మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి సీటు ఇవ్వకపోతే సామూహిక రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

అయోమయంలో టీడీపీ శ్రేణులు

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో అభ్యర్థి ఎంపిక టీడీపీకి తలనొప్పిగా మారింది. నియోజకవర్గంలో నలుగురైదుగురు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. దీంతో ఎవరిని సీటు వరిస్తుందో తెలియని పరిస్థితి. ఈ సారీ జనసేనకో, బీజేపీకో కేటాయిస్తారనే ప్రచారం సాగుతోంది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, కిల్లు రమేష్‌నాయుడు, ఎంవీఎస్ ప్రసాద్ తదితరులు టీడీపీ టికెట్ ఆశిస్తున్నారు.


'శంఖారావం'ను పట్టించుకోని నేతలు

నారా లోకేశ్ చేపట్టిన శంఖారావ సభలు 'శంకా'రావాలుగా మారిపోతున్నాయి. పుట్టపర్తి జిల్లాలో శంఖారావ సభలకు శుక్రవారం వచ్చిన లోకేశ్ టికెట్ల ఖరారుపై స్పష్టత ఇస్తారని స్థానిక టీడీపీ నేతలు భావించారు. కానీ ఆయన ప్రభుత్వంపై విమర్శలకే పరిమితమయ్యారు. ఫలితంగా ధర్మవరం టికెట్ ఆశిస్తున్న పరిటాల శ్రీరామ్, కదిరిపై ఆశలు పెట్టుకున్న వెంకటప్రసాద్, పుట్టపర్తి టికెట్ కోరుతున్న పల్లె రఘునాథరెడ్డి అలకబూనారని తెలిసింది. బీజేపీతో పొత్తులో భాగంగా హిందూపురం పార్లమెంటులో ఏ సీటు ఇస్తారనే దానిపై టీడీపీ నాయకుల్లో గుబులు రేగుతోంది. లోకేశ్ శంఖారావం సభలను కీలక నేతలు పట్టించుకోలేదు. మడకశిరలో గుండుమల తిప్పేస్వామి, పెనుకొండలో బీకే పార్థసారథి వర్గాలు లోకేశ్ సభలకు గైర్హాజరయ్యాయి. నాయకులు పుట్టపర్తిలో పల్లె రఘునాథరెడ్డి లేకుండా ఫ్లెక్సీలు, పేపరు ప్రకటనలు రావడం గమనార్హం. పల్లెకు టికెట్ వద్దని కొందరు తెగేసి చెబుతున్నట్టు తెలిసింది.

సామాజిక రంగ వ్యయంలో

దక్షిణాదిలో ఏపీనే టాప్

- సామాజిక రంగ కేటాయింపులు, వ్యయంపై కాగ్ గణాంకాలు వెల్లడి
- ఏపీ కేటాయింపులు రూ.1.30 లక్షల కోట్లు
- ఆర్థిక సంవత్సరంలో పది నెలల్లో వ్యయం రూ.1.07 లక్షల కోట్లు
- ఇది ఏకంగా 82.54 శాతం
- సమర్థంగా సామాజిక రంగ నిధుల వినియోగం
- ఏపీ తర్వాత కేటాయింపులు, వ్యయంలో తమిళనాడు
- సామాజికాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్
- పేదల విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం
- నవరత్నాలు, ఇతర సంక్షేమ పథకాలతో పేదల అభ్యున్నతి



సాక్షి, అమరావతి: పేదలను విద్యావంతులు, ఆరోగ్యవంతులుగా చేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నవరత్నాలు, ఇతర సంక్షేమ పథకాలపై అత్యధిక వ్యయం చేస్తున్నారు. పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రభుత్వ రంగ విద్య అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి పేదింటి పిల్లవాడూ లేదా అమ్మాయి చదువు మధ్యలో ఆపేయకుండా అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన వంటి అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలనూ అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్నారు. అంతర్జాతీయ స్థాయి సిలబస్‌ను పిల్లలకు అందిస్తున్నారు. అదే విధంగా ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించి, అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు. పేదల ఇంటి వద్దకే వైద్యాన్ని చేరుస్తున్నారు. గ్రామీణ, పట్టణాభివృద్ధిపైనా దృష్టి కేంద్రీకరించారు. బడి పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. గ్రామాలు, నగరాల్లో పారిశుద్ధ్యాన్ని పెంపొందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రక్షిత మంచి నీరు అందిస్తున్నారు. ఇలా సామాజిక రంగానికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట వేస్తున్నారు. తద్వారా గత ఐదేళ్లుగా సామాజిక రంగ కేటాయింపులు, వ్యయంలో మన రాష్ట్రం ముందుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023–24) తొలి పది నెలల్లోనూ (ఏప్రిల్ నుంచి జనవరి వరకు) సామాజిక రంగ కేటాయింపులతో పాటు వ్యయంలోనూ దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఈ విషయాన్ని కాగ్ గణాంకాలు వెల్లడించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపులు, నెలవారీ వివిధ రంగాలకు చేసిన వ్యయాలపై కాగ్ గణాంకాలను వెల్లడించింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వం సామాజిక రంగానికి రూ.1,30,366 కోట్లు కేటాయించింది. ఇందులో పది నెలల్లోనే రూ.1,07,610 కోట్లు ఖర్చు చేసినట్లు కాగ్ తెలిపింది. ఇది ఏకంగా 82.54 శాతం. సామాజిక రంగానికి ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు, ఆ నిధులను సమర్థంగా వినియోగించడంలో దక్షిణాదిలో మిగతా రాష్ట్రాలు వెనకబడ్డాయని కాగ్ గణాంకాలు వెల్లడించాయి. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ తరువాత స్థానంలో తమిళనాడు రాష్ట్రం ఉంది. మూడో స్థానంలో కర్నాటక,, నాలుగో స్థానంలో తెలంగాణ,, ఐదో స్థానంలో కేరళ రాష్ట్రాలు ఉన్నట్లు కాగ్ గణాంకాలు స్పష్టం చేశాయి.

సామాజిక రంగ వ్యయం అంటే..

సామాజిక రంగ వ్యయం అంటే విద్య, వైద్య, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, పౌష్టికాహారం, సంక్షేమం, పారిశుద్ధ్యం, మంచి నీటి సరఫరాపై చేసిన వ్యయంగా పరిగణిస్తారు. సామాజిక రంగ వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కొలబద్దగా కాగ్, ఆర్‌బీఐ పరిగణిస్తాయి.


పులివెందుల నియోజకవర్గంలోని చిత్రావతి రిజర్వాయర్ నుంచి గిడ్డంగివారిపల్లె వద్ద రిజర్వాయర్ వరకు కొనసాగుతున్న పైపులైన్ పనులు


యురేనియం బాధిత గ్రామాల్లో సాగులో ఉన్న అరటి పంట

యురేనియంపై పచ్చ విషం

ఉన్నది లేనట్లు...లేనిది ఉన్నట్లు ఎత్తిచూపుతున్న ఎల్లో మీడియా


బాబుకోసం అడ్డమైన రాతలతో తప్పదారి పట్టిస్తున్న రామోజీ

- యురేనియం బాధిత గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జగన్ కృషి
- దానికోసం రూ. 198 కోట్లతో చురుగ్గా రిజర్వాయర్ నిర్మాణ పనులు
- ఇప్పటికే 53 శాతం మేర పూర్తయిన పనులు
- తుంగభద్ర, కృష్ణా నీటి సరఫరాకు చిత్రావతి నుంచి ప్రత్యేక పైప్‌లైన్
- ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా ప్రాజెక్టుపై సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి

ఉన్నది లేనట్టు... లేనిది ఉన్నట్టు... భ్రమింపజేయడం పచ్చపత్రికల లక్ష్యం. ప్రతి అంశాన్నీ సర్కారుకు ముడిపెట్టి ప్రజలను తప్పదారి పెట్టించాలన్నది వారి వ్యూహం. ఎలాగైనా జగన్ సర్కారును అప్రదిష్టపాలు చేయాలన్నది వారి సంకల్పం. కానీ వాస్తవాలు తెలిసిన ప్రజల విజ్ఞత ముందు వారికుట్రలు ఎన్నైనా కొట్టుకుపోవడం ఖాయం. పులివెందుల ప్రాంతంలోని యురేనియం కార్పొరేషన్ ప్రాజెక్టుపై వండివార్చిన అడ్డగోలు కథనాన్ని అందరూ ఛీదరించుకుంటున్నారు. అక్కడి ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు తెలిసిన జనాలు ఆ అబద్ధాలను నిర్ద్వందంగా ఖండిస్తున్నారు.

సాక్షి రాయచోటి/వేముల

పులివెందుల ప్రాంత నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నెలకొల్పిన యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(యూసీఐఎల్) ప్రాజెక్టుపై ఇప్పుడు పచ్చ పత్రికలు విషం చిమ్ముతున్నాయి. వైఎస్సార్ కుటుంబంపై దుమ్మెత్తి పోయడమే లక్ష్యంగా ఎల్లో మీడియా ప్రతి అంశాన్నీ వక్రీకరిస్తోంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యురేనియం బాధిత గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని సంకల్పించారు. అంతేగాకుండా గ్రామాల్లో పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తేనే మరోపక్క తాగు, సాగునీటికోసం ప్రత్యేక రిజర్వాయర్ నిర్మాణం మొదలుకొని పైపులైన్ల ద్వారా తుంగభద్ర, కృష్ణా నీటిని తీసుకొచ్చేందుకు శ్రీకారం చుట్టారు. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులను కేటాయించి...నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా చర్యలు తీసుకున్నారు. కేవలం 15 నెలల వ్యవధిలోనే సగానికి పైగా ప్రాజెక్టు పనులు పూర్త యినా మార్చి వచ్చినా ఏమార్చారంటూ తప్పుడు కథనాన్ని ప్రచురించారు.



శరవేగంగా రిజర్వాయర్ పనులు

వేముల మండలంలోని యురేనియం బాధిత గ్రామాలైన కేకే కొట్టాల, కణంపల్లె, మబ్బుచింతలపల్లె, తుమ్మలపల్లె, రాచకుంటపల్లె, భూమయ్యగారిపల్లె గ్రామ ప్రజల శాశ్వత పరిష్కారానికి రిజర్వాయర్ నిర్మాణమే ప్రధానమని భావించిన ప్రభుత్వం వేగంగా పనులు జరిగేలా చూస్తోంది. వైద్య శిబిరాలు, ఇతర ప్రత్యేక చర్యలు తీసుకుని వారి ఆరోగ్యంపై పత్యేక శ్రద్ధ తీసుకున్నారు. భూములు కోల్పోయిన రైతుల కుటంబాల్లో ఉద్యోగావకాశాలు కల్పించారు. స్వచ్ఛమైన నీటిని అందించాలన్న లక్ష్యంతో ప్రత్యేకంగా రిజర్వాయర్, భూసేకరణ, చిత్రావతి నుంచి రూ. 1113 కోట్లు అంచనా వ్యయంతో రిజర్వాయర్ రూపొందించారు. వేంపల్లె మండలం గిడ్డంగివారిపల్లె వద్ద 2022 నవంబర్‌లో పనులకు భూమి పూజ చేశారు. యురేనియం బాధిత గ్రామాల్లో 10వేల ఎకరాలకు సాగునీటితో పాటు 6 గ్రామాల ప్రజలకు తాగునీటిని అందించేందుకు చేపట్టిన పనులు చురుగ్గా సాగుతున్నాయి. నిర్మాణ పనులు 53శాతం పూర్తయ్యాయి. అలాగే కాలువల పనులు కూడా వేగవంతంగా చేస్తున్నారు. లింగాల మండలం పార్నపల్లె వద్దనున్న చిత్రావతి ప్రాజెక్టు నుంచి పైపులకు నీటిని ఎత్తిపోతల ద్వారా తరలించనున్నారు.

సాగునీటికి ప్రత్యేక చర్యలు

యురేనియం బాధిత గ్రామాల్లో తోటల్లోని బోరుబావుల్లో నీరు సైతం కలుషితం అవుతుందన్న శాస్త్రవేత్తల నివేదికల మేరకు ఆయా గ్రామాల పొలాలకు కూడా సూక్ష్మ సేద్యం ద్వారా సాగునీరు అందించాలని సంకల్పించారు. పైపులైన్లతోపాటు తోటలకు నీరు అందించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా పనులు కూడా చేస్తున్నారు. సుమారు 10 వేల ఎకరాలకు సూక్ష్మ సేద్యంతోపాటు ఐదు వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కింద సాగునీటిని అందించనున్నారు.

త్వరలోనే సమస్యల పరిష్కారం

యురేనియం బాధిత గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కూడా యూసీఐఎల్ చర్యలు చేపట్టింది. తుమ్మలపల్లె సమీపంలో 2007 నవంబర్‌లో యురేనియం తవ్వకాలు చేపట్టేందుకు రూ.1106కోట్లతో కర్మాగారాన్ని నిర్మించింది.

- 2013లో యూసీఐఎల్ యురేనియం ఉత్పత్తి ప్రారంభించింది. ముడిపదార్థాన్ని శుద్ధి చేయగా వచ్చే వ్యర్థాలను కె.కె.కొట్టాల సమీపంలోని టెయిలింగ్ పాండ్‌కు తరలిస్తున్నారు.
- 2016లో భారీ వర్షాలతో వ్యర్థజలాలు భూగర్భజలాల్లో కలుషితమయ్యాయని, బోర్లలో కలుషిత నీరు వస్తోందని, పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన చేశారు. అప్పట్లో రైతులు ఈ విషయాన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, యూసీఐఎల్ సీఎండీతో మాట్లాడి పరిష్కారానికి చొరవ చూపుతూ వస్తున్నారు.
- సంస్థ టెయిలింగ్ పాండ్‌లో 1.5 మీటర్ల మట్టి వేసి దానిపై 1.5 ఎం.ఎం హెచ్‌డీపీ షీట్ వేసి యురేనియం వ్యర్థాలను నింపుతోంది. ఇందుకోసం యూసీఐఎల్ రూ.39కోట్లు ఖర్చు చేసింది.
- యురేనియం పరిసర గ్రామాల్లో యూసీఐఎల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ గ్రామాలకు వైద్య బృందాలు వెళ్లి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేస్తున్నారు. గ్రామాల్లో రూ.60లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను యూసీఐఎల్ నిర్మించింది.

బాబుకు మేలు చేకూర్చేందుకు రామోజీ తాపత్రయం

ప్రతి అంశాన్నీ బాబుకు మేలు చేసే విధంగా కట్టుకథలతో తప్పుదారి పట్టించేందుకు రామోజీ తెగ తాపత్రయపడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2021లో శంకుస్థాపన చేసి 2022 నవంబర్‌లో పనులకు భూమి పూజ చేయగా 32 నెలల కిందటే పనులు ప్రారంభించినట్లు ఈనాడులో తప్పుడు కథనాలు అల్లడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రూ. 650 కోట్లతో చేపట్టిన ఎత్తిపోతలతోపాటు పైపులైన్ల పనులకు సుమారు రూ. 135 కోట్లు ఖర్చు చేశారు. 48 కిలోమీటర్ల మేర తవ్వాల్సిన కాలువ పనులకు సంబంధించి దాదాపు 20 కిలోమీటర్లకు పైగా పూర్తి చేశారు. మరో 13 కిలోమీటర్ల వరకు పైపులను కూడా అమర్చారు. కొన్నిచోట్ల అటవీశాఖ భూముల పరిధిలో పైపులైన్ పనులు చేయాల్సి ఉన్నందున అనుమతుల కోసం నిరీక్షిస్తున్నారు. దానినీ రాజకీయం చేయాలని ఈనాడు చూస్తోంది.

చురుగ్గా సాగుతున్న పనులు

పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండలం గిడ్డంగివారిపల్లె సమీపంలో రిజర్వాయర్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. యురేనియం గ్రామాలకు సాగు, తాగునీరు అందించేందుకు రూ.198కోట్లతో 1.05 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణ పనులు చేపట్టాం. ఇప్పటికే 53 శాతం పనులు పూర్తయ్యాయి. రూ. 103 కోట్లతో సకాలంలో పనులు పూర్తయ్యేలా కాంట్రాక్టర్ల ద్వారా చేయిస్తున్నాం.

– వాసుదేవరెడ్డి, నీటిపారుదలశాఖ అధికారి

రేవంత్, బాబు మధ్య అదే చర్చ

- బేగంపేట ఎయిర్‌పోర్టులో రెండు గంటలు భేటీ
- రేవంత్‌ను కలిసిన తరువాతే చంద్రబాబు.. అమిత్‌షాను కలిశారు
- ఎన్నికల తరువాత రేవంత్‌ను బీజేపీలోకి తెస్తానని అమిత్ షాకు బాబు మాటిచ్చారు
- బీఆర్‌ఎస్ నేతలు బాల్క సుమన్, క్రాంతికిరణ్, నరేందర్ ఆరోపణ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు చంద్రబాబుతో రెండు గంటలపాటు బేగంపేట ఎయిర్ పోర్టులో చర్చలు జరిపారని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు. రేవంత్‌ను కలిసిన తర్వాతే చంద్రబాబు.. అమిత్ షాను కలిశారని వివరించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్‌ను బీజేపీ వైపు తీసుకొస్తానని చంద్రబాబు అమిత్ షాకు హామీ ఇచ్చారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో శనివారం మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, క్రాంతి కిరణ్, నన్నపనేని నరేందర్, బీఆర్‌ఎస్ నేతలు దేవీప్రసాద్, రాకేష్ కుమార్, గట్టు రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. మోదీ వద్ద బీజేపీ సీఎంలకు దొరకని ప్రాధాన్యత కాంగ్రెస్ సీఎం రేవంత్‌కు దొరుకుతోందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ బీజేపీతో జత కట్టడం ఖాయంగా కనిపిస్తోందని బీఆర్‌ఎస్ నేతలు అభిప్రాయపడ్డారు. మోదీని రేవంత్ పెద్దన్నగా సంబోధించిన తర్వాత వారిద్దరి బంధం బలపడిందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ మరో ఏక్‌నాథ్ షిండే, హిమంత బిశ్వశర్మగా మారుతారని ఆరోపించారు.

బాబు మాదిరిగానే తెలంగాణలో ఇప్పుడు మళ్లీ కరువు

బాబు సీఎంగా ఉండగా తెలంగాణలో కరువు ఉండేదని, ఇప్పుడు చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణలో మళ్ళీ కరువు వచ్చిందని వారు విమర్శించారు. రేవంత్ పత్రికల్లో ఇచ్చే అధికారిక ప్రకటనల్లో ఇప్పటికే మార్పు వచ్చిందనీ, ఉప ముఖ్యమంత్రి భట్టి ఫొటో ప్రకటనల్లో అదృశ్యమయ్యిందన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ ప్రకటనల్లో అమిత్ షా, చంద్రబాబు ఉంటారని ఆరోపించారు. గతంలో చంద్రబాబు ఆదేశాల మేరకే తెలంగాణ ఉద్యమంపై రేవంత్ రైఫిల్ ఎక్కు పెట్టారని గుర్తు చేశారు. రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నరేంద్రమోడీ చేతిలో పెడుతున్న తీరును కాంగ్రెస్ శ్రేణులు గమనించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రభుత్వం మారుతుందని బీజేపీ నేతలు ఇస్తున్న ప్రకటనలు రేవంత్‌ను దృష్టిలో పెట్టుకుని ఇస్తున్నవేనని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు.

తెలంగాణ

తాగాడు.. కారును తగలేశాడు



షాద్‌నగర్ రూరల్: తాగిన మైకంలో తన కారునే తగులబెట్టుకున్నాడు ఓ యువకుడు.. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులో చోటుచేసుకుంది. పట్టణ సీఐ ప్రతాప్‌లింగం కథనం ప్రకారం.. నారాయణపేట జిల్లా మరికల్‌కు చెందిన కుమార్ క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నివాసం ఉంటున్నాడు. కొన్ని నెలల క్రితం ఫైనాన్స్‌లో కారు కొన్నాడు. కొంత కాలం కిస్తులు కట్టిన కుమార్ ఈ నెల వాయిదా చెల్లించలేదు. రెండు రోజులుగా ఇంటికి కూడా వెళ్లడం లేదు. దీంతో కుటుంబ సభ్యులు కుమార్‌కు ఫోన్‌చేసి అనవసరంగా బయట తిరగకుండా పని చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు కారు కిస్తు కట్టాలని ఫైనాన్స్‌వాళ్లు ఫోన్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో కుమార్ శనివారం హైదరాబాద్ నుంచి మరికల్ బయలుదేరాడు. మార్గమధ్యలో మద్యం తాగి పట్టణ సమీపంలోని అనూస్ జంక్షన్‌వద్ద ఉన్న వెంచర్‌లోకి కారును తిప్పాడు. వెంచర్ నిర్మానుష్యంగా ఉండటంతో తాగిన మైకంలో కారులో నుంచి డీజిల్‌తీసి కారుపై పోసి నిప్పంటించాడు. కాలిపోతున్న కారును ఫొటోలు, వీడియోలు తీస్తుండగా రహదారిపై వెళ్తున్న కొందరు వెంచర్‌లోకి వచ్చి ఆరా తీశారు. తాగిన మత్తులో ఉన్న కుమార్ కారు తనదేనని, తానే నిప్పంటించానని చెప్పాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఫైరింజన్ సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. కుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

సామాజిక ప్రగతిని మార్కెట్ శక్తులకు వదిలేశారు

- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- పౌర హక్కుల సంఘం 50 వసంతాల ముగింపు సభలు ప్రారంభం


పౌర హక్కుల సంఘం సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్: నేటి ప్రభుత్వాలు సామాజిక ప్రగతిని మార్కెట్ శక్తులకు వదిలి వేశాయని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, కానీ దీనికి భిన్నంగా దేశ సహజ సంపదను కార్పొరేట్ శక్తుల వశం చేస్తున్నారని.. దీనికి వ్యతిరేకంగా ప్రజలే పోరాటం చేయలని పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం 50 వసంతాల ముగింపు సభలు ప్రారంభమైయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ సభల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి భూములు ఆస్తి కాదని, వాటిని అమ్ముకునే హక్కు ప్రభుత్వానికి లేదని అన్నారు. ప్రభుత్వం ఆస్తులకు ట్రస్టీ మాత్రమేనని, ప్రజలే హక్కుదారులని తెలిపారు. నిజాం ప్రభువు పది లక్షల ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇచ్చారని.. ఇప్పుడు ఆ భూమి అంతా ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. 90 శాతం వికలాంగుడైన సాయిబాబా అనేక జబ్బులతో బాధపడుతున్నా బెయిల్ ఇవ్వడానికి కూడా కోర్టులు నిరాకరించాయని, దీని వెనుక ప్రభుత్వం ఉందని అన్నారు. నేడు చట్టసభల కార్యక్రమాలు ప్రజలు కోరుకుంటున్నట్లుగా జరగడం లేదన్నారు. పోలీసులు చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ రాజ్యం స్వభావమే అణచివేత, హింస అన్నారు. ఉపాచట్టాన్ని రద్దు చేయాలని కోరినప్పటికీ అది జరగకపోవడం విచాకరమన్నారు. కొత్త ప్రభుత్వంలో కూడా పోలీసుల తీరు ఒక్క శాతమైనా మారలేదన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాలని కోరారు. మాజీ కేంద్ర సమాచార కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ పాలకులు ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటున్నారని, అది సరైంది కాదని అన్నారు. రియల్ ఎస్టేట్‌కు భూములను అమ్ముకునే హక్కు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కాత్యాయని, సామాజికవేత్త హర్షమందర్, సీనియర్ జర్నలిస్టులు అర్ఫాఖానూం షేర్వానీ, కె.శ్రీనివాస్, ప్రొఫెసర్ మధుప్రసాద్ పాల్గొన్నారు.

ఐ ఫోన్ 11 ప్రో మ్యాక్స్ రూ.8 వేలే..!

- తక్కువ ధరకే బ్రాండెడ్ మొబైల్ ఫోన్‌లంటూ సైబర్ నేరగాళ్ల మోసం
- ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్‌లలో ఫేక్ యాడ్స్ పెడుతున్న మోసగాళ్లు
- అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని హెచ్చరిస్తున్న సైబర్ నిపుణులు

సాక్షి, హైదరాబాద్: రోజుకో కొత్త తరహా మోసంతో సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాలో పొంచి ఉంటున్నారు. అమాయకుల అత్యాశను సొమ్ము చేసుకోవడానికి మోసపూరిత ప్రకటనలు గుప్పిస్తున్నారు. తాజాగా 'ఐ' ఫోన్‌లు సహా ఇతర బ్రాండెడ్ ఫోన్లన్నీ తక్కువ ధరకే అంటూ ఊరిస్తూ.. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్‌లలో ఫేక్ ప్రకటనలు ఇస్తున్నట్టు సైబర్ భద్రతా నిపుణులు పేర్కొంటున్నారు. మార్కెట్‌లో వాస్తవంగా రూ. 31 వేలకు పైగా ఉన్న ఐఫోన్ 11 ప్రో మ్యాక్స్‌ను కేవలం రూ. 8 వేలకే విక్రయిస్తున్నట్టు సైబర్ నేరగాళ్లు ప్రకటనలు ఇస్తున్నారని, వాటిని నమ్మవద్దని భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రూ.37 వేలకుపైగా ధర ఉన్న వన్‌ప్లస్ –7టీ 256 జీబీ ఫోన్ రూ.5 వేలకే అని, రూ.53 వేలకు పైగా ధర ఉన్న సామ్‌సంగ్ గెలాక్సీ నోట్ 10 ప్లస్ రూ.7 వేలకే విక్రయిస్తున్నట్లు సైబర్ నేరగాళ్లు టెలిగ్రామ్, ఇన్‌స్టాగామ్‌లలో తప్పుడు ప్రకటనలు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో ఐ ఫోన్ సహా పలు బ్రాండెడ్ మొబైల్ ఫోన్లను తక్కువ ధరకే సొంత చేసుకోవచ్చన్న తొందరలో కొందరు అమాయకులు వీరి బారిన పడుతున్నారు. ఇలాంటి ప్రకటనల్లోని లింక్‌లపై క్లిక్ చేసి వ్యక్తిగత, బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వడంతోపాటు, సైబర్ నేరగాళ్లు సూచించినంత డబ్బులు పంపిన తర్వాత కానీ వారు మోసపోయినట్టు గుర్తించడంలేదు. ఈ తరహా తప్పుడు ప్రకటనలు నమ్మి మోసపోవద్దని, సైబర్ నేరగాళ్లు పంపే మెసేజ్‌లలోని అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయవద్దని సైబర్ భద్రతా నిపుణులు చెపుతున్నారు.

హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనం

- ఈ నెల 14 నుంచి 17 వరకు నిర్వహణ .. రాష్ట్రపతి చేతులమీదుగా ప్రారంభం
- ప్రపంచవ్యాప్తంగా 300 ఆధ్యాత్మిక సంస్థలు, వివిధ మత పెద్దల హాజరు
- వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, చినజీయర్ స్వామి

సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనానికి హైదరాబాద్ వేదిక కానుంది. ఈ నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు హైదరాబాద్‌లోని అతిపెద్ద ధ్యాన కేంద్రం కన్హా శాంతి వనంలో విశ్వ సమ్మేళనం జరగనుంది. ఈ కార్యక్రమం ప్రపంచంలోని అన్ని విశ్వాసాలు, అన్ని మతాలకు చెందిన ఆధ్యాత్మిక పెద్దలను ఒకచోటికి తీసుకురానుంది. ఈ విశ్వ ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని (గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్–2024) భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రారంభిస్తారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ కూడా హాజరవనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 300 ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు ఇందులో పాల్గొననున్నారు. శనివారం ఈ సమ్మేళనానికి సంబంధించిన విశేషాలను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, చినజీయర్ స్వామి, బోధమయానంద తదితరులు మీడియాకు వెల్లడించారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, హర్ట్‌ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ఈ సమ్మేళనం జరుగుతుందని వారు ప్రకటించారు. 'అంతర్గత శాంతి నుంచి ప్రపంచ శాంతికి'అనే థీమ్‌తో దీనిని నిర్వహిస్తున్నట్టు వివరించారు. భారతదేశ సంస్కృతి, ఆధ్యాత్మికత ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కిషన్‌రెడ్డి అన్నారు. మనం ఆధ్యాత్మిక జ్ఞానంతో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. ఇక్కడి నుంచే అనేక సంప్రదాయాలు, మతాలు విశ్వ వ్యాపితం అయ్యాయన్నారు. యోగా, ధ్యానంతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందన్నారు. ప్రపంచ శాంతి కోసం అన్ని మతాల సారాంశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి ఆధ్యాత్మిక గురువులు కృషిచేస్తున్నారన్నారు. ఈ సమ్మేళనంలో దాదాపు లక్ష మంది పాల్గొనే అవకాశం ఉందన్నారు. సచిన్ టెండూల్కర్, సుధామూర్తి, శేఖర్ కపూర్, పుల్లెల గోపీచంద్, రామ్‌చరణ్ వంటి ప్రముఖులు ఇందులో పాల్గొంటారని తెలిపారు. శంకర్ మహాదేవన్ సంగీత విభావరి జరుగుతుందన్నారు.

ప్రజలను ఏకం చేయడమే మతం ఉద్దేశం: చినజీయర్ స్వామి మాట్లాడుతూ, ప్రతి మతం ఉద్దేశం ప్రజలను ఏకం చేయడమేనన్నారు. అయితే ప్రతి మతం వారి సొంత ప్రత్యేకతలను కలిగి ఉంటుందన్నారు. శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు దాజీ మాట్లాడుతూ, ఉగ్రవాదులు ఐక్యంగా ఉంటున్నారనీ, వారు విధ్వంసక శక్తుల గురించి ఆలోచిస్తారని అన్నారు. అదే ఆధ్యాత్మిక, మతపరమైన పెద్దలు మాత్రం కలసి ముందుకు రావడంలేదన్నారు.

178 = 178

భారత జట్టు టెస్టు చరిత్రలో తొలి సారి విజయాలు, పరాజయాల సంఖ్య సమానంగా వచ్చింది. ఇప్పటివరకు మన విజయాలకంటే ఓటములే ఎక్కువగా ఉన్నాయి. భారత్ మొత్తం 579 టెస్టులు ఆడగా 222 మ్యాచ్‌లు 'డ్రా'గా ముగిసి మరో టెస్టు 'టై' అయింది.

36

అశ్విన్ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టడం ఇది 36వ సారి. రిచర్డ్ హ్యాడ్లీ (36)ని సమం చేశాడు.

'ఒక టెస్టు గెలవాలంటే అన్నీ సరిగ్గా కుదరాలి. ఈ సారి మేం అలాగే చేయగలిగాం. కొందరు ఆటగాళ్లు ఏదో ఒక దశలో సిరీస్‌లో అందుబాటులో ఉండరని తెలుసు. టెస్టులు ఎక్కువగా ఆడకపోయినా ఈ కుర్రాళ్లందరికీ మంచి అనుభవం ఉంది. మ్యాచ్‌కు అనుగుణంగా వారిని వాడుకున్నాం. ఒత్తిడి ఎదురైనప్పుడు అంతా సరిగ్గా స్పందించారు. ఇది సమష్టి విజయం. పరుగులు చేయడం గురించే చర్చిస్తాం కానీ టెస్టు గెలవాలంటే 20 వికెట్లు తీయాలి. మా బౌలర్లు దానిని చేసి చూపించారు. కుల్దీప్, యశస్వి గొప్పగా ఆడారు' -రోహిత్ శర్మ, భారత కెప్టెన్

ముంబై X విదర్భ



ప్రతిష్టాత్మక దేశవాళీ ఫస్ట్ క్లాస్ టోర్నీ రంజీ ట్రోఫీ ఫైనల్ పోరుకు రంగం సిద్ధమైంది. నేటినుంచి జరిగే ఈ తుది సమరంలో 41 సార్లు చాంపియన్ ముంబై, 2 సార్లు విజేత విదర్భతో తలపడనుంది. ఉ.గం.9.30 నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో ప్రత్యక్షప్రసారం

ధూమ్ ధామ్

ఇన్నింగ్స్ విజయంతో సిరీస్‌ను ముగించిన భారత్



చివరి టెస్టులో భారత్ ఘన విజయం ● ఇన్నింగ్స్, 64 పరుగులతో ఇంగ్లండ్ చిత్తు ● 4-1తో సిరీస్ టీమిండియా సొంతం

హిమాలయాల చెంత భారత టెస్టు క్రికెట్ ప్రదర్శన మరింత ఉన్నతంగా శిఖరానికి చేరింది... ధర్మశాలలో అంచనాలకు అనుగుణంగా చెలరేగిన మన జట్టు ప్రత్యర్థిని చావుదెబ్బ కొట్టి టెస్టు సిరీస్‌ను 4-1తో సగర్వంగా గెలుచుకుంది... 259 పరుగుల ఆధిక్యం అంటేనే టీమిండియా గెలుపు లాంఛనం అనిపించింది... కానీ ఇంగ్లండ్ కనీస స్థాయి పోరాటపటిమ కూడా ప్రదర్శించలేక చేతులెత్తేసింది. బజ్‌బాల్ ముసుగులో అసలు టెస్టును ఎలా ఆడాలో మరచిపోయిన ఆ జట్టు ఆటగాళ్లు గుడ్డిగా బ్యాట్లు ఊపి పేలవ షాట్లతో వేగంగా తమ ఓటమిని ఆహ్వానించారు. తన వందో టెస్టులో ఐదు వికెట్ల ప్రదర్శనతో అశ్విన్ ఈ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకోగా...విజయంతో తమ వంతు పాత్ర పోషించిన కుర్రాళ్లంతా సంబరాలు చేసుకున్నారు. ఓటమితో మొదలైన ఈ ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్‌కు ఇన్నింగ్స్ విజయంతో భారత్ ఘనమైన ముగింపునిచ్చింది.

ధర్మశాల: సొంతగడ్డపై టెస్టుల్లో భారత జట్టు తమ స్థాయి ఏమిటో మరోసారి చూపించింది. మూడో రోజే ముగిసిన చివరిదైన ఐదో టెస్టులో భారత్ ఇన్నింగ్స్, 64 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు వెనుకబడి శనివారం రెండో ఇన్నింగ్స్ ఆడిన ఇంగ్లండ్ 48.1 ఓవర్లలో 195 పరుగులకే కుప్పకూలింది. జో రూట్ (128 బంతుల్లో 84; 12 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలవగా, అశ్విన్ (5/77) ఐదు వికెట్లు పడగొట్టాడు. 7 వికెట్లతో పాటు కీలక పరుగులు చేసిన కుల్దీప్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో ఓడిన భారత్ తర్వాతి నాలుగు మ్యాచ్‌లు గెలిచి సిరీస్‌ను 4-1తో సొంతం చేసుకుంది. 2 డబుల్ సెంచరీలు సహా మొత్తం 712 పరుగులు సాధించిన యశస్వి జైస్వాల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.

రూట్ మినహా...

వెన్నునొప్పితో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ సమయంలో కెప్టెన్ రోహిత్ మైదానంలోకి దిగలేదు. దాంతో బాధ్యతలు తీసుకున్న బుమ్రా ఆలస్యం చేయకుండా రెండో ఓవర్‌లోనే అశ్విన్‌కు బౌలింగ్ బాధ్యత అప్పగించాడు. అంతే...ఐదో బంతికి డకెట్ (2) అవుట్‌తో మొదలైన ఇంగ్లండ్ పతనం వేగంగా సాగింది. కొద్ది సేపటికి క్రాలీ (0) కూడా వెనుదిరగ్గా, ఒలీ పోప్ (19) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. ఈ దశలో జానీ బెయిర్‌స్టో (31 బంతుల్లో 39; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), రూట్ మాత్రమే 56 పరుగుల భాగస్వామ్యంతో కొద్దిసేపు ప్రతిఘటించారు. ముఖ్యంగా అశ్విన్ బౌలింగ్‌లోనే మూడు సిక్సర్లతో బెయిర్‌స్టో దూకుడు ప్రదర్శించాడు. అయితే కుల్దీప్ తన తొలి ఓవర్లోనే బెయిర్‌స్టోను వికెట్ల ముందు దొరకబుచ్చుకోగా, స్టోక్స్ (2) పేలవ ఫామ్ కొనసాగింది. లంచ్ వరకే ఇంగ్లండ్ 5 వికెట్లు కోల్పోయింది. విరామం తర్వాత ఫోక్స్ (8)ను పడగొట్టి అశ్విన్ ఐదో వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. బుమ్రా ఒకే ఓవర్లో రెండు వికెట్లతో దెబ్బ కొట్టగా...తర్వాతి వికెట్ జడేజా ఖాతాలో చేరింది. మరో ఎండ్‌లో పోరాడుతున్న రూట్ ఇక లాభం లేదనుకొని ధాటిగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో కుల్దీప్ బౌలింగ్‌లో కొట్టిన షాట్‌కు లాంగాన్ వద్ద బుమ్రా క్యాచ్ అందుకోవడంతో ఇంగ్లండ్ ఆట ముగిసింది.

టెస్టు క్రికెట్‌కు ప్రోత్సాహకాలు...

యువ ఆటగాళ్లు టెస్టు ఫార్మాట్‌పై మరింత శ్రద్ధ పెట్టేందుకు బీసీసీఐ కొత్త తరహా ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. టెస్టులు రెగ్యులర్‌గా ఆడే ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజుతో పాటు 'టెస్టు క్రికెట్ ఇన్సెంటివ్ స్కీమ్' పేరుతో భారీ మొత్తం అందించనుంది. 2022-23 సీజన్‌నుంచే దీనిని వర్తింపజేస్తారు. దీని ప్రకారం ఏడాదిలో భారత జట్టు ఆడే టెస్టుల్లో కనీసం సగానికి పైగా టెస్టులు ఆడితే రూ. 30 లక్షలు అందిస్తారు. 75 శాతం పైగా మ్యాచ్‌లు ఆడితే ఈ మొత్తం రూ.45 లక్షలు అవుతుంది. తుది జట్టులో లేని ప్లేయర్‌కు ఇందులో సగం లభిస్తుంది. ఉదాహరణకు భారత జట్టు ఏడాదిలో 10 టెస్టులో ఆడితే ఒక ఆటగాడు అన్ని మ్యాచ్‌లలోనూ బరిలోకి దిగితే అతనికి రూ.4.50 కోట్లు లభిస్తాయి. ఒక్కో మ్యాచ్ ఫీజు రూ.15 లక్షల ద్వారా వచ్చే రూ.1.50 కోట్లకు ఇది అదనం. సగంకంటే తక్కువ టెస్టులు ఆడితే ఇది వర్తించదు.

స్కోరు వివరాలు:

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 218; భారత్ తొలి ఇన్నింగ్స్ 477; ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: క్రాలీ (సి) సర్ఫ రాజ్ (బి) అశ్విన్ 0; డకెట్ (బి) అశ్విన్ 2; పోప్ (సి) యశస్వి (బి) అశ్విన్ 19; రూట్ (సి) బుమ్రా (బి) కుల్దీప్ 84; బెయిర్‌స్టో (ఎల్బీ) (బి) కుల్దీప్ 39; స్టోక్స్ (బి) అశ్విన్ 2; ఫోక్స్ (బి) అశ్విన్ 8; హార్ట్‌లీ (ఎల్బీ) (బి) బుమ్రా 20; వుడ్ (ఎల్బీ) (బి) బుమ్రా 0; బషీర్ (బి) జడేజా 13; అండర్సన్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (48.1 ఓవర్లలో ఆలౌట్)** 195. **వికెట్ల పతనం:** 1-2, 2-21, 3-36, 4-92, 5-103, 6-113, 7-141, 8-141, 9-189, 10-195. **బౌలింగ్:** బుమ్రా 10-2-38-2, అశ్విన్ 14-0-77-5, జడేజా 9-1-25-1, కుల్దీప్ 14.1-0-40-2, సిరాజ్ 1-0-8-0.

జిమ్మీ @ 700



ఇంగ్లండ్ పేస్ బౌలర్ జేమ్స్ అండర్సన్ టెస్టు క్రికెట్‌లో అత్యంత అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. టెస్టుల్లో 700 వికెట్లు సాధించిన మూడో బౌలర్‌గా, తొలి పేసర్‌గా ఘనతకెక్కాడు. శనివారం కుల్దీప్‌ను అవుట్ చేయడంతో ఈ వికెట్ అతని ఖాతాలో చేరింది. అత్యధిక వికెట్ల జాబితాలో స్పిన్నర్లు మురళీధరన్ (800), షేన్ వార్న్ (708) మాత్రమే అతనికంటే ముందున్నారు. 41 ఏళ్ల 7 నెలల వయసులో తన 187వ టెస్టులో అతను ఈ రికార్డు నమోదు చేయడం విశేషం. మే 2003లో జింబాబ్వేపై అండర్సన్ తన తొలి టెస్టు ఆడాడు.

హర్మన్ ధనాధన్

- గుజరాత్‌పై ముంబై 7 వికెట్లతో ఘనవిజయం
- మహిళల ప్రీమియర్ లీగ్



న్యూఢిల్లీ: భారీ స్కోర్ల మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (48 బంతుల్లో 95 నాటౌట్; 10 ఫోర్లు, 5 సిక్స్‌లు) విధ్వంసం ముంబై ఇండియన్స్‌ను గెలిపించింది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో శనివారం జరిగిన పోరులో ముంబై 7 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై గెలుపొందింది. ముందుగా గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. దయాళన్ హేమలత (40 బంతుల్లో 74; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ బెత్ మూనీ (35 బంతుల్లో 66; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 10.2 ఓవర్లలోనే 121 పరుగులు జోడించారు. మూనీ 27 బంతుల్లో, హేమలత 28 బంతుల్లో అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. ఒక దశలో ఓవర్‌కు పది పరుగుల పైచిలుకు దూసుకెళ్లిన రన్‌రేట్... తర్వాత ఓవర్‌కు ఒక వికెట్ చొప్పున కోల్పోవడంతో నెమ్మదించింది. సైకా ఇషాక్ 2 వికెట్లు తీసింది. అనంతరం ముంబై 19.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు యస్తిక భాటియా (36 బంతుల్లో 49; 8 ఫోర్లు, 1 సిక్స్), హేలీ మాథ్యూస్ (18; 4 ఫోర్లు) తొలి వికెట్‌కు 50 పరుగులతో శుభారంభం ఇచ్చారు. వీళ్లిద్దరితో పాటు నట్ సీవర్ బ్రంట్ (2) వికెట్‌నూ వంద పరుగుల్లోపే కోల్పోయిన ముంబై కష్టాల్లో పడింది. 15.4 ఓవర్లలో ముంబై స్కోరు 121/3. విజయానికి 26 బంతుల్లో 70 పరుగులు కావాలి. ఈ దశలో హర్మన్‌ప్రీత్ (వ్యక్తిగత స్కోరు 29 బంతుల్లో 40) ఇచ్చిన సునాయాస క్యాచ్‌ను బౌండరీ వద్ద లిచ్‌ఫీల్డ్ జారవిడిచింది. దీనిని సద్వినియోగం చేసుకున్న హర్మన్ ఆ తర్వాత విధ్వంసకరంగా ఆడింది. చేయాల్సిన 70 పరుగుల్లో ఆమె ఒక్కతే 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు (19 బంతుల్లో) సాధించడంతో ముంబై గెలిచింది. నేడు జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడుతుంది.

భారత షట్లర్లకు నిరాశ

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లకు నిరాశ ఎదురైంది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీలకు చుక్కెదురైంది. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో లక్ష్యసేన్ 22-20, 13-21, 11-21తో కున్లావుత్ వితిద్సర్న్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి చవిచూశాడు. తొలి గేమ్‌ను చెమటోడ్చి నెగ్గిన భారత ఆటగాడు తర్వాత రెండు, మూడు గేమ్‌లలో ప్రత్యర్థి ధాటికి నిలువలేకపోయాడు. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ 18-21, 7-21తో టాప్ సీడ్ చెన్ క్వింగ్ చెన్-జియా యి ఫాన్ (చైనా) ద్వయం చేతిలో ఓడిపోయింది. 36 నిమిషాల్లో వరుస గేముల్లోనే భారత జంట ఆట ముగిసింది.

ఆస్ట్రేలియా 256 ఆలౌట్

క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో 94 పరుగుల ఆధిక్యం లభించింది. శనివారం 124/4 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా 256 పరుగులకు ఆలౌటైంది. మార్నస్ లబుషేన్ (90) సెంచరీ చేజార్చుకున్నాడు. కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీ 7 వికెట్లు పడగొట్టాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన న్యూజిలాండ్ ఆట నిలిచే సమయానికి 2 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. ఓపెనర్ లాథమ్ (65 బ్యాటింగ్), కేన్ విలియమ్సన్ (51) అర్ధ సెంచరీలు చేశారు. కివీస్ ప్రస్తుతం 40 పరుగుల ఆధిక్యంలో ఉంది.

హుసాముద్దీన్ ఓటమి

బస్టో అర్సిజియో (ఇటలీ): వరల్డ్ ఒలింపిక్ బాక్సింగ్ క్వాలిఫయర్ టోర్నీలో భారత బాక్సర్ మొహమ్మద్ హుసాముద్దీన్‌కు నిరాశ ఎదురైంది. తెలంగాణకు చెందిన హుసాముద్దీన్ 57 కేజీల కేటగిరీ రెండో రౌండ్ బౌట్‌లో 0-4 స్కోరుతో జూడ్ గలాగర్ (ఐర్లాండ్) చేతిలో పరాజయం పాలయ్యాడు.

సినిమా

సూపర్ లుక్



● మహేశ్ బాబు

''హాలీవుడ్ హీరోలా ఉన్నారు.. సూపర్ లుక్'' అంటూ మహేశ్‌బాబు తాజా లుక్ గురించి నెటిజన్లు పోస్టులు షేర్ చేస్తున్నారు. రెండు మూడు రోజులుగా మహేశ్‌బాబు తన స్టయిలిష్ లుక్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తున్నారు. ముందు నలుపు రంగు సూట్‌లో ఉన్న ఫొటోలు షేర్ చేసినప్పుడు సూపర్ అంటూ అభిమానులు మురిసిపోయారు. శనివారం గళ్ల చొక్కాతో ఒత్తయిన జుట్టుతో 'త్రూ ది లెన్స్' అంటూ మహేశ్ మరో ఫొటోను షేర్ చేయగా, ఆ లుక్‌కి కూడా మంచి స్పందన వచ్చింది. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో దాదాపు రూ. వెయ్యి కోట్ల బడ్జెట్‌తో రూపొందనున్న ఈ పాన్ ఇండియా చిత్రం కోసం మహేశ్ కొత్తగా మేకోవర్ అయ్యారు. మహేశ్‌తో పలు రకాల లుక్స్‌ని ట్రై చేస్తున్నారట రాజమౌళి. మరి.. మహేశ్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది రాజమౌళి సినిమా లుక్కా? లేక ఏదైనా యాడ్ షూటా? అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఈ చిత్రంలో పలువురు విదేశీ తారలు కూడా నటించనున్నారు.

డీ గ్లామర్‌కి సై



● జాన్వీ కపూర్

డీ గ్లామరస్ క్యారెక్టర్లంటే కొంచెం రిస్క్. అయితే ఆర్టిస్ట్‌గా మంచి పేరు వస్తుంది. అందుకే ఆ తరహా క్యారెక్టర్లకు చాన్స్ వచ్చినప్పుడు గ్లామర్ గురించి ఆలోచించకుండా డీ గ్లామరస్ క్యారెక్టర్లకు సై అంటారు. ఆ పాత్రల్లో గుర్తు పట్టలేనంతగా మారిపోయిన కథానాయికల గురించి తెలుసుకుందాం.

స్వాగతం బంగారం

తొలిసారిగా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు 'తంగమ్'గా తయారయ్యారు హీరోయిన్ జాన్వీ కపూర్. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న 'దేవర' చిత్రంలోని జాన్వీ కపూర్ పాత్ర పేరు తంగమ్ (బంగారం) . దేశంలో విస్మరణకు గురైన తీర ప్రాంతాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో ఓ మురికివాడ బస్తీలో జీవనం సాగించే తంగమ్ అనే యువతి పాత్రలో జాన్వీ కపూర్ కనిపిస్తారని తెలిసింది. కథ రీత్యా జాన్వీ కపూర్ కొన్ని సీన్స్‌లో డీ గ్లామరస్‌గా కనిపిస్తారు. తెలుగులో చేస్తున్న తొలి సినిమాతో జాన్వీ ఇలాంటి ఓ డీ-గ్లామరస్ రోల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే ఆమె పాత్రలో ఎంత డెప్త్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. వేషధారణ, తెలుగు భాష ఉచ్చరణ వంటి అంశాల్లో స్పష్టత ఉండేలా జాన్వీ 'దేవర' సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారట. కల్యాణ్ రామ్, మిక్కిలినేని సుధాకర్, కె. హరికృష్ణ నిరిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తొలి భాగం అక్టోబరు 10న రిలీజ్ కానుంది.



● దిశా పటానీ

'కల్కి' కోసం...

బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో ఫుల్ గ్లామరస్‌గా కనిపించారు. ఈ బ్యూటీ హీరోయిన్‌గా కెరీర్‌ను ప్రారంభించింది తెలుగు చిత్రం 'లోఫర్'తోనే. 2015లో విడుదలైన 'లోఫర్' తర్వాత బాలీవుడ్‌లో దిశా ఫుల్ బిజీ అయ్యారు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత దిశా పటానీ తెలుగులో 'కల్కి 2898 ఏడీ' సినిమాకు సైన్ చేశారు. ప్రభాస్ హీరోగా, దీపికా పదుకోన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో దిశా పటానీ ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమాలో దిశా కొన్ని సీన్స్‌లో డీ గ్లామరస్‌గా కనిపిస్తారని సమాచారం. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ఈ ఫిక్షనల్ ఫ్యూచరిస్ట్ సైంటిఫిక్ చిత్రాన్ని సి. అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కీలక పాత్రల్లో కనిపించనున్న 'కల్కి 2898ఏడీ' మే 9న విడుదల కానుంది.



● మాళవికా మోహనన్



● పార్వతి

సరికొత్త మేకోవర్

'తంగలాన్' సినిమా కోసం కొత్త మేకోవర్‌లోకి మారిపోయారు హీరోయిన్లు మాళవికా మోహనన్, పార్వతి. విక్రమ్ హీరోగా పా. రంజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్‌లో ఆదివాసీ తెగ అమ్మాయిలుగా కనిపిస్తారట మాళవిక, పార్వతి. ''తంగలాన్' సినిమాలో నా పాత్ర చాలా బలమైనది. ఈ పాత్ర చేయడం నాకు సవాల్‌గా అనిపించింది'' అంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు మాళవికా మోహనన్. ఈ చిత్రంలో మాళవిక పాత్రకు కొన్ని యాక్షన్ సీన్స్ కూడా ఉంటాయని టాక్. 18వ శతాబ్దంలో కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ ఏడాదే ఈ చిత్రం విడుదల కానుంది.

'రాయన్'లో...

వరలక్ష్మి, దుషారా విజయన్, అపర్ణా బాలమురళి... ఫుల్ డీ గ్లామరస్ రోల్స్‌లో కనిపించనున్నారు. ఈ ముగ్గురూ ఈ చాలెంజ్‌ను తీసుకున్నది 'రాయన్' చిత్రం కోసం. హీరో ధనుష్ నటించి, స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం ఇది. సందీప్ కిషన్, కాళిదాస్ జయరాం, ప్రకాశ్‌రాజ్, సెల్వారాఘవన్, వరలక్ష్మీ శరత్‌కుమార్, దుషారా విజయన్, అపర్ణా బాలమురళి, అనిఖా సురేంద్రన్ ఈ సినిమాలో లీడ్ రోల్స్ చేశారు. నార్త్ చెన్నై బ్యాక్‌డ్రాప్‌లో సాగే గ్యాంగ్‌స్టర్ ఫిల్మ్ 'రాయన్'. కథ రీత్యా ఈ చిత్రంలోని హీరోయిన్లందరూ డీ గ్లామరస్ రోల్స్‌లో కనిపిస్తారని ఇప్పటికే విడుదలైన వారి ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్పష్టం చేస్తున్నాయి. ధనుష్ కెరీర్‌లో 50వ సినిమాగా తెరకెక్కిన 'రాయన్'ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం ఈ ఏడాదే విడుదల కానుంది.

ఇలా డీ గ్లామరస్ సవాల్ తీసుకున్న కథానాయికలు ఇంకొందరు ఉన్నారు.



● వరలక్ష్మీ శరత్‌కుమార్



● దుషారా విజయన్



● అపర్ణా బాలమురళి

క్లాప్స్.. విజిల్స్ పడుతూనే ఉన్నాయి - గోపీచంద్



● రాధామోహన్, గోపీచంద్, హర్ష

''భీమా' మూవీకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ మూవీలో ఇంటర్వెల్, ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్‌లో ఎమోషన్‌ని అద్భుతంగా ఎలివేట్ చేస్తూ ఫైట్స్ డిజైన్ చేశారు రామ్-లక్ష్మణ్ మాస్టర్స్. చివరి అరగంట థియేటర్స్‌లో ప్రేక్షకుల నుంచి క్లాప్స్, విజిల్స్ పడుతూనే ఉన్నాయి. ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు'' అన్నారు హీరో గోపీచంద్. ఎ. హర్ష దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా నటించిన చిత్రం 'భీమా'. ప్రియా భవానీ శంకర్, మాళవికా శర్మ హీరోయిన్లుగా నటించారు. కేకే రాధామోహన్ నిర్మించిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో గోపీచంద్ మాట్లాడుతూ- 'భీమా' లాంటి మంచి మూవీతో ప్రేక్షకుల చేత ప్రశంసలు అందుకునేలా చేసిన హర్షకి ధన్యవాదాలు. రాజీ పడకుండా సినిమాని గ్రాండ్‌గా నిర్మించిన రాధామోహన్, శ్రీధర్‌గార్లకు థ్యాంక్స్'' అన్నారు. ''మా భీమా'కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది'' అన్నారు కేకే రాధామోహన్. ''భీమా'లో ఇంటర్వెల్, క్లైమాక్స్‌లో ప్రేక్షకుల కేరింతలు చూసి సంతోషంగా అనిపించింది'' అన్నారు ఎ. హర్ష.

ఆ రోజులు గుర్తొస్తున్నాయి - శ్రీవిష్ణు



● శ్రీవిష్ణు, వేణుగోపాల్

''లక్కీ మీడియా బ్యానర్ ఎంతో అదృష్టంగా భావిస్తాను. ఈ సంస్థతో నాకున్న అనుబంధం గొప్పది. 'రోటి కపడా రొమాన్స్' టీమ్‌ను చూస్తుంటే నేనీ బ్యానర్‌లో సినిమా చేసిన రోజులు గుర్తుకొస్తున్నాయి. ఈ చిత్రం టీజర్ చూస్తుంటే యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యేలా అనిపిస్తోంది. ఈ సినిమాని ప్రేక్షకులు ఆదరించాలి'' అన్నారు హీరో శ్రీవిష్ణు. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువేక్ష, మేఘా లేఖ, ఖుష్బూ చౌదరి ముఖ్య తారలుగా నటించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. విక్రమ్ రెడ్డి దర్శకత్వంలో బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జం నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 12న విడుదల కానుంది. ఈ చిత్రం ఎమోషనల్ డోస్ ప్రీ ట్రైలర్‌ను శ్రీవిష్ణు రిలీజ్ చేశారు. ''కంటెంట్‌ను నమ్మి చేసిన సినిమా ఇది'' అన్నారు బెక్కెం వేణుగోపాల్, సృజన్‌కుమార్ బొజ్జం, విక్రమ్ రెడ్డి.

అందుకే నా పేరులో మా అమ్మ పేరు పెట్టుకున్నా! - సాయిదుర్గ తేజ్



''నేను సినిమా కెరీర్ ప్రారంభించినప్పటి నుంచి మా అమ్మ పేరు (విజయదుర్గ) మీద నిర్మాణ సంస్థ ఆరంభించాలని ఉండేది. అందుకే అమ్మ పేరు మీద విజయదుర్గ ప్రొడక్షన్స్‌ను ప్రారంభించి, 'దిల్' రాజు ప్రొడక్షన్స్‌తో కలిసి 'సత్య' షార్ట్ ఫిలిం నిర్మించాను. మా అమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. అందుకే నా పేరును సాయిధరమ్ తేజ్ నుంచి సాయిదుర్గ తేజ్‌గా మార్చుకున్నాను'' అని హీరో సాయిధరమ్ తేజ్ అన్నారు. నవీన్ విజయకృష్ణ దర్శకత్వంలో సాయిదుర్గ తేజ్, 'కలర్స్' స్వాతి జంటగా హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మించిన షార్ట్ ఫిలిం 'సత్య'. ఈ చిత్రం ప్రెస్‌మీట్‌లో సాయిదుర్గ తేజ్ మాట్లాడుతూ- ''సత్య' దాదాపు 25 ఫిలిం ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమైంది. అవార్డులు కూడా వచ్చాయి'' అన్నారు. ''సమాజానికి తమ వంతు ఏదైనా చేయాలని చేసిన సినిమా 'సత్య'' అన్నారు 'దిల్' రాజు. ''ఇప్పటివరకు మా చిత్రానికి 25 అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి'' అన్నారు నవీన్ విజయకృష్ణ.

థ్రిల్లర్ దర్శిని



● ఎంవీవీ సత్యనారాయణ, ఎల్‌వీ సూర్యం

వికాస్ జీకే, శాంతి జంటగా డా. ప్రదీప్ అల్లు దర్శకత్వం వహించిన చిత్రం 'దర్శిని'. డా. ఎల్‌వీ సూర్యం నిర్మించారు. ఈ సినిమా పోస్టర్‌ని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ (విశాఖపట్నం) రిలీజ్ చేసి, మాట్లాడుతూ- ''సైన్స్ ఫిక్షన్‌గా రూపొందిన చిత్రం 'దర్శిని'. ఈ సినిమా టీజర్, సాంగ్స్ చూశాను.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. థ్రిల్లర్ జానర్ మూవీస్‌ని ఇష్టపడే ప్రేక్షకులకి ఈ సినిమా నచ్చుతుంది'' అన్నారు. ''సరికొత్త కథనంతో తెరకెక్కిన చిత్రం 'దర్శిని'. సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చింది'' అన్నారు డా. ప్రదీప్ అల్లు. ''మా సినిమా విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం'' అన్నారు డా. ఎల్‌వీ సూర్యం.

వాస్తవ ఘటనల స్ఫూర్తితో...



● దేవరాజు

''నవీన్ రెడ్డిగారు 'వెయ్ దరువెయ్' కథ చెప్పినప్పుడు కామెడీ, సెంటిమెంట్ బాగా నచ్చాయి. 80 శాతం వినోదం, 20 శాతం తండ్రి, సోదరి నేపథ్యంలో భావోద్వేగాలుంటాయి. ఈ మూవీ కోసం సాయిరామ్‌గారు చాలా కష్టపడ్డారు'' అన్నారు నిర్మాత దేవరాజు పోత్తూరు. సాయిరామ్ శంకర్ హీరోగా, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరోయిన్లుగా నవీన్ రెడ్డి దర్శకత్వం వహించిన చిత్రం 'వెయ్ దరువెయ్'. లక్ష్మీనారాయణ పోత్తూరు సమర్పణలో దేవరాజు పోత్తూరు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 15న విడుదలవుతోంది. దేవరాజు మాట్లాడుతూ-''ఆటోమొబైల్ వ్యాపారం చేస్తున్న నేను సినిమాలపై ప్యాషన్‌తో ఇండస్ట్రీకి వచ్చాను. తొలి ప్రయత్నంగా 'బుల్లెట్ సత్యం' తీశా. 'వెయ్ దరువెయ్' నా రెండో సినిమా. వాస్తవ ఘటనల స్ఫూర్తితో ఈ మూవీ తీశాం. నాకు నటనంటే ఇష్టం. అందుకే 'బుల్లెట్ సత్యం', 'వెయ్ దరువెయ్' చిత్రాల్లో నటించాను'' అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంముగా పెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



బెస్త, గంగపుత్ర/M.Tech, IIT/C.Govt. టెక్నికల్ ఇంజినీర్/ ఇస్రో/90,000/-PM/ 5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14228]

కుల ప్రసక్తి లేదు/2వ పెళ్లి/M.Tech/C. Govt. Asst. మేనేజర్/కెనరా బ్యాంక్/ 80,000/-PM/5'11"ఎత్తు/35 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-14228]

రెడ్డి/1997/5'7"/B.Tech /2 Cr. PA/150 Cr. ఆస్తి / వరుడికి మధ్య తరగతి /రిచ్ మంచి వధువు కావలెను. అర్జెంట్. వాట్సాప్: 8187053655, 6303293337 [HA-14228]

యాదవ/ B.Tech / సాఫ్ట్‌వేర్ ఇంజినీర్/23 Lakhs PA/5'8"ఎత్తు/33 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9963757612 [HA-14228]

BC/ 46yrs / 2nd మ్యారేజ్ / వ్యాపారం /స్థిరపడిన వరునికి 35-45 సం॥ల 1వ, 2వ వధువు కావలెను. (కుల ప్రసక్తి లేదు.) Ph: 7013226716 [HA-14213]

క్రిస్టియన్/2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు/ B.Com/ C. Govt. అకౌంటెంట్/90,000/- pm/ 5'6"ఎత్తు/ 42 సం॥ల పిల్లలులేని వరుడికి వధువు కావలెను. పిల్లలు (ఒకరు) ఉన్నా Ok. Ph: 9550650024 [HA-14078]

దేవాంగ (CASTE NO BAR)/40yrs/ 5'6"/ Fair/ M.Tech, MCA, IRPM, 4 కోట్ల ఆస్తి గల వరుడికి చదువుకున్న, దైవభక్తి గల వధువు కావలెను. (డైరెక్ట్) సంప్ర: 7036361292 [HA-14078]

వడ్డెర/B.Tech/C.Govt. కస్టమ్స్ ఆఫీసర్ in రెవిన్యూ Dept/1 Lakh PM/ ఎత్తు 5'10"/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7207233788 [H-801492]

రెడ్డి/41/5'.10" B.Sc/రెండవపెళ్ళి/ Business /Own House/Car/1 Lakh/ 2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి, OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను. (డైరెక్ట్), 9848230725. [T-1252690]

తెలగ కాపు వయస్సు 49 సం॥ ఎరుపురంగు లేట్ మారేజ్ గవర్నమెంట్ జాబ్ గల వరునకు కన్వర్టెడ్ క్రిస్టియన్ వధువు కావలెను. సెల్:99856 85871 [P-772751]

★★

కాపు/ 51 / 5'8"/ అమెరికన్ సిటిజన్/ B.Tech (JNTU) & MS(USA) వరునకు Age: 33-43, SWE. India/USA వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్. Ph: 8555961146 [HA-2381]

డైరెక్ట్/40/ M.Com, B.Ed/ 5.5/ Own Shop ఉన్న వరుడికి కుల, వయసు ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. ఇల్లరికం అయినా Ok. డైరెక్ట్-Ph: 85199 34926. [L-806431]

O.C, వయస్సు : 50, బిజినెస్ వెల్‌సెటిల్ వరుడుకు 45టు50 అందమైన O.C వెల్‌సెటిల్ వధువు కావలెను. (డైరెక్ట్) సంప్రదించండి: 94908 78646 [P-779476]

వరుడు కావలెను



35yr/కుల పట్టింపు లేదు/Govt. ఎంప్లాయ్/ 2,65,000/-(PM)/డైవర్సీ,పిల్లలు లేని, వెల్ సెటిల్డ్ గుడ్ లుకింగ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & Any Profession OK) సంప్ర : 9505422536 [H-804816]

కాపు/డైవర్సీ/30y/M.Com & MBA/ Bnak Officer/85,000/-PM/Own Plots గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9985746131 [H-799813]

రెడ్డి/27yr/5'4"/కుల పట్టింపు లేదు/ M.Com/ Govt. ఎంప్లాయ్/60K (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (1st & 2nd మ్యారేజ్, ఇల్లరికం OK) సంప్ర : 8008474869 [H-804816]

కుల ప్రసక్తి లేదు/విడో/45y/రెవెన్యూ ఆఫీసర్/1L PM/Own House/20 AC Lands కోట్ల ఆస్తి గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. Ph: 7416497378 [H-799813]

రెడ్డి/డైవర్సీ/26y/ B.Tech / SWE/ 90K PM/Own House గల పిల్లలులేని వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9640667754 [H-799813]

రెడ్డి/45yr/కుల పట్టింపు లేదు/2nd మ్యారేజ్, Govt. ఎంప్లాయ్/1.5 లక్షలు (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8374802603 [H-804816]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/ kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/BIG Industrialist *B.Tech/ MBA/1990/6'/1000Cr *1989/ 5'11"/ 500Cr *1994/5'11"/250Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Good Business *B.Tech/ MBA / 1995/6' /100Cr *1994/5'11"/100Cr *1988/ 5'8"/200Cr *1993/6'/50Cr * Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309

Reddy/Business/B.Sc/1995/5'9"/500 Cr *1988/5'11"/100Cr *1997/6'/400Cr *1993/5'7"/50Cr. *Cont : K.C. Reddy - Hyd. Ph: 9347807015/9849321309

Reddy/Business / B.Tech / 1997/5'11"/ 100Cr *1994/5'10"/100Cr *1995/6'/ 150 Cr *1995 / 5'10"/250Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015/ 9849321309

Reddy/Business/B.Tech/MBA/1996/6' /100Cr *1990/5'10"/30L/M income/25Cr *1994/6'/70Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/ IIT / B.Tech /IIM(MBA)/ *1994/ 5'9"/1Cr/yr /30Cr *75L/yr/ 50Cr /1991/ 5'10" *1994/5'11"/ 70L/yr / 25Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015/ 9849321309

Reddy/MBBS /PG / DM *1995/ 5'10"/ 400Cr *1996/ 6'/ 50Cr *1994/5'10"/75Cr *1993/5'10"/50Cr *1993/5'10"/20Cr. * Cont:K.C.Reddy-Hyd- Ph: 9347807015

Reddy/MBBS / USA Doc *1995 / 5'8"/ 10Cr *1992/5'11"/10Cr *1989/5'10"/ * 1998 / 5'8". * Cont. K.C.Reddy- Mar-Bureau- Hyd-Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1991/ 5'11"/ 200Cr *1997/6'/ 400Cr *1996/ 5'11"/ 50Cr *1997/5'9/60Cr *1994/5'9"/150Cr. *Cont: K.C. Reddy -Hyd. Ph: 9347807015

Reddy/ (Divorcee) / B.Tech / MBA * 1994/ 5'11"/ 300Cr *1981/5'8"/500Cr *1987/5'11"/5Cr *1992/6'/20Cr *MD/1994/5'9/50Cr *1986/6'/20 Cr. *Cont:K.C.Reddy -Hyd. Ph: 9347807015 [P-540]

వరుడు కావలెను

Reddy/Rich / Most Beautiful /B.Tech/ 1988/5'3"/200Cr*1998/5'5"/100Cr *1993 /5'3"/1000Cr *1994/5'3"/200Cr. * Cont: K.C.Reddy-Hyd.Ph: 9347807015

Reddy/Rich/Most Beautiful *B.Tech/ 1995/ 5'8"/ 100Cr *1997 / 5'4"/150Cr *1995/5'5"/70Cr *MD/1995/5'5"/100Cr. * Cont:K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy / B.Tech /Beautiful *1994/ 5'5"/ 15Cr *1997/5'5"/25Cr *1990/5'3"/ 50Cr *1999/5'8"/15Cr *1996/5'6"/50Cr. *Cont. K.C.Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/Beautiful/1998 /5'4"/ 40 Cr *1993/5'7"/50Cr *1992/5'3 1/2"/40Cr *1994/5'4"/20Cr * 1997/5'5"/20Cr * Cont : K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/ MBBS/PG.DM/ 1994/5'6"/100Cr *1998/5'7"/50Cr *1990/5'10"/15Cr *1995/ 5'3"/ 50Cr *1995/5'7"/20Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/IIT/BITS *2000/5'7"/45L/yr/10Cr *1998/5'3 1/2"/70L/yr *1996/5'6" *1999/ 5'4"/32L/yr *2001/5'5"/ *Cont: K.C. Reddy-Hyd.Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/MS / H1 / USA *1994/ 5'4"/10Cr *1996/5'7"/ *1997/5'4"/ 200K *1995/5'6"/150K *1990/5'8"/ 160K/30Cr. *Cont:K.C. Reddy -Hyd-Ph:9347807015

Reddy/ MBBS / USA-Doc *1995/5'7" *1996/5'2"/20Cr *1996/5'8"/40Cr *1992/ 5'7"/ 50Cr *1981/5'1" *1992/5'4"/15Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/(Divorcee) MBBS/MD *1991/5'2"/ 40Cr *1986/5'4" * 1994/ 5'5"/50Cr *1992/ 5'3"/9Cr *B.Tech / 1985/ 5'5"/ 400Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/SWE / Working India/ B.Tech/ 1992/5'7"/ 20Cr *1998/5'4"/3Cr *1998/ 5'8"/5Cr *1983/5'4"/25L/yr *1995/5'5"/* Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 29, 6', Microsoft, 200 K, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 32, 5' 7", Engineer, 120 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6', Google, 300 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", Data Engineer, 13 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 28, 5' 8", Data Engineer, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, 26, 5' 7", SWE, Amazon, 129 K, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 25, 5' 4", Rich Family, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 6", Cloud Developer, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6', Sr Cloud Engineer, 170 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Europe, BE, MS, 27, 5' 11", SWE, 6 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 30, 5' 7", PG Doctor, 30 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (IIT), MBA (IIM), 33, 5' 10", 34 L P/A. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 3", Engineer, 150 K, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 26, 5' 3", Deloitte, 20 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 5", PG Doctor, Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 28, 5' 7", 10 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

రెండవ పెళ్ళి/విడో / 55y/ Fair / ఆంధ్ర/ Hydలో ఇల్లు (Rents) పిల్లలులేని ఏ బాద రబందీలేని వెల్‌సెటిల్ ఏకైక వధువుకు వరుడు కావలెను Ph: 7997175138 [H-799813]

రెడ్డి/ డైవర్సీ / 28y / M.Com / MBA/ 1L PM/ కోట్ల ప్రాపర్టీ గల ఏకైక వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309344166 [H-799813]

వడ్డెర/B.Tech / C.Govt. బ్యాంక్ P.O/ SBI/45000/-PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14228]

యాదవ/50 లక్షల ఆస్తి/CA/చార్టెడ్ అకౌంటెంట్/50,000/-PM/5'5" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14228]

ముదిరాజ్/ B.Tech/ C.Govt. బ్యాంక్ P.O / SBI/ 50,000/-PM/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-14228]

SC మాల/B.Tech/C.Govt. Jr. ఇంజినీర్/రైల్వే/60,000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14228]

బ్రాహ్మణ/24/5'3"/డిగ్రీ *27/5'3"/ఇంటర్ *32/ 5'2"/ఇంటర్ *28/5'2"/డిగ్రీ *34/5'3"/డిగ్రీ అందమైన వధువులకు వరులు కావలెను. జాబ్ / బిజినెస్ /పురోహితులు కూడా సంప్ర: 7842635086 [HA-14228]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/B. ఫార్మసీ/ C.Govt. Asst. మేనేజర్/బ్యాంక్ ఆఫ్ బరోడా/75000/-PM/5'2"ఎత్తు/33 సం॥ల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14228]

రాజులు/50y / విడో/ పెన్షనర్/Own Hospital / 18 Acres Land/ 32 Lac Income/ కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 8121608458 [H-801550]

కుల ప్రసక్తిలేదు/వైశ్య 2వ సంబంధం/5'4"/ ఫ్యామిలీ పెన్షనర్/55y/ 40,000/-pm/ ట్రావెల్స్ బిజినెస్/ 1L pm/ అందమైన వధువుకి వరుడు కావలెను. పిల్లలులేరు. Ph: 9014054576 [H-801550]

FC విడో/60y/5'4"/ Fair/ Retd Pensioner/ సొంత ఇల్లు & రెంట్స్ / 5 ఎకరాల పొలం ఏ బాదరాబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8464899057 [H-801550]

పద్మశాలి/విడో/60y/5'3"/ Fair/ రిటైర్డ్ Govt. ఎంప్లాయ్/ 60K pm/ సొంత ఇల్లు గల సాంప్రదాయమైన వధువుకి మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 8074953735 [H-801550]

రెడ్డి/విడో/57y/5'5"/ V.Fair/ Govt. Teacher/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల మామిడితోట/ 3L pm/ ఏ బాదరాబందీలేని వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-801550]

39yr/కుల పట్టింపు లేదు/Govt. ఎంప్లాయ్/3 లక్షలు (PM)/డైవర్సీ, వెల్ సెటిల్డ్, పిల్లలు లేని అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK & ఇల్లరికం OK) సంప్ర : 9032445378 [H-804816]

రెడ్డి/విడో/54Y/Ongoleలో సొంత ఫ్లాట్లు/Hydలో సొంత బిజినెస్, రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-804816]

కుల పట్టింపులేదు/23y & 25y & 27y & 29y & 30y & 32y & 33y & 35y & 36y & 37y & 39y & 40y & 42y & 43y & 44y & 45y & 47y & 48y & 50y & 51y & 53y & 55y & 57y & 59y/"మా సేవా" (Since:1998): PH/WA: 9291503949 [HA-14078]


గౌడ/B.Tech/ Govt. Jr. అకౌంటెంట్ ఆఫీసర్/50,000/- pm/ 5'8" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు అందమైన వరుడు కావలెను. Ph: 7032068965 [HA-14078]

రెడ్డి, పోకనాటి, మోడికాళ్ళు పుట్టిన సం॥ 95, 96 UK నందు మంచి ఉద్యోగం చేస్తున్న వరుడు కావలెను. సెల్:9866099827 [C-2038]

★★

OC కాపు, వయస్సు 41 సం॥లు ఎత్తు 5.4, సొంత ఇల్లు, ఆస్తి కలిగి ఇద్దరు పిల్లలు ఉన్న (పిల్లలు బాధ్యత ఆవిడదే) వధువుకి వరుడు కావలెను. జాబు ఉన్న వారు మాత్రమే డైరెక్ట్ ✆ : 91776 34842 [R-1151713]

వేదికలు



మాల, మాదిగ: స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్ -I, గ్రూప్ -II, PG, డాక్టర్స్, బ్యాంక్ P.O, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14078]

కేవలం యాదవ / కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజా యాదవ్. www.gokulmarriage.com, HYD: 9440831748, GUNT: 9440759945, VSP: 9441735157. [HA-13041]

Brahmin - Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

ఓం నమః శివాయ! రెండు కుటుంబాలు కలిపే మంచి మధ్యవర్తి కావాలా! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, NRI అన్ని ప్రాంతాలకు పర్సనల్ సర్వీసు. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-2913]

శ్రీ సాయి పద్మశాలి ఇంటర్నేషనల్ మ్యారేజి బ్యూరో, కేవలం పద్మశాలీలు మాత్రమే సంప్రదించగలరు. చెరుకు ప్రసాద్ (పద్మశాలి) విజయవాడ ✆ 7095790754, 9392165685 [B-1239006]

• తెలంగాణ


మల్లన్న ఆలయంలో పెద్దపట్నం..

భారీగా తరలి వచ్చిన భక్తులు



కొమురవెల్లి(సిద్దిపేట): సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికి పెద్దపట్నం (కల్యాణం) వేశారు. శుక్రవారం అర్ధరాత్రి 12.30 గంటలకు మొదలై శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల వరకు కొనసాగింది. స్వామి వారి పెద్దపట్నం చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు భారీగా హాజరయ్యారు.

షాక్‌తో విలవిల్లాడి.. రైతుల సాయంతో ప్రాణం నిలుపుకుని



విద్యుత్ స్తంభంపై వేలాడుతున్న శ్రీనివాస్

నెక్కొండ(వరంగల్): నీటి మోటార్‌కు కరెంటు రాలేదని పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కి జంపర్ మార్చబోయే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఆ స్తంభంపైనే తలకిందులుగా వేలాడుతూ ప్రాణాపాయస్థితికి చేరిన అతడు తోటి రైతుల సాయంతో ప్రాణాలు దక్కించుకున్నాడు. వరంగల్ జిల్లా నర్సంపేట మండల పరిధి గొట్లకొండ శివారు అజ్మీరా మంగ్యానాయక్ తండా గ్రామంలో శనివారం జరిగింది. గ్రామ పరిధి దొడ్డితండాకు చెందిన ఇస్లావత్ శ్రీనివాస్ భార్య కవితతో కలిసి పంటచేను వద్దకు వెళ్లాడు. వరి పొలానికి నీరు పెట్టేందుకు వ్యవసాయ బావి వద్ద మోటారు ఆన్ చేయగా కరెంటు లేదు. గమనించిన శ్రీనివాస్ సమీపాన ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కి జంపర్ మార్చుతున్న క్రమంలో ప్రమాద వశాత్తూ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అతను స్తంభంపైనే తలకిందులుగా వేలాడుతుండటాన్ని చూసిన భార్య కవిత కేకలు వేసింది. అక్కడే ఉన్న తోటి రైతులు వచ్చి విద్యుత్ సరఫరా నిలిపి వేయించి శ్రీనివాస్‌ను కిందకు దింపారు. తీవ్రగాయాలైన అతడిని 108లో నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఇంటి ఖర్చు పెరిగింది.. ఆహారంపై వ్యయం తగ్గింది!

భారతీయ గృహ వ్యయంలో ఆశ్చర్యకర మార్పు

- దశాబ్ద కాలంలో మారిన వినియోగదారుల అలవాట్లు
- మన్నికగల వస్తువులపై ఖర్చు చేసేందుకే మొగ్గు
- తృణధాన్యాలు, గోధుములు, బియ్యం, పప్పులపై తగ్గిన వ్యయం
- పానీయాలు, ప్రాసెస్డ్ ఆహారాన్ని ఇష్టపడుతున్న ప్రజలు
- ప్రభుత్వాల డీబీటీలతో పెరిగిన వినియోగదారుల కొనుగోలు సామర్థ్యం

సాక్షి, అమరావతి: గత దశాబ్దకాలంలో భారతీయుల ఇంటి ఖర్చులు రెండింతలు పెరిగాయి. అదే సమయంలో అనూహ్యంగా ఆహార పదార్థాలపై చేస్తున్న ఖర్చు తగ్గడం విశేషం. తాజాగా దేశ ప్రజల గృహ వ్యయానికి సంబంధించిన గణాంకాల వివరాలను కేంద్ర స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వినోదం, బట్టలు, టీవీలు, ఫ్రిజ్‌లు వంటి మన్నికైన వస్తువులపై ప్రజలు అధికంగా, గోధుమలు, బియ్యం, పప్పులతో సహా తృణధాన్యాలపై స్వల్పంగా ఖర్చు చేస్తున్నట్టు తెలిపింది. పానీయాలు, రిఫ్రెష్‌మెంట్‌లు, ప్రాసెస్ చేసిన ఆహారాలను ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారని స్పష్టంచేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మారుతున్న ఆహారపు అలవాట్లను ఇది స్పష్టం చేస్తోందని వెల్లడించింది. తృణధాన్యాలు, పప్పుల వినియోగం తగ్గుతోందని, పాల వినియోగం పెరుగుతోందని, పండ్లు, కూరగాయలపై కూడా ఎక్కువ ఖర్చు చేస్తున్నారని తెలిపింది.



దశాబ్దంలోనే ఎంత తేడా...

- 2011-12 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో ఒక కుటుంబం సగటు నెలవారీ వినియోగంలో ఆహారం వాటా 53 శాతం ఉండగా, 2022-23కు అది 46.4 శాతానికి తగ్గింది. ఆహారేతర వినియోగం 47 శాతం నుంచి 53.6 శాతానికి పెరిగింది.
- 2011-12లో పట్టణ ప్రాంతాల్లోని ఒక కుటుంబం సగటు నెలవారీ వినియోగంలో ఆహారం వాటా 42.6 శాతం ఉండగా, 2022-23లో 39.2 శాతానికి తగ్గింది. ఆహారేతర వాటా 57.4 శాతం నుంచి 60.8 శాతానికి చేరుకుంది.
- 2011-12లో పట్టణ ప్రాంతాల్లో సగటు నెలవారీ తలసరి వినియోగదారు వ్యయం రూ.2,630 ఉండగా, అది 2022 ఆగస్టు-2023 జూలై మధ్య నిర్వహించిన సర్వేలో ఏకంగా రూ.6,459కు పెరిగినట్లు తేలింది. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,430 నుంచి రూ.3,773కి పెరిగింది.
- ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీలు(డీబీటీ), గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, రైతుల ఆదాయాన్ని పెంపొందించడం, గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడం వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న చొరవల ఫలితంగా ప్రజల ఖర్చు చేసే సామర్థ్యం వృద్ధి చెందినట్టు కేంద్ర స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.
- ఈ క్రమంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఖర్చుల మధ్య వ్యత్యాసం తగ్గుతోందని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. గత తొమ్మిదేళ్లలో 24.82 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడినట్లు నీతి ఆయోగ్ సైతం వెల్లడించింది.

రేట్లు పెరగడంతోనూ

గృహోపకరణాలు, సంరక్షణ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు, పానీయాల ధరలు 2012 నుంచి రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. కళాశాల ఫీజులు గరిష్ట ధరను చేరాయి. వంట సామగ్రి, గృహ సంరక్షణ ఉత్పత్తుల ధరలు అదేబాటలో పయనించాయి. ఫలితంగా ప్రజల వినియోగ వ్యయం పెరిగిందని నిపుణులు భావిస్తున్నారు. ఒక్క 2023లో భారతీయులు బిస్కెట్లు, సబ్బులు, షాంపూలు, టూత్‌పేస్టులు, జామ్‌లు, ఫ్లోర్ క్లీనర్‌లు మొదలైన ఫాస్ట్ మూవింగ్ వినియోగ వస్తువులపై రూ.5.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఖర్చులు 2019తో పోలిస్తే దాదాపు 45 శాతం ఎక్కువగా ఉన్నాయని వెల్లడించింది. పట్టణీకరణలో స్థిరమైన పెరుగుదల, ఈ-కామర్స్ రంగం గ్రామాలకు విస్తరించడం కూడా వినియోగ వ్యయం పెరగడానికి ఒక కారణంగా కనిపిస్తోంది.

కేసుల కోసమే బాబు పొత్తులు

1,259వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: పలు అవినీతి, దోపిడీ కేసుల్లో ఇరుక్కున్న చంద్రబాబును విచారణ సంస్థలు ఎప్పుడైనా అరెస్టు చేయవచ్చని తెలిసినందునే అన్ని పార్టీలకు ప్యాకేజీలిచ్చి పొత్తులు పెట్టుకుంటున్నాడని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధ్వజమెత్తారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం 1,259వ రోజుకు చేరాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ జైలు జీవితాన్ని తప్పించుకునేందుకే చంద్రబాబు బీజేపీ పొత్తు కోసం ఢిల్లీలో కాళ్లు పట్టుకుని బతిమాలుకుంటున్నాడని అన్నారు. మరిదిని ముఖ్యమంత్రిని చేసి తమ సామాజికవర్గ ఆధిపత్యం పెంచుకోవాలని పురందేశ్వరి ఏపీలో పావులు కదుపుతూ బీజేపీని అంపశయ్యపైకి నెడుతుందని మండిపడ్డారు. మూడు రాజధానుల దిశగా సీఎం వైఎస్ జగన్ వడివడిగా అడుగులు వేస్తుంటే కులవాదుల గుండెల్లో గుబులు పుడుతుందని పేర్కొన్నారు. మంగళగిరి, తాడికొండలో సైతం రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం ఖాయమన్నారు. నాయకులు మాదిగాని గురునాథం, పులి దాసు, కుమ్మరవల్లి కిషోర్ బాబు, బోదాల సలోమీ, ఈపూరి ఆదాం, బొలిమేర శ్యామ్యూల్, కారుమూరి పుష్పరాజు, బోదాల సౌమ్య, పల్లె బాబు, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన ఆదిత్య బిర్లా గార్మెంట్ యూనిట్స్



- పులివెందులలో రూ.170 కోట్లతో ఏర్పాటు
- ఏటా 24 లక్షల రెడీమేడ్ గార్మెంట్స్ తయారీ సామర్థ్యం
- ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ల ట్రౌజర్లు, సూట్ జాకెట్స్ తయారీ
- 17 ఎకరాల్లో ఏర్పాటు.. ప్రత్యక్షంగా 2,100 మందికి ఉపాధి
- మొత్తం 16 లైన్లలో తొలి దశలో అయిదు లైన్లు సిద్ధం
- 2021 డిసెంబర్ 24న సీఎం జగన్‌చే శంకుస్థాపన.. రెండేళ్లలోనే సిద్ధం
- సోమవారం లాంఛనంగా యూనిట్‌ను ప్రారంభించనున్న సీఎం జగన్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మరో భారీ యూనిట్ ఉత్పత్తికి సిద్ధమైంది. ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన ఆదిత్య బిర్లా రిటైల్ ఫ్యాషన్ లిమిటెడ్ వైఎస్సార్ జిల్లా పులివెందులలో ఏర్పాటు చేసిన రెడీమేడ్ గార్మెంట్స్ యూనిట్ వాణిజ్య ఉత్పత్తికి సిద్ధమైంది. 17 ఎకరాల్లో రూ. 170 కోట్లతో ఏటా 24 లక్షల గార్మెంట్స్ తయారీ సామర్థ్యంతో ఈ యూనిట్ ఏర్పాటైంది. 2021 డిసెంబర్ 24న ఈ పరిశ్రమకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ పరిశ్రమ అతి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకుని, గత ఏడాది ప్రయోగాత్మకంగా ఉత్పత్తిని ప్రారంభించింది. గత ఏడాది పులివెందుల పర్యటన సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఈ పరిశ్రమను సందర్శించి ప్రయోగాత్మకంగా జరుగుతున్న ఉత్పత్తిని పరిశీలించారు. ఇప్పుడు వాణిజ్య ఉత్పత్తికి ఈ యూనిట్ సిద్ధమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సోమవారం పులివెందుల పర్యటన సందర్భంగా ఈ యూనిట్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు. కరోనా తర్వాత దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉత్పత్తి ఆధారిత ప్రయోజనాల (పీఎల్ఐ) పథకంలో భాగంగా ఆదిత్య బిర్లా గ్రూపు టెక్స్‌టైల్ రంగంలో ఈ గార్మెంట్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు 17 ఎకరాలు కేటాయించి వేగంగా అనుమతులు మంజూరు చేయడంతో రెండేళ్లలోనే వాణిజ్య ఉత్పత్తికి సిద్ధమైంది.

ఈ యూనిట్ పూర్తిస్థాయి ఉత్పత్తి ప్రారంభిస్తే 2,100 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. ఇందులో 90 శాతం మంది మహిళలకే అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ సీహెచ్ రాజేశ్వర రెడ్డి 'సాక్షి'కి తెలిపారు. 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ యూనిట్‌లో ట్రౌజర్లు తయారు చేసే 11 లైన్లు, సూట్ జాకెట్స్ తయారు చేసే 5 లైన్లు ఉంటాయి. తొలి దశలో ట్రౌజర్లు నాలుగు లైన్లు, జాకెట్స్ ఒక లైన్ అందుబాటులోకి వచ్చాయి. తొలి దశలో 550 మందికి ఉపాధి లభిస్తుంది. వీరిని ఇప్పటికే ఎంపిక చేసి నైపుణ్య శిక్షణ కూడా ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

సబ్సిడీ ధరలకే భూమిని కేటాయించడంతో పాటు, వేగంగా అనుమతులు మంజూరు చేస్తూ రెండు సంవత్సరాల్లోనే ఉత్పత్తి ప్రారంభించేలా సహకరించిన రాష్ట్ర అధికార యంత్రాంగానికి ఆదిత్య బిర్లా గ్రూపు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గత ఏడాది నవంబర్ 9న స్వయంగా శిక్షణ కేంద్రానికి విచ్చేసి మద్దతు తెలపడమే కాకుండా, ఉద్యోగులు ఇబ్బందుల్లేకుండా వచ్చి వెళ్లడానికి ఆర్టీసీ బస్ సౌకర్యం కూడా కల్పించడంపై కంపెనీ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంస్థ ఇప్పటికే రూ.2,700 కోట్లతో తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురంలో కాస్టిక్ సోడా యూనిట్ ఏర్పాటు చేసింది. తాజాగా నాయుడుపేటలో రూ.1,700 కోట్లతో కార్బన్ బ్లాక్ తయారీ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఇప్పుడు గార్మెంట్స్ యూనిట్ వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభిస్తోంది. ఆదిత్య బిర్లా గ్రూపునకు రాష్ట్రంతో విడదీయరాని బంధముందని చెప్పడానికి ఇదే నిదర్శనమని పారిశ్రామికవర్గాలు తెలిపాయి.

ఒత్తిడిని చిత్తు చేస్తే విజయం మీదే!

సాక్షి, అమరావతి: ''విజయవాడకు చెందిన ప్రకాశ్ పదో తరగతి చదువుతున్నాడు. మంచి విద్యార్థి. చదువుల్లో చురుగ్గా ఉంటాడు. క్లాస్‌లో ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు తక్కున సమాధానమిస్తాడు. అయితే పరీక్షల తేదీలు సమీపిస్తే తీవ్ర ఒత్తిడికి గురవుతుంటాడు. ఎంత చదివినా ఇంకా ఏదో మిగిలే ఉందని కంగారు పడిపోతుంటాడు. చదివింది పరీక్షలో గుర్తుంటుందో లేదోనన్న ఆందోళనతో కడుపు నిండా అన్నం తినడు. కంటి నిండా నిద్రపోడు.''


ఈ సమస్య ప్రకాశ్‌దే కాదు... చాలా మందిది. ఓ వైపు అకడమిక్ పరీక్షలు, మరోవైపు ఎస్‌ఏటీ, ఇంజనీరింగ్, డాక్టర్, ఇతర కోర్సుల్లో ప్రవేశాల పరీక్షలు దగ్గరపడుతున్నాయి. దీంతో సాధారణంగా ఒత్తిడి ఉంటుంది. అయితే, ఇది అధికమైతే నష్టం సంభవిస్తుంది. ఇలా.. తీవ్ర ఒత్తిడికి గురై 30 శాతం మందికి పైగా ఫెయిల్ అవుతున్నారని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని మెళకువలు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మానసిక వైద్యులు సూచిస్తున్నారు. అంతేకాదు.. తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడికి గురిచేయొద్దని హెచ్చరిస్తున్నారు.

సామర్థ్యానికి మించిన అంచనాలతో తిప్పలు

పిల్లల ఇష్టాలు, సామర్థ్యాలతో పనిలేకుండా కొందరు తల్లిదండ్రులు వారిపై అంచనాలను పెంచేసుకుంటున్నారు. ఖచ్చితంగా ఫలానా కోర్సులో, ఫలానా కాలేజీల్లో సీటు సంపాదించేలా ప్రవేశ పరీక్షల్లో రాణించాలని, అకడమిక్ పరీక్షల్లో టాపర్‌లుగా నిలవాలనీ లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. పరీక్షల ముందు విద్యార్థులకు సాధారణంగా ఒత్తిడి ఉంటుంది. అయితే తలకు మించిన లక్ష్యాలే విద్యార్థుల అపజయాలకు కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో మానసిక వైద్యులను సంప్రదిస్తున్న విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వారికి చిరాకు, కోపం, నిరాశ, నిస్పృహ, అతిగా చెమటలు పట్టడం, ఆకలిలో మార్పులు, జీర్ణశక్తి తగ్గిపోవడం, మలబద్ధకం వంటి లక్షణాలు ఉంటున్నాయేమో తల్లిదండ్రులు గుర్తిస్తూ ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

దగ్గరవుతున్న అకడమిక్... ప్రవేశ పరీక్షలు

- విద్యార్థులను వెంటాడుతున్న ఎగ్జామ్ ఫోబియో
- 30 శాతానికి పైగా పరీక్షల్లో తప్పుతున్నట్టు అంచనాలు
- మార్కులు, ర్యాంకుల కోసం ఒత్తిడి చేస్తే కీడు
- తలకు మించి అంచనాలు పెట్టొద్దు
- మొబైల్, స్ట్రీట్ ఫుడ్స్ వద్దే వద్దు
- సరిపడా నిద్ర అవసరం
- టెలీమెడిసన్ కాల్ సెంటర్‌తో మానసిక ఉత్తేజం
- విద్యార్థులు, తల్లిదండ్రులకు మానసిక వైద్యుల సూచన



టెలీమెడిసన్ కాల్ సెంటర్

మానసిక ఒత్తిడికి గురయ్యే విద్యార్థులు వైద్య శాఖ ఏర్పాటు చేసిన టెలీమెడిసన్ కాల్ సెంటర్‌ను సంప్రదించి సలహాలు, సూచనలు పొందవచ్చు. 14416/180089114416 నెంబర్‌లకు ఫోన్ చేసి కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చు. ఇక్కడ సుశిక్షితులైన కౌన్సెలర్‌లు అందుబాటులో ఉంటారు. విద్యార్థులు, ఇతర ప్రజలు మానసిక ఒత్తిడి, ఇతర సమస్యలు ఉన్న వారు ఉచితంగా కాల్‌సెంటర్ సేవలు పొందవచ్చు.

సరిపడా నిద్రా అవసరమే...

విద్యార్థులు/పోటీ పరీక్షల అభ్యర్థులు ఉన్న సమయాన్ని పాఠ్యాంశాల వారీగా పక్కాగా విభజించుకోవడంలోనే సగం విజయం సిద్ధిస్తుంది. ముఖ్యమైన ఆయా సబ్జెక్టులు, టాపిక్‌ను గుర్తించి, వాటిని ప్రాధాన్య క్రమంలో చదవాలి. ఒంటరిగా కాకుండా కొంత మంది విద్యార్థులు బృందంగా చర్చించుకుంటూ సన్నద్ధం అవ్వడం మేలు. రోజుకు కనీసం 6–7 గంటలు తప్పనిసరిగా పడుకోవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మార్కులు, ర్యాంక్‌ల కోసం పదే పదే వారితో మాట్లాడడం మంచిది కాదు. సబ్జెక్ట్ మీద పట్టు సాధించేలా విద్యార్థుల్లో చైతన్యం తీసుకుని రావాలి. ఇంట్లో పిల్లలు చదువుకోవడానికి ప్రశాంత వాతావరణం తయారు చేయాలి.

– డాక్టర్ కె.వి.రామిరెడ్డి, సూపరింటెండెంట్, ప్రభుత్వ మానసిక ఆస్పత్రి, విశాఖపట్నం

మొబైల్, స్ట్రీట్ ఫుడ్స్‌కు గుడ్‌బై చెప్పాలి

కరోనా అనంతరం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. గతంలోను పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడి ఎదుర్కొనే ఘటనలు ఉండేవి. అయితే అప్పట్లో చిట్కాలు, మందులతో సమస్యకు పరిష్కారం లభించేది. కరోనా అనంతరం అకడమిక్ కార్యకలాపాల్లోను మొబైల్ ఫోన్ వినియోగం పెరిగింది. దీంతో పిల్లల్లో సెల్‌ఫోన్ వాడకం గణనీయంగా పెరిగింది. ఈ పరిస్థితి వల్ల పరీక్షల సమయంలో ఏకాగ్రతకు భంగం వాటిల్లుతుంది. పరీక్షల సమయంలో మొబైల్‌కు దూరంగా ఉండడం మేలు. కొద్దిసేపు సేదతీరడం కోసం పిల్లలకు సెల్‌ఫోన్‌లు ఇస్తుంటారు. అలా చేయద్దు. వాకింగ్, రన్నింగ్, ఇతర క్రీడల వైపు మళ్లించడం వల్ల శారీరక శ్రమ కలిగి, ఆరోగ్యంగా ఉంటారు. ఇక.. స్ట్రీట్ ఫుడ్స్‌కు గుడ్‌బై చెప్పాలి. ఈ విషయంలో తల్లిదండ్రులు కల్పించుకుని, తేలికగా జీర్ణం అయ్యే ఆహారాన్ని పెట్టాలి. దీని వల్ల త్వరగా నిద్రపోవడానికి వీలుంటుంది.

– డాక్టర్ వెంకట కిరణ్, అసోసియేట్ ప్రొఫెసర్, గుంటూరు జీజీహెచ్

డీఎస్సీ పరీక్షల షెడ్యూలు మార్పు

- ఈనెల 30 నుంచి ఏప్రిల్ 30 వరకూ ఉపాధ్యాయ నియామక పరీక్షలు
- హైకోర్టు ఉత్తర్వుల మేరకు షెడ్యూలు మార్పు
- పాఠశాల విద్య కమిషనర్ వెల్లడి



సాక్షి, అమరావతి: హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహిస్తున్న డీఎస్సీ–2024 పరీక్షల షెడ్యూలును రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. ఈనెల 30 నుంచి ఏప్రిల్ 30 వరకు ఈ పరీక్షలు నిర్వహించేలా నూతన షెడ్యూలును రూపొందించినట్లు పాఠశాల విద్య కమిషనర్ ఎస్. సురేష్‌కుమార్ శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 6,100 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి గతంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనితోపాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. టెట్ పరీక్షలు నిర్వహించింది. ఈనెల 15 నుంచి ఉపాధ్యాయ నియామకం కోసం డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కావలసి ఉంది. కానీ, టెట్ పరీక్షకు.. డీఎస్సీ పరీక్షకు నాలుగు వారాల సమయం ఉండాలని హైకోర్టు ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. ఈ నేపథ్యంలో డీఎస్సీ పరీక్ష షెడ్యూల్లో మార్పులుచేస్తూ నూతన షెడ్యూల్ రూపొందించామని సురేష్‌కుమార్ వెల్లడించారు. ఏప్రిల్‌లో ఐఐటి జేఈఈ తదితర ఎంట్రన్స్ పరీక్షలు ఉండటంతో పరీక్ష కేంద్రాలు అందుబాటులో లేకపోవడంవల్ల మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకూ ఉపాధ్యాయ నియామక పరీక్షలు నిర్వహించేలా షెడ్యూలు రూపొందించామని చెప్పారు. అభ్యర్థులు పరీక్షలకు సిద్ధం కావడానికి తగినంత సమయమిస్తూ నూతన షెడ్యూల్ రూపొందించామని.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

డీఎస్సీ నూతన షెడ్యూల్ వివరాలు..

- మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకూ రోజుకు రెండు సెషన్ల చొప్పున 10 సెషన్లలో సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష నిర్వహిస్తారు.
- ఏప్రిల్ 7న టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపల్ పోస్టులకు ప్రాథమిక పరీక్ష అయిన ఇంగ్లీష్ ప్రొఫీషియన్సీ టెస్టు నిర్వహిస్తారు.
- ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 30 వరకూ స్కూల్ అసిస్టెంట్, టీజీటీ, పీజీటి, ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ పరీక్షలను నిర్వహిస్తారు.
- మార్చి 20 నుంచి పరీక్షా రాయటానికి అభ్యర్థులకు సెంటర్లు ఎంచుకోవడానికి వెబ్ ఆప్షన్స్ ఇస్తారు.
- మార్చి 25 నుంచి అభ్యర్థులు తమ హాల్‌–టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అర్హత కలిగిన అభ్యర్థులు సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు అర్హులు కారని హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో గతంలో ప్రకటించిన జీఓ–11లో అర్హతలు మారుస్తూ కొత్తగా జీఓ–22ను గురువారం నుంచి అమల్లోకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను DSC https:// apdsc. apcfss. in/ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చునని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తెలిపారు.

అసా'ధారణ' ప్రతిభ

ప్రపంచ రికార్డు దిశగా పి.దొంతమూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

- ఆవర్తన పట్టికను అవలీలగా చదువుతున్న వైనం
- బ్రీథింగ్ ప్రాక్టీస్‌తో 12 సెకన్లలో పూర్తి
- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం ప్రయత్నం



ప్రాణాయామం చేస్తున్న విద్యార్థులు రేవతి, నందిని

పిఠాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో అమలు చేస్తున్న సంస్కరణలు ప్రపంచ స్థాయిలో మన ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపును తీసుకువస్తున్నాయి. పేద విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అభ్యసించే అవకాశం కల్పించాయి. దేశవిదేశాల్లో సత్తాచాటేలా చేశాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అనర్గళంగా ఇంగ్లిష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలను చుట్టి రాగా... మరో రికార్డు సృష్టించడానికి కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి.దొంతమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సిద్ధమవుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు బాలికలు ఆవర్తన పట్టిక (పిరియాడిక్ టేబుల్)లోని 118 పదాలను 22 సెకన్లలో పూర్తి చేసిన తెలంగాణ విద్యార్థిని పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి రెడీగా ఉన్నారు.

టాలెంట్‌ను బయటకు తీసి..

పి.దొంతమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 320 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తున్న జీవీ ప్రసాద్ ఇప్పటికే బెండపూడితోపాటు జిల్లాలో వేలాది మంది విద్యార్థులు ఇంగ్లిష్‌లో ధారాళంగా మాట్లాడే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన పి.దొంతమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు సురేష్‌కుమార్‌తో కలిసి తమ విద్యార్థినులతో ఒక ప్రపంచ రికార్డును సృష్టించాలని సంకల్పించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ఎనిమిదో తరగతి విద్యార్థినులు సోము రేవతి, ఎగుబంటి నందిని మరుక్షణంలోనే తిరిగి చెప్పటం చూసి వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇంగ్లిష్‌లో ధారాళంగా మాట్లాడుతున్న రేవతి, నందినితో ఆవర్తన పట్టికను చదివించారు. వారికి శ్వాసను నియంత్రించుకునేవిధంగా ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. దీంతో 118 పదాలు ఉన్న ఆవర్తన పట్టికను కేవలం 12 సెకన్లలో పూర్తి చేస్తున్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం ప్రయత్నిస్తున్నారు.

ఇంగ్లిష్ నేర్పించడం వల్లే..

నా పేరు సోము రేవతి. మాది పిఠాపురం మండలం వెల్దుర్తి గ్రామం. నేను పి.దొంతమూరు హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నా. మాది పేద కుటుంబం. సీఎం వైఎస్ జగన్ సార్ ప్రభుత్వం వచ్చాక మా పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. మాకు ప్రైవేటు బడుల్లో మాదిరిగా ఇంగ్లిష్ నేర్పించారు. అనుకోకుండా 20 రోజుల క్రితం నేను, నా స్నేహితురాలు కలిసి ఆవర్తన పట్టిక చదువుతుంటే మా ఇంగ్లిష్ మాస్టర్ చూసి బాగా ప్రాక్టీస్ చేస్తే మంచి గుర్తింపు వస్తుందని చెప్పారు. మరింత బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు ప్రాక్టీస్ చేయడంతో 12 సెకన్లలో ఆవర్తన పట్టికను చెప్పగలుగుతున్నా.

– సోము రేవతి, 8వ తరగతి విద్యార్థిని

అందనంత ఎత్తులో బంగారం

10 గ్రాములు రూ.70 వేల దిశగా పరుగులు

- ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.67,920
- 22 క్యారెట్లు రూ.62,830
- పదిహేను రోజుల్లో దాదాపు రూ.4 వేలు పెరుగుదల



సాక్షి, విశాఖపట్నం: పుత్తడి ధర రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తూ ఆకాశాన్నంటుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 67,920, 22 క్యారెట్లు రూ.62,830 (3 శాతం జీఎస్టీతో కలిపి) ఉంది. ఇది ఆల్‌టైం రికార్డు. పదిహేను రోజుల క్రితం అంటే ఫిబ్రవరి 23న 24 క్యారెట్లు రూ.64 వేలు, 22 క్యారెట్ల ధర రూ.59,200 పలికింది. అంటే కేవలం పదిహేను రోజుల్లోనే 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.4 వేల వరకు పెరిగింది. ఇలా పదిహేను రోజుల్లో ఇంతగా పెరగడం కూడా రికార్డేనని బంగారం వర్తకులు చెబుతున్నారు. ఇప్పటివరకు 24 క్యారెట్లు రూ.64 వేలు, 22 క్యారెట్ల ధర రూ.59 వేల ధరే రికార్డు రేటుగా ఉంది. తాజా ధర దానిని తుడిచి పెట్టేసి రికార్డును తిరగ రాసింది. ధర ఇంకా పెరుగుతుందని, పది గ్రాముల మేలిమి బంగారం (24 క్యారెట్లు) ధర రూ.70 వేలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇలావుండగా 2018లో సగటున 10 గ్రాముల బంగారం ధర రూ.30 వేలు ఉండగా ఇప్పుడది రెట్టింపైంది.

తగ్గిన అమ్మకాలు..

బంగారం ధర దూసుకెళ్తుండడంతో కొనుగోళ్లు తగ్గుతున్నాయి. బంగారం ధర విపరీతంగా పెరగడంతో ఆభరణాల అమ్మకాలు 20 నుంచి 30 శాతం తగ్గాయని విశాఖ నగరంలోని ఓ ప్రముఖ జ్యుయలరీ షోరూం స్టోర్ మేనేజర్ ఎస్.రమణబాబు 'సాక్షి'కి చెప్పారు. ధర మళ్లీ తగ్గుతుందన్న ఆశతో వినియోగదారులు కొనుగోళ్లను వాయిదా వేసుకుంటున్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజను కావడంతో తప్పనిసరి అయినంత వరకే కొంటున్నారని వ్యాపారులు చెబుతున్నారు.

ఈనెల 1 నుంచి 10 గ్రా. పసిడి ధర (రూ.లలో)

తేదీ	24 క్యారెట్లు	22 క్యారెట్లు
1-3-24	64,490	59,660
2-3-24	65,540	60,630
3-3-24	65,530	60,620
4-3-24	65,480	60,570
5-3-24	66,400	61,420
6-3-24	66,700	61,700
7-3-24	67,310	62,260
8-3-24	67,370	62,320
9-3-24	67,920	62,830

పుత్తడి దూకుడుకు ప్రధాన కారణాలు..

- యూఎస్ ఫెడరల్ బ్యాంకు ఈ ఏడాది వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు
- మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ భయాలు పెరగడం
- ఆర్థిక అనిశ్చితి కొనసాగడం
- పసిడిపై పెట్టుబడులకు ఎక్కువగా మొగ్గు చూపడం
- క్రిప్టో కరెన్సీ విలువ గణనీయంగా పెరగడం
- అమెరికాలో ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల తగ్గడం

'పుట్టుకతో వచ్చే లోపాల నివారణలో పురోగతి'

మహారాణిపేట: పుట్టుకతో వచ్చే మెదడు, వెన్నెముక లోపాలను నివారించడంలో ఆంధ్రా మెడికల్ కాలేజీలోని న్యూరో సర్జరీ విభాగానికి చెందిన పరిశోధకుల బృందం గొప్ప పురోగతి సాధించిందని ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, అదనపు వైద్య విద్య డైరెక్టర్ డాక్టర్ జి.బుచ్చిరాజు తెలిపారు. శనివారం ఆయన విశాఖలోని కాలేజీలో మీడియాతో మాట్లాడారు. తమ అధ్యయనం భారతదేశంలోనే మొదటిదని పేర్కొన్నారు. ఇది ప్రతిష్టాత్మకమైన 'జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ నెట్‌వర్క్ ఓపెన్'లో కూడా ప్రచురితమైందని చెప్పారు. ఫోలిక్ యాసిడ్–ఫోర్టిఫైడ్ అయోడైజ్డ్ సాల్ట్ మెదడు, వెన్నెముక అభివృద్ధిని ప్రభావితం చేసి పుట్టుకతో వచ్చే లోపాలను సమర్థవంతంగా నివారిస్తుందనే విషయం తమ అధ్యయనంలో తేలిందన్నారు. ఫోలిక్ యాసిడ్ లోపం వల్ల శిశువుల్లో నాడీ సంబంధిత సమస్యలు వస్తాయని, మరణానికి కూడా కారణమవుతాయని తెలిపారు. గర్భిణులు గర్భధారణకు ముందు, ప్రారంభ సమయంలో ఫోలిక్ యాసిడ్‌ను తగినంత తీసుకోవడం ద్వారా ఈ సమస్యను చాలావరకు నివారించవచ్చన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 4 గ్రామాలకు చెందిన 1,200 మంది పురుషులు, మహిళలు తమ అధ్యయనంలో పాల్గొన్నారని చెప్పారు. వారికి 2022 జూలై నుంచి నవంబర్ వరకు ఫోలిక్ యాసిడ్–ఫోర్టిఫైడ్ అయోడైజ్డ్ సాల్ట్ అందించామన్నారు. ఇవి శరీరానికి ముఖ్యమైన సూక్ష్మ పోషకాలను అందిస్తాయన్నారు. ఫోర్టిఫైడ్ సాల్ట్ వాడక ముందు, వాడిన తర్వాత వారిలో ఫోలేట్, అయోడిన్ రక్తస్థాయిలను పరిశోధకులు గమనించారని చెప్పారు. ఈ అధ్యయనంలో డాక్టర్ ఎం.వి.విజయశేఖర్, డాక్టర్ బి.హయగ్రీవరావు, డాక్టర్ ఫణి మాధవి, డాక్టర్ అనిల్ కుమార్, యూఎస్‌ఏ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ డాక్టర్ జోగి వి.పట్టిసాపు, డాక్టర్ విజయ కంచెర్ల పాల్గొనగా.. రీసెర్చ్ అండ్ అకడమిక్ సెల్‌కు చెందిన డాక్టర్ జోగి నిధులు సమకూర్చారని తెలిపారు. పరిశోధన కమిటీ కన్వీనర్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎం.వి.విజయశేఖర్ మాట్లాడుతూ.. రాజస్తాన్‌కు చెందిన పాట్టి కంపెనీతో కలిసి ఫోలిక్ యాసిడ్ జోడించిన ఫోర్టిఫైడ్ అయోడైజ్డ్ సాల్ట్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రాజెక్టు సమన్వయకర్త కె.మధు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే బీసీల అభ్యున్నతి

- ఆత్మీయ సమ్మేళనాల్లో నేతల పిలుపు
- బీసీలు మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం జగన్‌ను గెలిపించాలి
- పూలే, అంబేడ్కర్ కలలను సీఎం జగన్ సాకారం చేశారు
- బాబు చెప్తున్న 50 ఏళ్లకే పింఛన్‌కు బీజం వేసింది వైఎస్సే
- డిక్లరేషన్ పేరుతో మరోసారి బీసీలను మోసం చేస్తున్న బాబు



పెరవలి మండలం కానూరు సభలో ఆర్.కృష్ణయ్య, బీసీ నేతల సంఘీభావం

నిడదవోలు/చాగల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే బీసీల అభ్యున్నతి సాకారమవుతుందని పలువురు నేతలు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌ని మరోసారి గెలిపించుకోవాలని, అప్పుడే బీసీలు మరింతగా అభివృద్ధి చెందుతారని పిలుపునిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు, కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు గ్రామాల్లో శనివారం బీసీ ఆత్మీయ సమ్మేళన సభలు జరిగాయి. ఈ సభల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్, నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనని వారు తెలిపారు. బీసీలకు పెద్ద ఎత్తున పదవులు ఇచ్చి బలమైన వర్గాలుగా తీర్చిదిద్దారని కొనియాడారు. బడుగులు అగ్రవర్ణాలతో సమానంగా ఎదగాలన్న మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలను సీఎం జగన్ సాకారం చేశారని చెప్పారు. గత ఎన్నికల్లోను, ఇప్పుడు కూడా రాజమహేంద్రవరం ఎంపీ సీటును సీఎం జగన్ బీసీలకే కేటాయించారని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు బీసీల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకున్నారని దుయ్యబట్టారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బాబు కొత్త నాటకాలకు తెర లేపారన్నారు. 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీసీ డిక్లరేషన్ అంటూ మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ హయాంలోనే గీత, చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పింఛన్ అందించే కార్యక్రమానికి బీజం పడిందని, ఈరోజు కొత్తగా ఇస్తున్నట్లు ప్రకటించడం చంద్రబాబుకే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఈ సభల్లో వైఎస్సార్‌సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాసరావు, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షుడు పెండ్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సభలకు బీసీలు, మైనార్టీలు వేలాదిగా తరలివచ్చారు.

బీసీల అభ్యున్నతిలో దేశంలోనే ఏపీ నంబర్-1

- బీసీ సీఎంలున్న రాష్ట్రాల్లోనూ ఇలాంటి పరిస్థితి లేదు..
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



కొవ్వూరు : రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల అభ్యున్నతి, అభివృద్ధిలో దేశంలోనే ఏపీ నంబర్–1 స్థానంలో నిలిచినందుకు గర్వపడుతున్నట్టు తెలిపారు. బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక వంటి బీసీ ముఖ్యమంత్రులున్న రాష్ట్రాల్లో తాను పర్యటించానని, ఆయా రాష్ట్రాల్లో బీసీ వర్గాలకు దక్కని ప్రాధాన్యాన్ని సీఎం జగన్ మన రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కల్పించారని కొనియాడారు. రాష్ట్ర క్యాబినెట్‌లో 23 మంది మంత్రులుంటే 11 మంది, 18 మంది ఎమ్మెల్సీల్లో 11 మంది (68 శాతం) చొప్పున రాజ్యాధికారంలో బీసీలకు రికార్డు స్థాయిలో పదవులిచ్చారని తెలిపారు. తొమ్మిది రాజ్యసభ సభ్యుల్లో నలుగురు బీసీ, ఒక ఎస్సీకి అవకాశం కల్పించారన్నారు. బీసీలకు రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ 50 శాతం రిజర్వేషన్ కల్పించిందని, సంపన్న వర్గాల స్థానాల్లోనూ బీసీలకు అవకాశం కల్పించిన ఏకైక సీఎం జగనేనని ప్రశంసించారు. 75 ఏళ్ల దేశ చరిత్రలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టి, 14 రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టిన ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. నామినేటెడ్ పదవుల్లో సైతం 50 శాతం స్థానాలు వెనుకబడిన తరగతులకు కేటాయించారని, కాంట్రాక్టు పనుల్లో 50 శాతం కోటా ఇస్తూ అసెంబ్లీలో చట్టం చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సీఎంలకు సవాల్ విసిరారని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతంగా ఉన్న రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు 24 శాతానికి తగ్గిస్తూ తీర్పు ఇస్తే.. పార్టీ పరంగా మరో 20 శాతం పెంచి 44 శాతం స్థానాల్లో బీసీలకు ఇచ్చి, చిత్తశుద్ధిని నిరూపించుకున్న నేత సీఎం జగన్ అని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతికి పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని, ఇలాంటి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారం తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని, లేకుంటే చరిత్రహీనులుగా మిగిలిపోతామని కృష్ణయ్య చెప్పారు. సిగ్గుమాలిన చంద్రబాబు హయాంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్సీ పదవులు ఎప్పుడైనా ఇచ్చారా? అని కృష్ణయ్య ప్రశ్నించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు తాతా కృష్ణారావు, రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మట్టా వీరబాబు, ఉపాధ్యక్షుడు బుడిద చంద్రమోహన్, ఏలూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల సంరక్షణకు శ్రీకారం

- వేసవిలో కోల్డ్ చైన్ సెక్టార్‌లో ఇంధన సామర్థ్య చర్యలకు ఇంధన శాఖ ప్రయత్నం
- రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో అగ్రికల్చర్ డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం



సాక్షి, అమరావతి: వేసవిలో వ్యవసాయ ఉత్పత్తులను సంరక్షించుకోవడంలోనూ విద్యుత్ పొదుపు కోసం రాష్ట్ర ఇంధన శాఖ శ్రీకారం చుట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన సంరక్షణ మిషన్ (ఏపీఎస్‌ఈసీఎం) ద్వారా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్, రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో అగ్రికల్చర్ డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంను ప్రారంభించింది. భవిష్యత్ తరాలకు విద్యుత్ వెలుగులను అందించడం కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ప్రయత్నంలో దేశంలోనే ముందంజలో ఉంటూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ క్రమంలోనే ఇంధన పొదుపును మరింతగా ప్రోత్సహించేందుకు, ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్రంలోని సమీకృత కోల్డ్ చైన్ సెక్టార్‌లో ఇంధన సామర్థ్య చర్యలను ఏపీఎస్‌ఈసీఎం అమలు చేయనుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ(బీఈఈ) ఆర్థిక సహకారం అందిస్తోంది.

కోల్డ్ చైన్ సెక్టార్‌లో అవగాహన

ఇంటిగ్రేటెడ్ కోల్డ్ చైన్ సౌకర్యాలు, వెబ్ ఆపరేషన్, మెయింటెనెన్స్‌లో సరికొత్త సాంకేతికతలను నేర్చుకోవడం కోసం మార్గదర్శకాలను అభివృద్ధి చేసే ప్రక్రియ ఈ కార్యక్రమం ద్వారా జరుగుతుంది. కోల్డ్ చైన్ యజమానులు, సిబ్బంది, డిజైన్ కన్సల్టెంట్లకు శిక్షణ కూడా ఇస్తారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో శిక్షణను ఏపీఎస్‌ఈసీఎం విజయవంతంగా పూర్తి చేసింది. కోల్డ్ చైన్ సెక్టార్‌లో ఇంధన సామర్థ్య చర్యలపై అవగాహన కల్పించింది. కోల్డ్ చైన్ వ్యవసాయం, మార్కెట్ మధ్య కీలకమైన లింక్‌ను ఏర్పరుస్తుంది. రైతులను సమీపంలోని, దూరంగా ఉన్న మార్కెట్లను అనుసంధానించడానికి, వ్యవసాయ ఉత్పత్తులకు మరింత విలువ పెంచడానికి సహాయపడుతుంది. తద్వారా కోత తర్వాత ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్టం తగ్గుతుంది. ఇండియా కూలింగ్ యాక్షన్ ప్లాన్ (ఐసీఏపీ), కోల్డ్ చైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఉత్పత్తి స్థలం నుంచి వినియోగం వరకు గొలుసులో పాల్గొన్న సిబ్బందికి అవగాహనను కల్పిస్తారు. సరికొత్త ఎనర్జీ ఎఫిషియెన్సీ టెక్నాలజీలను అనుసరించేందుకు సైతం సహకరిస్తారు. ఇలా ఇప్పటివరకూ రాష్ట్రంలో దాదాపు 3 వేల మంది రైతులకు శిక్షణ ఇచ్చారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా


ఆదివారం ၊ 10 ၊ మార్చి ၊ 2024



దాసాంజనేయుని సేవలో తమ్మినేని
మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం దాసాంజనేయస్వామిని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారామ్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.



కిరీటాల సమర్పణ
నాగాయలంక: స్థానిక శ్రీవిశ్వేశ్వరస్వామి సహిత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన మానేపల్లి సత్యనారాయణ, వరకుమారి శనివారం కిరీటాలు సమర్పించారు.



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 514.40 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 812.70 అడుగుల వద్ద ఉంది.

న్యూస్‌రీల్

పీహెచ్‌సీల్లో 24 గంటలూ వైద్యసేవలు అందించాలి



హనుమాన్‌జంక్షన్ రూరల్(గన్నవరం): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు 24 గంటలూ వైద్యసేవలు అందించాలని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దాడ తిరుమల కృష్ణబాబు ఆదేశించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ సేవలను మెరుగుపర్చాలని సూచించారు. బాపులపాడు మండలం వీరవల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం కృష్ణా డీఎంహెచ్‌ఓ డాక్టర్ జి.గీతాబాయితో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ద్వారా పీహెచ్‌సీల్లో గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు, టెలి మెడిసిన్‌పై కృష్ణబాబు ఆరా తీశారు. ల్యాబ్‌లో రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన మందుల వివరాలు, ఔట్ పేషెంట్ సేవలు, ఈ–ఔషధి, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు నిర్వహణ గురించి పీహెచ్‌సీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు.

ఇంటర్మీడియెట్ పరీక్షకు 20,472 మంది హాజరు

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షకు 20,472 మంది విద్యార్థులు హాజరయ్యారు. శనివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన మ్యాథ్స్ -1బీ, హిస్టరీ, జువాలజీ పరీక్షలకు మొత్తం 20,836 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 364 మంది గైర్హాజరయ్యారు. మచిలీపట్నంలోని నాలుగు పరీక్ష కేంద్రాలను ఆర్ఐఓ రవికుమార్ తనిఖీ చేశారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని వివిధ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశాయి. మాల్‌ప్రాక్టీస్ జరగలేదని ఆర్ఐఓ తెలిపారు.

జాతీయ పోటీలకు కృష్ణా వర్సిటీ నెట్‌బాల్ టీమ్



మధురానగర్(విజయవాడసెంట్రల్): కర్నాటకలో ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు జరిగే ఆలిండియా అంతర్ యూనివర్సిటీ పోటీల్లో సత్తాచాటాలని నెట్‌బాల్ టోర్నీ చైర్‌పర్సన్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు. స్థానిక మాచవరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల వ్యాయామ విద్య విభాగం ఆధ్వర్యాన కృష్ణా యూనివర్సిటీ నెట్‌బాల్ మెన్ టీమ్ క్రీడాకారులకు క్రీడాకిట్‌లు పంపిణీచేశారు. భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. కృషి, పట్టుదల, సాధనతో జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యాయామ విద్య విభాగం అధ్యాపకులు ఎం.కోటేశ్వరరావు, డి.యుగంధర్, కృష్ణా యూనివర్సిటీ నెట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గుడారాల పండుగ

గుంటూరు రూరల్: నగర శివారులోని గోరంట్ల గ్రామంలో హోసన్న మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 47వ గుడారాల పండుగ ప్రత్యేక ప్రార్థనలు శనివారం కొనసాగాయి. మూడో రోజు కార్యక్రమాలను గూడూరుకు చెందిన పాస్టర్ కాంతారావు ప్రత్యేక ప్రార్థనతో ప్రారంభించారు. హోసన్న మినిస్ట్రీస్ అధ్యక్షుడు బ్రదర్ అబ్రహాం, చీఫ్ పాస్టర్ జాన్‌వెస్లీ క్రీస్తు సందేశం అందించారు. దేవుడు తన భక్తులకు శ్రమల నుంచి విముక్తి కలిగిస్తాడని పేర్కొన్నారు.

కృష్ణా తీరం.. నవనందనం

- రిటైనింగ్ వాల్ వెంబడి పార్కు నిర్మాణం
- రూ.12.3 కోట్లతో సౌకర్యాల కల్పన
- ఒకేసారి 500 మంది వాకింగ్ చేసేలా ట్రాక్
- 12న సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా ప్రారంభం



చురుకుగా జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులు



పార్కులో ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్



పార్క్ ఎంట్రన్స్‌లో ఏర్పాటు చేస్తున్న ఎంటీ ప్లాజాలు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: కృష్ణా నదీ తీరం.. ప్రకృతి అందాలతో కనువిందు చేయనుంది. మదినిదోచే పూలమొక్కలు.. ఆహ్లాదం పంచే క్రోటన్ మొక్కలతో పార్కు ఏర్పాటయింది. కనకదుర్గ వారధి నుంచి పోలీస్ కాలనీ డీపీ స్టేషన్ వరకు కృష్ణా నది కరకట్ట వెంబడి 1.25 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రక్షణ గోడను ఆనుకుని పార్కును ఏర్పాటు చేశారు. ఈ పార్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.3 కోట్లు వెచ్చించింది. ఈ నెల 12వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పార్కును ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇప్పటికే ఏర్పాట్లను పరిశీలించారు.

నగరవాసులకు ఆహ్లాదం..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయవాడ నగర పాలక సంస్థ (వీఎంసీ) ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీ కెనాఫీ, వాకింగ్, రోడ్లు, బేస్మెంట్ పనులను పూర్తి చేసి పార్కును అభివృద్ధి చేసింది. నదీ తీరంలో సాయంత్ర వేళ నగర ప్రజలు కుటుంబ సభ్యులతో సరదాగా గడిపేందుకు రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కు ఏర్పాటు చేస్తున్నారు.

వారధి నుంచి రామలింగేశ్వర్‌నగర్ వరకు నది వెంబడి రిటైనింగ్ వాల్‌ను ఆనుకుని చేపట్టిన ఈ పార్కులో ఒకేసారి 500 మంది వాకింగ్ చేసేలా ట్రాక్ నిర్మించారు. వివిధ రకాల మొక్కలతో గ్రీనరీని అభివృద్ధి చేస్తున్నారు. ఎంట్రన్స్ ఆర్చ్, పార్కు, వాకింగ్ ట్రాక్‌లు, రక్షణ గోడకు రెయిలింగ్, మిరుమిట్లు గొలిపే లైటింగ్, సిట్టింగ్ ఏరియా, ఓపెన్ జిమ్, ప్లే ఏరియాతో పాటు అధునాతన సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దారు. పార్కు సందర్శించే వారి సౌకర్యం కోసం భారీ సంఖ్యలో వాహనాల పార్కింగ్‌కు అనువుగా స్థలాన్ని కేటాయించారు.

నగరవాసులకు ఆహ్లాదం



ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న కృష్ణలంక వాసుల ముంపు సమస్యకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిష్కారం చూపారు. కృష్ణా నదికి వరద వస్తే ఇక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పునరావాస కేంద్రంలో తలదాచుకునే పరిస్థితి. కృష్ణా నది నుంచి దిగువకు 12 లక్షల క్యూసెక్కుల వరద విడుదల చేసినా ప్రజలు నిశ్చింతగా ఉండేలా రక్షణ గోడ నిర్మాణం పూర్తయింది. నది వెంబడి రక్షణ గోడ నిర్మించడంతోపాటు, నగరవాసులకు ఆహ్లాదం పంచేందుకు అందమైన పార్కును ఏర్పాటు చేశాం.

– దేవినేని అవినాష్, వైఎస్సార్ సీపీ తూర్పునియోజకవర్గ ఇన్‌చార్జి

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

- అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే వెలంపల్లి

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్న నేపథ్యంలో ఆయన పర్యటన ఏర్పాట్లను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ప్రజాప్రతినిధులు శనివారం పరిశీలించారు. విజయవాడ అర్బన్ పరిధిలో అర్హులకు నివాస స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ పత్రాలు అందించి, పలు అభివృద్ధి పనులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 12వ తేదీన ముఖ్యమంత్రి విజయవాడలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, పోలీస్ కమిషనర్ టి.కె.రాణా, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ రెడ్డి, విజయవాడ ఆర్డీఓ బీహెచ్ భవానీ శంకర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అజిత్‌సింగ్ నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియాన్ని సందర్శించారు. సభా వేదిక ఏర్పాటు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, కార్యక్రమానికి హాజరయ్యే లబ్ధిదారులు, ప్రజలు తదితరులకు వేసవి నేపథ్యంలో ప్రత్యేకంగా తీసుకోవాల్సిన చర్యలు, సభాస్థలి ప్రాంగణంలో చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యమంత్రి సభాస్థలికి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గాలను పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. సీఎం చేతులమీదుగా కృష్ణా కరకట్ట రెండు, మూడో దశల రక్షణ గోడలతో పాటు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని కూడా కలెక్టర్ ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ టి.కె.రాణా, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ తదితరులతో కలిసి పరిశీలించారు. కృష్ణలంక రాణిగారితోట ప్రాంతాన్ని సందర్శించి, రిటైనింగ్ వాల్స్‌తో పాటు విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టిన పార్కు సుందరీకరణ పనులను పరిశీలించారు. పనుల సత్వర పూర్తికి కలెక్టర్ ఢిల్లీరావు పలు సూచనలు చేశారు.

ఆది దంపతులకు వేద స్వస్తి



ఆది దంపతులకు వేద స్వస్తి నిర్వహిస్తున్న వేద పండితులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై శ్రీ గంగ, పార్వతి(దుర్గ)సమేత మల్లేశ్వర స్వామి వార్లకు శనివారం సదస్యం, వేదస్వస్తి జరిగాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై స్వామి వార్లకు శుక్రవారం అర్ధరాత్రి దివ్య లీలా కల్యాణం కనుల పండువగా జరిగింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం కల్యాణ వేదిక వద్ద ఆలయ అర్చకులు, వేద పండితులు సదస్యం, వేదస్వస్తి నిర్వహించారు. ఆలయ ఈఓ కె.ఎస్. రామారావు దంపతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బందికి ఈఓ రామారావు తాంబూలం అందజేశారు. సాయంత్రం మండపారాధన పూజ, ఔపాసనలు, బలిహరణ, మూల మంత్ర హవనం, హారతి, మంత్ర పుష్ప వినియోగం జరిగాయి.

మల్లేశ్వర స్వామి ఆలయానికి రద్దీ

వరస సెలవుల నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం ఉదయం నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని మల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక అభిషేకాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో ఇరు దేవేరులతో కొలువై ఉన్న మల్లేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

రథోత్సవం.. నేత్రపర్వం





కనులపండువగా సాగుతున్న రథోత్సవం, (ఇన్‌సెట్‌లో) దుర్గగుడి నుంచి ఊరేగింపుగా వస్తున్న గంగ, పార్వతి సమేత శ్రీ మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులు

- వైభవంగా సాగిన ఆదిదంపతుల రథోత్సవం
- కిక్కిరిసిన బెజవాడ కెనాల్ రోడ్డు
- అలరించిన జానపద కళారూపాలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆది దంపతుల రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఉభయ దేవేరులతో కలిసి మల్లేశ్వరుడు రథాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కన్యకాపరమేశ్వరి అన్న సత్రం కమిటీ ఆధ్వర్యంలో కెనాల్‌రోడ్డులో శనివారం సాయంత్రం జరిగిన ఈ వేడుకను భక్తులు తిలకించి తరించారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని కెనాల్‌రోడ్డులో రథోత్సవం వైభవంగా కొనసాగింది. కోలాట నృత్యాలు, బేతాళ నృత్యాలు, పులి వేషాలు, జానపద కళారూపాలు ముందు భాగాన నడుస్తుండగా పండితుల వేదనాదం, అర్చకస్వాముల మంత్రోచ్చరణ, హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ భక్తుల శరణుఘోష నడుమ దేవదేవుని రథోత్సవం కనులపండువగా సాగింది. తొలుత శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం నుంచి గంగ, పార్వతి సమేత శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి, శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం (పాత శివాలయం) నుంచి గంగ, భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, శ్రీ వసంత మల్లికార్జునస్వామి దేవస్థానం (బుద్దువారి గుడి) నుంచి గంగ, పార్వతి సమేత శ్రీ వసంత మల్లికార్జునస్వామి వార్ల ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆయా ఆలయాల నిర్వాహకులు రథం సెంటర్‌కు తోడ్కొని వచ్చారు. ఉత్సవమూర్తులను రథంపై అధిష్టింపజేసిన అనంతరం రథం ముంగిట అర్చకులు ప్రత్యేక బలిహరణ తదితర వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమావాస్య ఘడియలు ప్రారంభమైన తరువాత పోలీస్ కమిషనర్ టి.కె.రాణా కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. రథం సెంటర్ నుంచి ప్రారంభమైన ఉత్సవం వినాయకుడి గుడి వరకూ సాగింది. కెనాల్‌రోడ్డు భక్తులతో కిక్కిరిసింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమాలను అన్నసత్రం కమిటీ అధ్యక్షుడు బచ్చు వెంకటప్రసాద్, ప్రధాన కార్యదర్శి బయన శ్రీరాజేష్ పర్యవేక్షించారు. దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈఓ కె.ఎస్.రామారావు, అన్నసత్రం కమిటీ బాధ్యులు మట్టా వెంకట సుబ్బారావు, వల్లంకొండ ప్రసాద్, డొగిపర్తి శంకరరావు, బొలిశెట్టి జగన్మోహన్‌రావు, చల్లా హరినారాయణ పాల్గొన్నారు.

బాక్సింగ్ క్రీడాకారుడికి అభినందనలు

తాడేపల్లిరూరల్: అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు రాజుకుమార్‌ను రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అభినందించారు. తాడేపల్లిలోని ఎంపీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డిని క్రీడాకారుడు రాజుకుమార్ కలిశారు. అతనిని ఎంపీ అభినందించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పీసపాడు గ్రామానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు రాజుకుమార్ అంతర్జాతీయ పోటీల్లో రజిత పతకం, జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కోచ్ విజయకుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి వచ్చిన రాజుకుమార్ 32 దేశాల్లో జరిగిన బాక్సింగ్ క్రీడలో పాల్గొని తెలుగు వాడి సత్తా చాటి పతకాలు సాధించాడని, క్రీడాకారులను ప్రభుత్వం మరింత ఆదరించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన ఖ్యాతిని చాటేవిధంగా ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.

క్లుప్తంగా

క్రీడలతో మానసిక వికాసం, ఆరోగ్యం



గుణదల (విజయవాడ తూర్పు): మానసిక వికాసానికి, ఆరోగ్యకర సమాజానికి క్రీడలు దోహద పడతాయని ఏపీ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో శనివారం స్పోర్ట్స్ ఫర్ చేంజ్ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉన్న 45,000 పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ అందించామన్నారు. క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న వారికి హెచ్‌ఎల్‌సీ ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్పోర్ట్స్ ఫర్ చేంజ్ ఆరో ఎడిషన్ పోటీల్లో భాగంగా 170కి పైగా క్రీడాకారులు దక్షిణ జోన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎల్‌సీ ఫౌండేషన్ ఇన్‌చార్జి నందగోపాల్, లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

బైక్ కొని ఇవ్వలేదని యువకుడి ఆత్మహత్య

పెనమలూరు: తల్లిదండ్రులు బైక్ కొని ఇవ్వలేదని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం తాడిగడప నిమ్రాకాలనీలో సయ్యద్‌గాలీబ్ కుటుంబం నివసిస్తోంది. అతను తాపీ పనులు చేస్తాడు. అతని కుమారుడు సయ్యద్ యాకోబ్(19) పదో తరగతి తప్పి ఉయ్యూరులో టైర్ల షాపులో పని చేస్తాడు. యాకోబ్ కొద్ది రోజుల నుంచి తనకు బైక్ కొని ఇవ్వాలని తల్లిదండ్రులను అడుగుతున్నాడు. సొమ్ము లేదు కొద్ది రోజులు తరువాత కొంటానని వారు నచ్చ చెబుతున్నారు. శనివారం యాకోబ్ పనికి వెళ్లలేదు. మధ్యాహ్నం ఇంట్లో తల్లితో బైక్ విషయమై తగాదాపడి తాను చనిపోతానని గదిలోకి వెళ్లి తలుపు గడియపెట్టాడు. ఆమె కేకలు వేసినా తలుపు తీయలేదు. కుటంబ సభ్యులు తలుపులు పగులకొట్టి యాకోబ్‌ను కాపాడే యత్నం చేయగా ఈ లోపే యాకోబ్ చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ప్రాణాలు వదిలాడు. ఘటనపై తండ్రి గాలీబ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- జిల్లాలో ప్రతిష్టాత్మకంగా వైద్య పథకాల అమలు
- జగనన్న ఆరోగ్య సురక్షతో లక్షలాది మందికి వైద్యపరీక్షలు
- జీవనశైలి వ్యాధులపై ప్రత్యేక దృష్టి

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రజారోగ్యంపై రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి అనేక వినూత్న పథకాలను ప్రవేశపెడుతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా కుటుంబ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి పథకాలు ప్రవేశపెట్టి, వాటి ద్వారా ప్రజల చెంతకే వైద్యులు వెళ్లడంతో తొలిదశలోనే వ్యాధుల నిర్ధారణ జరిగి, సకాలంలో సేవలు పొందగలుగుతున్నారు. మరో వైపు ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, వైద్యులు, సిబ్బంది నియామకాలను పెద్ద ఎత్తున చేపట్టి, సిబ్బంది కొరత లేకుండా చూశారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీని విస్తృతం చేయడం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు, వాటి నుంచి టెలిమెడిసిన్ ద్వారా నిపుణులైన వైద్యుల సలహాలతో వైద్యం చేస్తూ ప్రతి ఒక్కరికీ సేవలు అందించేలా చూస్తున్నారు.

గ్రామీణ వైద్యం పటిష్టం

ప్రతి 2,500 వేల మంది జనాభాకు ఒక విలేజ్ హెల్త్ క్లినిక్ చొప్పున జిల్లాలో 257 ఏర్పాటు చేశారు. వాటిలో బీఎస్సీ నర్సింగ్ చేసిన మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్‌తో పాటు, అక్కడ ఏఎన్‌ఎం, ఆశ, హెల్త్ అసిస్టెంట్‌లు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్య సేవలు అందించేలా అక్కడ విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పాము కాటు, పాయిజన్‌కు గురైనప్పుడు సత్వరమే ఏం చేయాలనే అంశాలపై శిక్షణ ఇవ్వడంతో ప్రాణాపాయం నుంచి తప్పించగలుగుతున్నా రు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నాడు-నేడు ద్వారా ఆధునీకరించా రు. అత్యాధునిక లేబొరేటరీ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.



జీవనశైలి వ్యాధి గ్రస్తులకు మందులు వాడే విధానాన్ని కవర్‌లపై రాసి ఇస్తున్న వైద్య సిబ్బంది

సకాలంలో వైద్యం

ప్రస్తుతం జీవనశైలి వ్యాధులు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. వాటిని తొలిదశలో గుర్తించి సకాలంలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దానిలో భాగంగా ఇటీవల ఇంటింటి సర్వే చేసి, మధుమేహం, రక్తపోటు, హైపో థైరాయిడ్ వంటి వ్యాధిపీడితులను గుర్తించారు. వారికి సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. జీవనశైలి వ్యాధులున్న వారు కచ్చితంగా మందులు వాడేలా చూడటానికి వారిని సమీపంలోని పీహెచ్‌సీలకు మ్యాపింగ్ చేశారు. దీంతో ప్రతి పదిహేను రోజులకోసారి నిర్వహించే కుటుంబ డాక్టర్ కార్యక్రమంలో వారికి పరీక్షలు చేసి మందులు అందించడానికి చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో గుండె, కిడ్నీ, బ్రెయిన్‌స్ట్రోక్ వంటి వ్యాధుల బారిన పడకుండా చూస్తున్నారు.

జిల్లాలో గుర్తించిన జీవనశైలి వ్యాధిగ్రస్తులు

రక్తపోటు	: 84,690
మధుమేహం	: 76,618
హైపోథైరాయిడ్	: 8,320

జగనన్న సురక్ష.. వరం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణులతో పాటు, పట్టణ ప్రాంత ప్రజలకు వరంలా మారింది. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో స్పెషలిస్టు వైద్యులతో శిబిరం నిర్వహించి, అన్ని రకాల పరీక్షలతోపాటు, ఉచితంగా మందులు అందిస్తున్నారు. స్త్రీల గర్భకోశ సమస్యలు, రక్తహీనత వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఆహార అలవాట్లపై అవగాహన కలిగించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా ఆరోగ్య కార్యకర్తలు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఆరోగ్యంపై సంపూర్ణ అవగాహన కలిగిస్తున్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి



మెరుగైన వైద్య సేవలు అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య కార్యక్రమాలను వంద శాతం ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో నిరంతరం కృషి చేస్తున్నాం. కుటుంబ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్షలతో పాటు, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, ఇమ్యునైజేషన్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నాం. వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతర కృషితో సత్ఫలితాలు సాధిస్తున్నాం. ప్రజలు ప్రభుత్వ సేవలను వినియోగించుకుంటున్నారు.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

వ్యాధులపై అవగాహన ముఖ్యం



వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగించడం ముఖ్యం. సరైన అవగాహనతోనే మధుమేహం, రక్తపోటులాంటి వ్యాధులను అదుపులో ఉంచగలుగుతాం. చాలా మంది షుగర్ లెవల్స్ పెరిగినా తమకు దుష్ఫలితాలు ఏమీ లేవని నిర్లక్ష్యం చేయడంతో గుండె, కిడ్నీ, మెదడులపై ప్రభావం చూపుతుంది. ఇప్పుడు గ్రామీణ స్థాయిలో వైద్యం పటిష్టం చేయడంతో జీవనశైలి వ్యాధులను అదుపు చేసేందుకు అవకాశం కలిగింది. క్రమం తప్పకుండా మందులు వాడటం, రెగ్యులర్‌గా చెకప్ చేయించుకోవడం, శ్రమైక జీవన విధానం ఎంతో అవసరం.

– కె. వేణుగోపాలరెడ్డి, దయాబెటాలజిస్ట్

పంట పొలాలకు మోటార్లు అందజేత

అంబాపురం(విజయవాడరూరల్): ఎండిపోతున్న పొలాలకు నీరు సరఫరా చేసేందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ మోటార్లను అందజేశారు. గొల్లపూడి కాల్వ ద్వారా నీరు రాకపోవడంతో అంబాపురం, పి.నైనవరం గ్రామాలకు చెందిన రైతులు ఇటీవల అంబాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్, కో కన్వీనర్ తోడేటి బెంజిమెన్‌లతో వెళ్లి స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ కలిసారు. ఆ రెండు గ్రామాల్లో సుమారు 500 ఎకరాల్లో దాళ్వా వరి నీరు లేక ఎండిపోయే పరిస్థితి వచ్చిందని, బుడమేరు కాల్వలో ఉన్న నీటిని పొలాలకు పెట్టుకుంటామని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వంశీమోహన్ 10 హెచ్‌పీ సామర్థ్యమున్న ఆరు మోటార్లను అందించారు. ఆ మోటార్లను గొల్లపూడి – జక్కంపూడి గ్రామాల మధ్య బుడమేరు కాల్వ నుంచి నీరు లిఫ్ట్ చేసేందుకు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.



జక్కంపూడి బుడమేరు వద్ద మోటార్లు

ఉజ్వలకు అంతిమ వీడ్కోలు

ఎలుకపాడులో అంత్యక్రియలు



ఉంగుటూరు/గన్నవరం: ఆస్ట్రేలియాలో ట్రెక్కింగ్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన తెలుగు వైద్యురాలు ఉజ్వల(23) భౌతికకాయానికి శనివారం ఎలుకపాడులో అంత్యక్రియలు జరిగాయి. వేమూరి ఉజ్వల ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్‌లోని బాండ్ విశ్వవిద్యాలయంలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ ఆసుపత్రిలో చేస్తున్నారు. ఈ నెల 2వ తేదీన స్నేహితులతో కలసి ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఉజ్వల ప్రమాదవశాత్తు లోయలో పడి మరణించారు. ఆమె తల్లిదండ్రులు మైథిలి, వెంకటేశ్వరరావు కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలోనే స్థిరపడ్డారు. విమానంలో హైదరాబాద్‌కు చేరుకున్న ఆమె మృతదేహాన్ని రోడ్డు మార్గంలో గన్నవరంలోని విద్యానగర్‌కు తీసుకొచ్చారు. తర్వాత ఉంగుటూరు మండలంలోని ఎలుకపాడులోని ఆమె అమ్మమ్మ, తాతయ్య మూల్పూరు రమేష్‌ల ఇంటికి ఉజ్వల భౌతిక కాయాన్ని తీసుకువచ్చారు. అక్కడ అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.



క్లుప్తంగా

126 మందికి ప్రతిభా పురస్కారాలు అందజేత



కృష్ణలంక(విజయవాడతూర్పు):బాలికా విద్యను పోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో 10 తరగతి చదువుతున్న బాలికలకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నామని కోరమండల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జీవీ సుబ్బారెడ్డి అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి. విజ్ఞాన కేంద్రంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 126 మంచి విద్యార్థులకు రూ.5లక్షల 28 వేల విలువైన బాలికా విద్యా స్కాలర్‌షిప్ పురస్కారాలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద బాలికా విద్య స్కాలర్‌షిప్‌లను సంస్థ చేపట్టిందన్నారు. విద్య, సమాజాభివృద్ధికి సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో రీజినల్ బిజినెస్ హెడ్ చక్రవర్తి, డీజీఎం సచ్చిదానందరెడ్డి, మేనేజర్లు మురళీ, శ్రీను, సుధాకర్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు):రింగ్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ లయోలా గార్డెన్స్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ గుణదల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరనగర్ 1, 2, 3 అంతర్గత రోడ్లు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ 1, 2, 3 రోడ్లు, స్పెన్సర్ సైడు రోడవ్వ, సెంటినీ హాస్పటల్ ఏరియా, శివరామకృష్ణరాజు వీధి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

రవన్న జీవితం స్ఫూర్తిదాయకం



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):ఆదివాసీలు, దళితుల హక్కుల కోసం, శ్రామిక వర్గాల విముక్తి కోసం పోరాటాలు చేసి అమరుడైన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కె.పోలారి చెప్పారు. సున్నపుబట్టీల సెంటర్ సమీపంలోని రామనర్సయ్య భవన్‌లో రవన్న 8వ వర్ధంతి సభ శనివారం జరిగింది. రవన్న చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. పోలారి మాట్లాడుతూ సీపీఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా రవన్న సుదీర్ఘకాలం పనిచేశారని చెప్పారు. పార్టీ నగర కార్యదర్శి ఏ.రవిచంద్ర, పీవోడబ్ల్యు నాయకులు పి.పద్మ, కె.దుర్గ, ఐఎఫ్‌టీయు నాయకులు మునిశంకర్, సీహెచ్.పెద్దిరాజు, డీ.శ్రీధర్‌బాబు, వై.అప్పారావు, సీహెచ్.యాదగిరి, పీ.రఫీఖాన్, పి.రమణ, ఆర్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.50వేల విరాళం



వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న యోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి జగ్గయ్యపేటకు చెందిన తాడికొండ రామారావు దంపతులు రూ.50 వేలు విరాళంగా అందించినట్లు ఈవో హేమలతాదేవి శనివారం తెలిపారు. ఆలయ అధికారులు, దాతలకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేసి సత్కరించారు.





వైభవంగా రథోత్సవం



మహాశివరాత్రిని పురస్కరించుకొని వన్ టౌన్ కెనాల్ రోడ్డులో శనివారం ఆది దంపతుల రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మల్లేశ్వరుడు తన ఉభయ దేవేరులతో కలిసి రథాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమిచ్చారు. కోలాటాలు, పులివేషాలు, బేతాళ నృత్యాలు, జానపద కళారూపాల నడుమ స్వామిని ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవంలో పాల్గొన్నారు.

సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ











అభివృద్ధికి మారుపేరు తూర్పు



స్థానికులతో మాట్లాడుతున్న దేవినేని సుధీర

గుణదల (విజయవాడ తూర్పు): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి సాధ్యమైందని ఆ పార్టీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ సతీమణి సుధీర అన్నారు. 7వ డివిజన్ శాంతి నగర్ లో గడప గడపకు మీ అవినాష్ అన్న హామీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో సీఎం జగన్ నిబద్ధతగా పనిచేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిలో రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో సుమారు రూ.650 కోట్ల వ్యయంతో మౌలిక వసతులు కల్పించారని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి మారు పేరుగా నిలిచిందన్నారు. ఈ సంక్షేమాభివృద్ధే ప్రభుత్వాన్ని మరో మారు అధికారంలోకి తెస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. 5వ డివిజన్ పరిధిలోని క్రీస్తురాజపురం కొండ ప్రాంతంలో దేవినేని అవినాష్ బంధువు సిద్ధార్థ, 10వ డివిజన్ న్యూపోస్టల్ కాలనీలో దేవినేని అవినాష్ సోదరి క్రాంతి పర్యటించారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేద్కర్, 7వ డివిజన్ కార్పొరేటర్ మెరకనపల్లి మాధురి, 10వ డివిజన్ ఇన్‌చార్జ్ కరుటూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సహకార విలువలతోనే సంఘాల మనుగడ

సీనియర్ సహకార వేత్త ఆంజనేయులు

కృష్ణలంక(విజయవాడతూర్పు):సహకార విలువలతోనే సంఘాల మనుగడ సాగిస్తాయని మాజీ ఎమ్మెల్యే, సీనియర్ సహకారవేత్త ఎం.ఆంజనేయులు అన్నారు. నిజాయతీ, నిబద్ధత, కోఆపరేటివ్ ప్రిన్సిపల్స్ మీద నమ్మకం విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంకును ఈరోజు అగ్రస్థానంలో నిలవడానికి ప్రధాన కారణాలని తెలిపారు. నాప్కాబ్ డైరెక్టర్‌గా ఎన్నికైన విశాఖ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావును శనివారం విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ బ్యాంకు సిబ్బంది, పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మానించారు. బ్యాంకు డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంజనేయులు మాట్లాడారు. విభిన్న రాజకీయ దృక్పథాలు కలిగిన పాలకవర్గంలోని సభ్యులు రాజకీయాలకు అతీతంగా సమష్టిగా ముందుకు వెళ్లడం బ్యాంకు ప్రారంభం నుంచి వస్తున్న ప్రత్యేక విధానమన్నారు. బ్యాంకు పురోభివృద్ధిలో ఇది కీలకమైన అంశం అని చెప్పారు. సన్మాన గ్రహీత చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఈ సంస్థ అభివృద్ధి వెనుక అనేకమంది సమష్టి కృషి ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎస్.కామరాజు, డైరెక్టర్లు ఎం.రాఘవరావు, కోటేశ్వర రావు, జి.జనార్ధనరావు, పీవీ రామారావు సీహెచ్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.



రాఘవేంద్రరావును సత్కరిస్తున్న విశాఖ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌లు, సిబ్బంది

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

భవానీపురం(విజయవాడపశ్చిమ):వివాహిత అయిన తన కుమార్తె అదృశ్యమైన విషయమై తల్లి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎండీ ఆషా, సలీం దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి వించిపేట ఆబోతులవారి వీధిలో నివసిస్తున్నారు. సలీం గాంధీనగర్ చెప్పుల షాపులో పని చేస్తుండగా ఆషా ఇళ్లల్లో పని చేస్తుంటుంది. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె ఆషును రెండేళ్ల క్రితం గౌస్‌కు ఇచ్చి వివాహం చేశారు. ఈ క్రమంలో ఈ నెల 8వ తేదీ సాయంత్రం గౌస్ పని నుంచి ఇంటికిరాగా భార్య ఆషు ఫోన్ మాట్లాడుతుంది. బయట ఎందుకు ఇంట్లోకి వెళ్లి మాట్లాడుకో అని చెప్పినా ఆమె వినకుండా అలాగే మాట్లాడుతుంది. ఈ విషయాన్ని అతను అత్త ఆషాకు చెప్పి బయటకు వెళ్లిపోయాడు. తిరిగి రాత్రి 9 గంటలకు ఇంటికి చేరుకున్న గౌస్‌కు భార్య కనిపించలేదు. విషయాన్ని అత్త ఆషాకు చెప్పగా ఆమె చుట్టుపక్కల, బంధువులను విచారించగా కుమార్తె ఆషు ఆచూకీ తెలియలేదు. ఫోన్ రింగ్ అవుతుంది కానీ లిఫ్ట్ చేయకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంటి పక్కన అద్దెకు ఉంటున్న షేక్ రహమతుల్లా తరచూ తన కుమార్తెతో మాట్లాడుతుండేవాడని, అతనిపై అనుమానం ఉన్నట్లు ఆషా తన ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రబాబు బీసీ డిక్లరేషన్ ఒక బూటకం

లబ్బీపేట(విజయవాడతూర్పు): బీసీల పట్ల కపటప్రేమ చూపుతూ చంద్రబాబు ఇటీవల ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ఒక బూటకమని వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి కంపెల్ల భాను లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏనాడైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. అధికారం కోసం ఎన్ని హామీలు అయినా ఇస్తారని, ఆ తర్వాత వాటిని గాలికొదిలేస్తారన్నారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగింది వైఎస్సార్ సీపీలోనే అన్నారు. గత 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చారన్నారు. కానీ చంద్రబాబుకు హామీలు నెరవేర్చిన సందర్భం ఆయన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడైనా ఉందా అని నిలదీశారు. బీసీలను మరోసారి మోసగించేందుకు డిక్లరేషన్ అంటూ మాయమాటలు చెబుతున్నారని చెప్పారు. ఆయన మోసకారి హామీలను బీసీలు నమ్మరని పేర్కొన్నారు. చంద్రబాబు విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సిద్ధార్థ కాలేజీలో ర్యాలీ చేస్తున్న విద్యార్థినులు

పెనమలూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి సుంకర రాము తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ పిలుపు మేరకు నారీశక్తి - ఫిట్‌నెస్ రన్ కార్యక్రమం కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాము మాట్లాడుతూ.. మహిళలకు క్రీడల్లో రాణించి వారి శక్తి సామర్థ్యాలను నిరూపించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పరుగు పందెం నిర్వహించారు. విద్యార్థినులు మేరీరాణి, ధనలక్ష్మి, భవ్యశ్రీ పోటీలో గెలుపొందారు. ఈ సందర్భంగా 60 మంది విద్యార్థినులకు టీ షర్టులు, క్యాప్‌లు, కాఫీ మగ్ అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ బలగాలతో కవాతు

కృష్ణలంక (విజయవాడతూర్పు): త్వరలో జరగనున్న లోక్‌సభ, శాసన సభ ఎన్నికల నేపథ్యంలో కృష్ణలంకలోని పలు వీధుల్లో శనివారం కృష్ణలంక పోలీస్‌స్టేషన్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. సత్యంగారి హోటల్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ ఫీడర్ రోడ్డు, ఆర్చి రోడ్డు, హైస్కూల్ రోడ్డు, కాటూరివారి వీధి, రాణిగారి తోట మీదుగా స్క్రూబ్రిడ్జి వరకు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ టీకే రాణా ఆదేశాల నిమిత్తం ఏసీపీ రత్నరాజు నేతృత్వంలో శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఈ కవాతు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలకు భరోసా కల్పిస్తూ ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. కార్యక్రమంలో సీఐ ఎ. మురళీకృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణలంకలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్



సమస్యలు వింటున్న దేవినేని అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): మౌలిక సదుపాయాల కల్పనకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాణిగారితోట, 18వ డివిజన్‌లోని ఆంటోనీ వీధి, బాలస్వామి వీధి, మాదాల వెంకటేశ్వరరావు వీధిలలో శనివారం గడప గడపకు మీ అవినాష్ అన్న హామీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నాలుగేళ్ళ తొమ్మిది నెలల వైఎస్సార్ సీపీ పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ అవినాష్ అన్న హామీ పేరుతో ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. 2024లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ రాణిగారితోట ప్రాంతంలో రూ.30 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేయడంతో పాటు రూ.60 కోట్లతో సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి శున్యమన్నారు. గతంలో టీడీపీకి ఓటువేసి మోసపోయామని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. లోకేష్‌ను సీఎం చేయడం కోసమే బీజేపీ పెద్దల వద్ద చంద్రబాబు సాగిలపడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా ఇవ్వలేదని బీజేపీతో విడిపోయామని గతంలో చంద్రబాబు అనలేదా, బంధుత్వాలు లేని వ్యక్తి నరేంద్ర మోడీ అని విమర్శించలేదా అని ప్రశ్నించారు. అప్పుడు అమిత్‌షాపై కోడి గుడ్లతో దాడి చేయించి ఇప్పుడు బీజేపీకి ఎందుకు సాగిలపడ్డారో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జనసేనతో కలిసినా టీడీపీకి దిక్కులేకనే బీజేపీతో బంధుత్వానికి బయలుదేరాడని, బీజేపీలో టీడీపీని విలీనం చేయడమే మేలన్నారు. ఎంత మంది కలసివొచ్చినా అన్ని సర్వేలు జగన్ వైపే ఉన్నాయని, జగన్ చేసే అభివృద్ధి ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 లకు కనపడకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఏ వీధికి వెళ్లి ప్రజలను అడిగినా జగన్ చేస్తున్న అభివృద్ధి గురించి చెబుతారన్నారు. కుప్పంలో జరిగిన అభివృద్ధిపై టీడీపీ నాయకులు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా బండ్లు పంపిణీ



జీవనోపాధికి బండ్లను అందజేస్తున్న దేవినేని అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు పేద ప్రజలకు అండగా దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంక, 21వ డివిజన్‌లో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆరు నిరుపేద కుటుంబాలకు శనివారం జీవనోపాధి నిమిత్తం దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన దాదాపు రూ.2లక్షల విలువైన ఒక టిఫిన్ బండి, ఒక ఇస్త్రీ బండి, నాలుగు తోపుడు బండ్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరిగాయని చెప్పారు. దళారీ వ్యవస్థను రూపుమాపి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు టిపిరెడ్డి, కసగోని దుర్గారావు, మద్దెల మల్లిక, పండు, ధనుంజయ్, గొర్ల గోవింద్, మేడా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి



అమలోద్భవి మహిళా గ్రూపునకు చెక్కు అందజేస్తున్న ఫాదర్ అనిల్‌రాజు

గుణదల (విజయవాడ తూర్పు): మహిళలు సాధికారత సాధించినప్పుడే సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుందని సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుణదలలోని సోషల్ సర్వీస్ సెంటర్‌లో మహిళా సమగ్ర సాధికారత సదస్సు శనివారం నిర్వహించారు. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. విద్య, ఉద్యోగం, వ్యాపారం ఇలా అన్నింటిలో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులైతే ఆ కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుందని వివరించారు. మరో అతిథిగా పాల్గొన్న వేటపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ స్వామి మాట్లాడుతూ మహిళా సాధికారత ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినపుడే సమాజం పురోగమిస్తుందని పేర్కొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అమలోద్భవి మహిళా సంఘానికి 9 లక్షల రూపాయల చెక్కును అందచేశారు. అంతకు ముందు మహిళలు ఏలూరు రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ డైరెక్టర్ ఫాదర్ జోజి తంబి, ఫాదర్ వినోద్, సిస్టర్ గ్రేసి, పసల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైదిక కమిటీలో ఇద్దరికి స్థానం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన వైదిక కమిటీలో మరో ఇద్దరికి స్థానం కల్పిస్తూ ఈవో కెఎస్.రామారావు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఉప ప్రధాన అర్చకులు ఎస్‌వీడీఎం. ప్రసాద్, ముఖ్య అర్చక రంగావజ్ఝుల శ్రీనివాసశాస్త్రిలను వైదిక కమిటీలో స్థానం కల్పించారు. ప్రస్తుతం వైదిక కమిటీలో 8 మంది సభ్యులు బాధ్యతలు నిర్వహిస్తుండగా, అదనంగా మరో ఇద్దరికి స్థానం కల్పించడంతో కమిటీలో సభ్యుల సంఖ్య పదికి చేరింది.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 10-3-2024

వైరల్



డ్రోన్ దీదీ

హరియాణాకు చెందిన షర్మిల యాదవ్ పెద్ద చదువులు చదువుకోవాలని కల కన్నది. అయితే ఇంటర్మీడియేట్ పూర్తికాగానే 'ఇక చాలు' అన్నారు తల్లిదండ్రులు. పెళ్లి అయిన తరువాత కుటుంబ బాధ్యతల్లో తలమునకలైనప్పటికీ షర్మిలకు చదువుపై ఉన్న ఇష్టం మాత్రం పోలేదు. 'డ్రోన్ సిస్టర్' ప్రోగ్రాంలో భాగంగా మహిళలకు డ్రోన్ పైలట్ ట్రైనింగ్ ఇస్తున్నారని తెలుసుకున్న షర్మిల ట్రైనింగ్ కోర్సులో చేరింది. ఫస్ట్ టెస్ట్‌లో ఫెయిల్ అయింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు 'మరో ప్రయత్నం చెయ్యి' అని ప్రోత్సహించారు. సెకండ్ టైమ్ టెస్ట్ పాస్ అయిన షర్మిల ఇప్పుడు సర్టిఫైడ్ డ్రోన్ పైలట్‌గా గుర్తింపు పొందింది. ఎలాంటి టెక్నికల్ బ్యాక్‌గ్రౌండ్ లేకపోయినా మాస్టరింగ్ కంట్రోల్స్, హైట్ అండ్ స్పీడ్ రీడింగ్, స్మూత్ టేక్–ఆఫ్, ల్యాండింగ్స్...మొదలైన సాంకేతిక విషయాలపై అవగాహన ఏర్పర్చుకుంది. ఇప్పుడు ఆమెను అందరూ 'డ్రోన్ దీదీ' అని పిలుస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించిన పనుల్లో డ్రోన్ పైలట్‌గా చేతి నిండా పనితో మంచి ఆదాయన్ని అర్జిస్తోంది. వ్యవసాయ భూముల్లో షర్మిల యాదవ్ డ్రోన్ ఆపరేట్ చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ఈ కార్యక్రమాన్ని మీకు సమర్పిస్తున్నవారు...

యూట్యూబ్ 'సిల్వర్ ప్లే బటన్'ను సొంతం చేసుకోవడం అనేది అంత వీజీ కాదు. లక్ష మంది సబ్‌స్క్రైబర్‌లు ఉన్న కంటెంట్ క్రియేటర్‌లకు యూట్యూబ్ ప్రతిష్ఠాత్మకమైన సిల్వర్ ప్లే బటన్ సొంతం అవుతుంది. అయితే పాకిస్థాన్‌లోని గిల్గిత్–బల్టిస్థాన్ ప్రాంతంలోని ఖప్లూ నగరానికి చెందిన మహ్మద్ సిరాజ్ అనే పిల్లాడు మాత్రం తన యూట్యూబ్ చానల్ 'సిరాజీ విలేజ్ వ్లోగ్స్'తో 'సిల్వర్ ప్లే బటన్'ను అవలీలగా సాధించాడు. సిరాజ్ చానల్‌కు లక్షమంది సబ్‌స్క్రైబర్‌లు ఉన్నారు. చెల్లి ముస్కాన్ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి సిరాజ్ చేసిన వీడియోలు పాపులర్ అయ్యాయి. యూట్యూబ్ సిల్వర్ ప్లే బటన్‌ను సిరాజ్ అన్‌బాక్సింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ అయింది.



ఇచట డిజిటల్ ఆమ్లెట్ డిజిటల్ పరోటా వేయబడును

అమ్లెట్లు ఎచట వేసెదరు? ఆలూ పరాట ఎక్కడ తయారుచేసెదరు?' అనే ప్రశ్నలకు 'ఇవి కూడా ప్రశ్నలేనా. స్టవ్ మీద ఉన్న పెనంపై వేస్తారు. చేస్తారు' అంటాం. అయితే ఒక టెక్ కంటెంట్ క్రియేటర్ మాత్రం మనం చెప్పే జవాబును మార్చే ప్రయత్నంలో ఉన్నాడు. సదరు ఈ క్రియేటర్ కంప్యూటర్ 'సిపియు'పై ఆమ్లెట్ వేశాడు. ఆ తరువాత మినీ పరోటా తయారుచేశాడు. వైరల్ అవుతున్న ఈ వీడియోను చూసి 'డిజిటల్ ఆమ్లెట్లు–పరోటాలు వచ్చేశాయి' అని మురిసిపోతున్నారు ప్రేక్షకమహాశయులు.



అమ్మా, నాన్న ఆనంద విహారం



ఇన్‌స్టాగ్రామ్ యూజర్ వివేక్ వాఘ్ సర్‌ప్రైజ్ ట్రావెల్ ప్లాన్‌తో తల్లిదండ్రులను ఆశ్చర్యానందాలకు గురి చేశాడు. 'ఫ్లైయిట్‌లో మనం జైపూర్‌కు వెళుతున్నాం' అని చెప్పి తల్లిదండ్రులను ఎయిర్‌పోర్ట్‌కు తీసుకెళ్లాడు. పాస్‌పోర్ట్‌లను వారి చేతికి అందిస్తూ ఆఖరులో అసలు విషయం చెప్పాడు. తాము వెళుతున్నది జైపూర్ కాదని సింగపూర్‌కు అని తెలుసుకున్న వివేక్ తల్లిదండ్రులు ఆనందంలో మునిగిపోయారు. ఇది వారికి తొలి అంతర్జాతీయ ప్రయాణం. 'సీ దెయిర్ రియాక్షన్... సర్‌ప్రైజ్ ట్రిప్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో మూడు లక్షలకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

సోషల్ మీడియా యూజర్‌లు, సెలబ్రిటీలు ఈ వీడియోను చూసి ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. యాక్టర్ జై భానుశాలి 'ప్రౌడ్ సన్. విషయం తెలిసిన తరువాత మీ తండ్రి ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ నాకు ఎంతగానో నచ్చింది. మా అబ్బాయి మమ్మల్ని సింగపూర్ తీసుకువెళ్లాడు అని ఆయన గర్వంగా స్నేహితులతో చెప్పుకోవచ్చు' అని కామెంట్ పెట్టారు.

ఏ డే ఇన్ మై లైఫ్...



గూగుల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సలోని రక్‌హోలియా 'ఏ డే ఇన్ మై లైఫ్ ఎట్ గూగుల్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన వీడియో 2.4 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది. ఉదయం ఇంటి నుంచి బయలుదేరడం నుంచి గూగుల్ ఆఫీసులోకి అడుగు పెట్టడం, చెక్ అప్‌డేట్స్, బ్రేక్ ఫాస్ట్, ప్లాన్ ఫర్ ది డే అండ్ వర్క్, గెట్ సమ్ వాటర్ అండ్ స్నాక్స్, కోడ్ అండ్ అటెండింగ్ మీటింగ్స్, కొద్ది సమయం పుస్తకం చదవడం, టేబుల్ టెన్నిస్ ఆడడం, వర్క్ చేస్తూ స్నాక్స్, కాఫీ ఆస్వాదించడం. వర్క్‌కోడ్, డిజైన్, డిస్కస్, మ్యూజిక్ రూమ్‌లో కొద్దిసేపు గడపడం, జిమ్‌లో కొద్దిసేపు ఎక్సర్‌సైజ్, కోడింగ్ సెషన్‌లు, సాయంత్రం ఆఫీసు నుంచి తిరిగి ఇంటికి వెళ్లడం...ఇలాంటి దృశ్యాలెన్నో ఈ వీడియోలో కనిపిస్తాయి. ఆఫీస్ జిమ్‌లో క్విక్ వర్కవుట్ సెషన్‌లాంటి వెల్–టైమ్డ్ బ్రేక్స్‌ను ఈ వీడియో హైలెట్ చేస్తుంది.

ఆహా...పోహ



ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది బ్లాగర్స్ మన దేశానికి వచ్చి స్థానికులతో హాయిగా కలిసిపోతారు. ఆ జ్ఞాపకాల వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు. తాజాగా మన దేశానికి వచ్చిన రష్యన్ బ్లాగర్ చుగురోవా వీడియో వైరల్ అయింది. మహారాష్ట్రలోని చిన్నపాటి హోటల్‌కి వెళ్లిన చుగురోవా అక్కడ ఉన్న సూర్యవన్షి అనే మహిళను 'నమస్తే దీదీ' పలకరించి 'ఏం చేస్తున్నారు?' అని అడిగింది. 'పోహ' (అటుకుల ఉప్మా) అని చెప్పింది సూర్యవన్షి.

'నాకు కూడా నేర్పించరా?' అని చుగురోవా అడగగానే ఓకే చెప్పింది సూర్య. సూర్య డైరెక్షన్‌లో టమాటాలు, ఉల్లిగడ్డలు, పచ్చిమిర్చి...మొదలైనవి తరగడం నుంచి పెనంలో వేడి నూనెలో వేయడం వరకు ఎన్నో చేసి 'పోహ' ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసింది చుగురోవా. ఆ తరువాత 'పోహ తినండి....వోన్లీ ఇరవై రూపాయలు మాత్రమే' అని హిందీలో అరిచింది. 'నమస్తే దోస్తో' కాప్షన్స్‌తో 'మేకింగ్ పోహ' వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది చుగురోవా.

మై ఛాయిస్!

భారతీయ మహిళలకు కుర్తాలు ఇష్టమైన దుస్తులు. వృత్తిరీత్యా టీషర్ట్‌లు ధరించడం అందరికీ సౌకర్యం కాకపోవచ్చు. అందుకే 'విమెన్స్ డే' సందర్భంగా జొమాటో తన మహిళా డెలివరీ పార్టనర్లకు ఎర్ర కుర్తాలను బహూకరించింది. ఇకపై వారు డ్యూటీలో నచ్చిన టీ షర్ట్‌గాని, కుర్తా గాని ధరించవచ్చు. ఈ సందర్భంగా చేసిన ప్రమోషన్ యాడ్ ఇంటర్‌నెట్‌లో కుతూహలం రేపుతోంది.

జొమాటోలో దేశమంతా మూడున్నర లక్షల మంది డెలివరీ పార్టనర్లు ఉన్నారు. అంటే ఫుడ్ డెలివరీ చేసే బోయ్‌లు. వీరిలో స్త్రీలు కేవలం 1500 నుంచి 2000 మంది మాత్రమే ఉన్నారు. టూ వీలర్ మీద వేళకాని వేళలో తిరగాల్సి రావడం వల్ల ఇదొక ఛాలెంజింగ్ జాబ్ అయ్యింది మహిళలకు. అయినప్పటికీ సవాలుగా తీసుకుని వందల ఆర్డర్లు డెలివరీ చేస్తున్న జొమాటో మహిళలు ఉన్నారు. వృత్తిరీత్యా వారు టీషర్ట్ ధరించాల్సి ఉంటుంది. అది అందరికీ సౌకర్యం కాకపోవచ్చు. అందుకే జొమాటో మొన్నటి విమెన్స్ డే రోజు కుర్తాలు బహూకరించింది. 'మీ చాయిస్. మీరు టీషర్ట్ వేసుకోవచ్చు లేదంటే కుర్తాలు వేసుకోవచ్చు' అని చెప్పింది. ఇందుకోసం ప్రమోషన్ యాడ్ చేస్తే మహిళా డెలివరీ పార్టనర్‌లు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'జేబులున్న కుర్తా నాకు నచ్చింది' అని ఒక మహిళ చెప్పింది. 'ఫోటోలు బాగా తీయండి' అని మరో మహిళ ఉత్సాహపడింది. 'పదండి అందరం మనాలి వెళ్దాం' అని మరో మహిళ ఉత్సాహ పరిచింది. కొత్త ఉపాధి మార్గంలో వెరవక నడిచే వీరందరినీ చూసి నెటిజన్లు హర్షం వ్యక్తం చేశారు. దేశీయ దుస్తుల్లో బాగున్నారంటూ కితాబిచ్చారు.



హెల్త్

ఈ నెల 14న
వరల్డ్ కిడ్నీ డే



రకరకాల కిడ్నీ సమస్యలూ... పరిష్కారాలు!

ఇది వేసవి. డీ-హైడ్రేషన్‌కు గురయ్యే కాలం. సాధారణంగా మూత్రపిండాల్లో (కిడ్నీల్లో) రాళ్లు వేసవిలో తరచూ బయటపడుతుంటాయి కాబట్టి ఈ సమస్యకు వేసవిని ఓ సీజన్‌గా పరిగణిస్తుంటారు. పైగా ఈనెల 14వ తేదీ 'వరల్డ్ కిడ్నీ డే' సందర్భంగా మూత్రపిండాల్లో రాళ్లలాంటి సాధారణ సమస్యలు మొదలుకొని, సీకేడీ వంటి మూత్రపిండాలకు సంబంధించిన అనేక సమస్యలూ, వాటి పరిష్కారాలపై అవగాహన కోసమే ఈ కథనాలు.

కిడ్నీలలో రాళ్లు...

కిడ్నీలో రాళ్ల ఎంత సాధారణ సమస్య అంటే ఒకరి 70 ఏళ్ల జీవిత కాలంలో 20% మంది పురుషుల్లో, 10% మంది మహిళల్లో ఏదో ఒక దశలో అవి కనిపిస్తాయి. అయితే రాళ్ల రావడమన్నది పురుషుల్లో ఎక్కువ. వాటి వల్ల కిడ్నీ దెబ్బతిని, కిడ్నీ ఫెయిల్యూర్‌కు దారితీసి, జీవితాంతం డయాలసిస్ మీద ఉండాల్సిన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వాటి గురించి తెలుసుకుని, కిడ్నీలో రాళ్ల ఏర్పడేందుకు అవకాశమున్నవారు జాగ్రత్త వహించాల్సిన అవసరముంది.

రాళ్లూ... రకాలు...

మన ఆహారంలో, తాగే పానీయాల్లో క్యాల్షియమ్ వంటి అనేక ఖనిజాలూ, లవణాలు ఉంటాయి. జీవక్రియలు జరిగే సమయంలో ఆగ్జలేట్స్, యూరిక్ యాసిడ్, సిస్టయిన్ వంటి స్ఫటికాలు ఏర్పడవచ్చు. అలాగే ఇంకొందరిలో రాళ్ల రూపొందే ప్రక్రియను అరికట్టే సిట్రేట్‌లు తక్కువగా ఉండవచ్చు. అలాంటివారితో పాటు... నీళ్ల తక్కువగా తాగే వారిలో లవణాలన్నీ ఒకేచోట కేంద్రీకృతమై క్రమంగా గట్టిబడి రాయిలా మారేందుకు అవకాశాలు ఎక్కువ. దేహంలోని వడపోత ప్రక్రియ అంతా కిడ్నీలో జరుగుతుంది కాబట్టి ఇక్కడ రాళ్ల ఏర్పడే అవకాశాలెక్కువ.



కిడ్నీరాళ్లలో ప్రధానమైనవి కాల్షియమ్ ఆగ్జలేట్స్ (70 – 80%). మిగతావి క్యాల్షియమ్ ఫాస్ఫేట్, యూరిక్ యాసిడ్, సిస్టైయిన్స్ వంటివి. ఇక ట్రిపుల్ ఫాస్ఫేట్‌గా పేరున్న మెగ్నీషియమ్, అమోనియమ్ ఫాస్ఫేట్‌లతో తయారయ్యే స్ట్రువైట్ అనే రాళ్ల చాలా అరుదుగా, పెద్దగా ఏర్పడతాయి. దాంతో స్ట్రువైట్ రాళ్లతో కిడ్నీ ఫెయిల్యూర్‌కు అవకాశాలు ఎక్కువ. అంతేకాదు... కొన్నిసార్లు యూరిన్ ఇన్ఫెక్షన్ బాధితుల్లో 'ప్రోటియస్ వల్గారిస్' అనే బ్యాక్టీరియా కారణంగా కూడా స్ట్రువైట్ రాళ్ల ఏర్పడి, మరింత సంక్లిష్టతలకూ, ప్రమాదాలకూ దారితీసే అవకాశముంది.

ఎవరిలో ఎక్కువ...?

◆ నీళ్ల చాలా తక్కువగా తాగేవాళ్లలో ◆ ఉప్పు ఎక్కువగా తీసుకునేవారిలో ◆ మాంసాహారాలూ, చక్కెరలు ఎక్కువగా తినేవారిలో ◆ ఊబకాయం ఉన్నవారిలో ◆ డయాబెటిస్, పేగు వ్యాధులు లాంటి సమస్యలు ఉన్నవారిలో ◆ క్రోన్స్ డిసీజ్, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ సిండ్రోమ్, యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా పెరిగే గౌట్, పాలీసిస్టిక్ కిడ్నీ డిసీజ్, రీనల్ ట్యుబ్యులార్ అసిడోసిస్, హైపర్‌పారాథైరాయిడిజమ్ వంటి సమస్యలున్నవారిలో ◆ సిప్రోఫ్లాక్సిన్ వంటి కొన్ని యాంటీబయాటిక్స్, సల్ఫా డ్రగ్స్, హెచ్‌ఐవీ మందులు వాడే వాళ్లతో పాటు, బరువు తగ్గడానికి బేరియాట్రిక్ సర్జరీ (అందులోనూ రూక్స్–ఎన్–వై గ్యాస్ట్రిక్ బైపాస్) చేయించుకున్నవారిలో.

లక్షణాలు...

నడుము లేదా వీపువైపు ఉరఃపంజరం కింది భాగంలో భరించలేనంత తీవ్రమైన నొప్పి. ఒక్కోసారి ఈ నొప్పి పక్కలకూ, కిందివైపునకూ, పొట్ట వైపునకూ, కొందరు పురుషుల్లో వృషణాల సంచివైపునకూ పాకుతుంది. ఇది అలలు అలలుగా వస్తూ పోతూ ఉంటుంది. నొప్పితో పాటు... ◆ వికారం లేదా వాంతులు ◆ జ్వరం ◆ మూత్రంలో రక్తం కనిపించడం ◆ మూత్రవిసర్జనలో మంట ◆ కొందరిలో రాయి కారణంగా మూత్రం వస్తున్న ఫీలింగ్ ఉన్నప్పటికీ, రాయి అడ్డుపడుతుండటం వల్ల మూత్ర విసర్జన జరగకపోవచ్చు. ఇలాంటి వాళ్లలో మూత్రం ఆగి, ఆగి చుక్కలు చుక్కలుగా పడుతుండవచ్చు.

అరుదుగా కొందరిలో ఎలాంటి లక్షణాలూ ఉండవు. కానీ మరేదో సమస్యతో డాక్టర్ దగ్గరికి వచ్చి, పరీక్షలు చేయించినప్పుడు చాలా పెద్దరాయి కారణంగా అప్పటికే కిడ్నీ చాలావరకు చెడిపోయిన సందర్భాలూ ఉన్నాయి.

నిర్ధారణ...

మూత్రపిండాలు, యురేటర్, బ్లాడర్‌ల సీటీ స్కాన్, ఎక్స్–రే, అవసరాన్ని బట్టి అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి పరీక్షలతో కిడ్నీలో రాళ్లను కనుగొంటారు. కొన్నిసార్లు మూత్రపరీక్ష, కిడ్నీ ఫంక్షన్ పరీక్ష అవసరం కావచ్చు.

చికిత్స...

◆ రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు తాగమని బాధితులకు సూచిస్తుంటారు. దాంతో రాయి రూపొందడానికి వీల్లేకుండా లవణాలు ఎప్పటికప్పుడు మూత్రంలో కొట్టుకుపోవడంతో పాటు... కొన్నిసార్లు రాయి దానంతట అదే బయటపడేందుకు అవకాశముంటుంది.

◆ ఉప్పు, మాంసాహారం తగ్గించమని సూచిస్తుంటారు. అలాగే కొందరిలో రాయి ఏర్పడటానికి దోహదం చేసే పాలకూర, టమాటాకు దూరంగా ఉండమని సూచిస్తారు. ఇది కేవలం కిడ్నీలో రాయి ఏర్పడేందుకు అవకాశమున్నవారికి మాత్రమే. మిగతా ఆరోగ్యవంతులు వీటిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.

ఇక శస్త్రచికిత్సల విషయానికి వస్తే...

◆ **యురేటరోస్కోపిక్ రిమూవల్ :** ఎండోస్కోప్ సహాయంతో బ్లాడర్‌లోకీ, కిడ్నీ నుంచి బ్లాడర్ వరకు ఉండే నాళాలైన యురేటర్లలోంచి ఈ ప్రక్రియ ద్వారా రాళ్ల తొలగిస్తారు.

◆ **ఎక్స్‌ట్రా కార్పోరియల్ షాక్ వేవ్ లిథోట్రిప్సీ :** రాళ్ల పెద్దవిగా ఉంటే ఈ షాక్ వేవ్స్ సహాయంతో వాటిని చిన్న చిన్న ముక్కలుగా /పొడర్‌గా పొడిపొడి చేస్తారు. దాంతో రాళ్ల పొడర్ మూత్రంలో వెళ్లిపోతుంది.

◆ **పర్క్యుటేనియస్ నెఫ్రోలిథోటమీ (పీసీఎన్‌ఎల్) :** ఈ ప్రక్రియలో నడుం పక్క భాగం నుంచి కిడ్నీలోకి ఒక పైప్‌ను రాయి ఉన్నచోటికి పంపి, ఆ పైప్ ద్వారా రాయిని బయటకు తీసుకొస్తారు.

క్రానిక్ కిడ్నీ డిసీజ్ -సీకేడీ

క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)కి మొదటి కారణం మధుమేహం, రెండోది దీర్ఘకాలిక రక్తపోటు. మూడో కారణం గ్లోమరులార్ డిసీజ్. ఈ సమస్య ఉన్నవారిలో మూత్రంలో ప్రోటీన్ ఎక్కువగా పోతుంటుంది. ఫలితంగా కాళ్లవాపు, ముఖం వాచినట్లుగా ఉండటం, మూత్రం నురగలా రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో కారణాలేమీ లేకుండానే కిడ్నీలు దెబ్బతిన వచ్చు. కిడ్నీలోని మూత్రనాళాలను దెబ్బతీసే ఇంటర్‌స్టిషియల్ వ్యాధులు, కొన్ని జన్యుపరమైన జబ్బులు, ఇన్ఫెక్షన్లు, కొన్నిసార్లు కిడ్నీలో రాళ్ల కూడా క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)కి కారణం. అయితే ఈ కారణాలన్నింటిలోనూ డయాబెటిస్, హైబీపీ వల్లనే 70– 80 శాతం కిడ్నీవ్యాధికి దారితీస్తాయి.

ఎవరెవరిలో... ఎందువల్ల : చిన్నపిల్లల్లో సీకేడీ ఉందంటే అది జన్యుపరమైన జబ్బుల వల్ల వచ్చిందేమోనని చూడాలి. మధ్యవయసు వారిలోనైతే... ఇందుకు అదుపులో లేని డయాబెటిస్, అధిక రక్తపోటు కారణమని అనుమానించాలి.



డాక్టర్ కిరణ్ కుమార్ ముక్కు,
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్.


లక్షణాలు : వికారం / ఆగకుండా వాంతులు ◆ ఎప్పుడూ నీరసంగా ఉండటం, ◆ కాళ్లవాపులు, ◆ ముఖం వాపు, ◆ ఆకలి తగ్గడం ◆ ఊపిరి అందకపోవడం / ఆయాసం ◆ రాత్రివేళ మూత్రం కోసం ఎక్కువగా నిద్రలేవాల్సి రావడం, మూత్రం చుక్కలు చుక్కలుగా తక్కువగా రావడం, ◆ మూత్రంలో రక్తస్రావం... వంటి లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కిడ్నీలు 50 శాతం దెబ్బతిన్న తర్వాతే బయటపడవచ్చు.

చికిత్స : క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకోగలిగినప్పుడు కిడ్నీ బాధితులు ఓ సాధారణ వ్యక్తి జీవించినంత కాలం జీవించవచ్చు. డయాలసిస్‌లో రెండు రకాలు. మొదటిది హీమో డయాలసిస్; రెండోది పెరిటోనియల్ డయాలసిస్.

హీమో డయాలసిస్ : ఇది యంత్రం ద్వారా రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియ. వారానికి మూడు సార్లు రోజు విడిచి రోజు డయాలసిస్ కేంద్రానికి వెళ్లి చేయించుకోవాలి. ఈ ప్రక్రియకు నాలుగు గంటలు పడుతుంది.

పెరిటోనియల్ డయాలసిస్: ఇది ఇంట్లోనే చేసుకునే డయాలసిస్. దీన్నే 'కంటిన్యువస్ అంబులేటరీ పెరిటోనియల్ డయాలసిస్' (సీఏపీడీ) అని కూడా అంటారు.

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స : కిడ్నీ తొంభై శాతం పాడైనప్పుడు మాత్రమే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను చివరి ఆప్షన్‌గా డాక్టర్లు సూచిస్తారు.



డయాలసిస్ ప్రతీకాత్మక చిత్రం

కిడ్నీలను పదిలంగా కాపాడుకోవాలంటే...



◆ డయాబెటిస్, హైబీపీ ఉన్నవారు కచ్చితంగా వాటిని నియంత్రణలో ఉంచుకోవాలి. మధుమేహం ఉన్నవారు మూడు నెలలకోసారి హెచ్‌బీఏ1సీ పరీక్షను చేయిస్తూ... రీడింగ్స్ 6.5 కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి. హైబీపీ ఉన్నవారు తమ బీపీని 130/80 ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ◆ రక్తంలో కొవ్వులు, కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకు కొవ్వులు ఎక్కువగా ఉండే మాంసాహారం తక్కువగా తీసుకుంటూ... శాకాహారం, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ◆ మన ఆహారంలో ఉప్పును చాలా తక్కువగా తీసుకోవాలి. ఉప్పు ఎక్కువ మోతాదులో ఉండే బేకరీ ఐటమ్స్, పచ్చళ్లు, అప్పడాలు, నిల్వ ఆహారాలకు దూరంగా ఉండాలి. ◆ ఆగ్జలేట్స్ ఎక్కువగా ఉండే గింజ ధాన్యాలు, సోయా బీన్స్, చాక్లెట్ల వంటి వాటిని తగ్గించాలి. ◆ క్యాల్షియం సప్లిమెంట్లను కూడా తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలి. అలాగే క్యాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్ల ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. నిమ్మజాతి పండ్లు, ఆరెంజ్ జ్యూస్ వంటివాటివి డాక్టర్ల సూచనల మేరకు తీసుకోవాలి. ◆ అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గించుకోవాలి. ◆ పొగతాగడం పూర్తిగా మానేయాలి. ◆ ఆల్కహాల్ వల్ల ఎక్కువసార్లు మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దాంతో దేహంలో నీళ్ల తగ్గి డీహైడ్రేషన్‌కు గురవుతాయి. ఇవి మూత్రపిండాల్లో రాళ్ల ఏర్పడడానికి అవకాశమిస్తుంది. కాబట్టి ఆల్కహాల్ పూర్తిగా మానేయాలి. కూల్‌డ్రింక్స్‌కూ దూరంగా ఉండటం మంచిది. ◆ ఏవైనా మందులు లేదా విష పదార్థాలు ఒంట్లోకి రాగానే వాటిని విరిచేసి, వడపోసి బయటకు పంపే బాధ్యతలు కాలేయం, కిడ్నీలవే. నొప్పి నివారణ మందుల వంటి కొన్ని ఔషధాలు దీర్ఘకాలంలో కిడ్నీలను దెబ్బతీసే అవకాశం ఉన్నందున డాక్టర్ సలహాలు, సూచనలు లేకుండా ఏ రకమైన 'ఓవర్ ద కౌంటర్ డ్రగ్స్' వాడకూడదు. ◆ మూత్రం ఇన్ఫెక్షన్స్‌ని సరైన పద్ధతిలో, సరైన మందులతో, సరైన సమయంలో వైద్యం చేయించుకుని, పూర్తిగా తగ్గేలా చూసుకోవాలి.

